www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

సోమవారం

10-02-2025

సంపుటి : 01 | సంచిక : 279 | పేజీలు : 12 | వెల : 5/- | తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## నేడు కుంభమేళాకు రాష్ట్రపతి

త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించనున్న ద్రౌపది ముర్ము

రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం



2

## రాష్ట్రంలో తొలి జీబీఎస్ మరణం

- చికిత్స పొందుతూ 25 ఏండ్ల మహిళ మృతి
- సిద్దిపేట, హైదరాబాద్‌లోని నిమ్స్‌తోపాటు పలు ప్రైవేటు హాస్పిటళ్లలో చికిత్స
- వైద్యానికి రూ.లక్షలు వెచ్చించినా ఫలితం శూన్యం



2



# ప్రకృతి వనంలో.. రుధిర ధారలు



### ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరో భీకర ఎన్‌కౌంటర్..

- ఇద్దరు జవాన్లు, 31 మంది మావోయిస్టులు మృతి
- పెద్ద ఎత్తున మావోయిస్టుల ఆయుధ, వస్తు సామాగ్రి స్వాధీనం
- ఇంకా కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్
- మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందన్న పోలీసులు
- ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్
- దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాం: అమిత్‌షా
- భద్రతాబలగాల ధైర్యసాహసాలను ప్రశంసిస్తున్నాం : ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్

**విశ్వంభర, నేషనల్ బ్యూరో**

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో నెత్తుటేర్లు పారాయి. పచ్చని ప్రకృతి వనం రుధిరధారలతో ఎరుపెక్కింది. భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య పోరు భీకర రూపం దాల్చింది. ఈ రణ రంగంలో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఇద్దరు జవాన్‌లు ప్రాణాలు కోల్పోయారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఫర్సేఘడ్ ఇలాకాలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతాదళాలు సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించాయి.ఈ క్రమంలో నేషనల్ పార్క్ ఏరియా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారాసపడి జవాన్‌లపై కాల్పులు జరిపారు. కాసేపటికి.. మిగతా2లో...



### ప్రతీ ఏడాది 4లక్షల

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం
- 20 లక్షల పేద కుటుంబాల సొంత ఇళ్ల కల నెరవేరనుంది
- గ్రామాల్లోనూ అత్యుత్తమ వసతులు కల్పిస్తాం..
- రైతులకు ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా
- భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం..
- తెలంగాణ రైజింగ్ అనేది నినాదం మాత్రమే కాదు..
- నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నం

మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

2




### గ్రేటర్ఎన్నికల్లో

## మజ్లిస్ కోరలు పీకేయాలి

- కాషాయ జెండా ఎగురవేయాలి
- జీహెచ్ఎంసీలో 100కు వందసీట్లు గెలిపించుకునేలా బీజేపీ శ్రేణులు కృషిచేయాలి
- కార్పోరేటర్లతో సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2

### రైతులకు బోనస్ బోగస్‌పై

## సీఎంకు బహిరంగ లేఖ రాస్తా

- ఈ సర్కారు కోతల సర్కార్‌గా మారిపోయింది
- వరంగల్ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కింది
- నవంబర్ 30న సీఎం ఇచ్చిన రుణమాఫీ చెక్కు ఇప్పటికీ క్లియర్ కాలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు

**విశ్వంభర, సిద్దిపేట:** సన్నవడ్లకు బోనస్ పేరుతో రైతులను ప్రభుత్వం దగా చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. 'మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాటలు గొప్ప.. చేతలు చేదు' అని ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు బోనస్ బోగస్‌పై సీఎంకు బహిరంగ లేఖ రాస్తానన్నారు. వరంగల్ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని విమర్శించారు. "కాంగ్రెస్ నేతలు.. మిగతా2లో...



### చిలుకూరు బాలాజీ ఆలయం

## అర్చకుడు రంగరాజన్‌పై దాడి

- పోలీసులకు ఫిర్యాదు, ఒకరి అరెస్టు
- 'నాపై 20 మంది దాడి చేశారు
- ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాం
- మిగతా వివరాలు విచారణలో తెలుస్తాయి
- ఇంతకు మించి దీనిపై మాట్లాడనన్న రంగరాజన్

2



## మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ రాజీనామా

- గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసి రాజీనామా లేఖ అందజేత
- జాతుల మధ్య వైరంతో రెండేళ్లుగా అట్టుడుకుతున్న రాష్ట్రం
- అల్లర్లను అరికట్టడంలో బీరేన్ సింగ్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు

2



మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
| --- | --- |
| ₹ 97 | ₹ 119 |
| **స్కిన్‌తో** | **స్కిన్‌లెస్** |
| ₹ 173 | ₹ 196 |

### నేటితో ముగియనున్న

## ఎమ్మెల్సీ నామినేషన్ల గడువు

- ఇప్పటివరకు 85 నామినేషన్లు దాఖలు
- వెల్లడించిన ఎన్నికల సంఘం అధికారులు

**విశ్వంభర, హైదరాబాద్ :** కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్ మెదక్ (పట్టభద్రులు, టీచర్స్) నియోజకవర్గాలకు, నల్లగొండ ఖమ్మంవరంగల్ (టీచర్స్) నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల గడువు సోమవారంతో ముగియనున్నది. ఫిబ్రవరి 3న ప్రక్రియ మొదలుకాగా ఇప్పటివరకు మూడు నియోజకవర్గాల్లో మొత్తం 85 నామినేషన్లు దాఖలయ్యాయి. శని, ఆది వారాలు సెలవుదినాలు కావడం, సోమవారం గడువు ముగియనుండడంతో పెద్దసంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నదని ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు.



### నుమాయిష్‌కు

## పోటెత్తిన సందర్శకులు

- ఫిబ్రవరి 15తో ముగియనుందని నిర్వాహకుల ప్రకటన
- మరో రెండ్రోజులు ప్రదర్శన పొడిగించేందుకు అనుమతివ్వాలని కోరిన ఎగ్జిబిషన్ సొసైటీ
- నిరాకరించిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

2



### పల్నాడు జిల్లాలో

## ఘోర ప్రమాదం

- ట్రాక్టర్ బోల్తాపడి నలుగురు మహిళా కూలీల మృతి
- మిరపకోతలకు వెళ్లి తిరిగి గ్రామానికి వెళుతుండగా చోటు చేసుకున్న ప్రమాదం



2

# చిలుకూరు బాలాజీ ఆలయం అర్చకుడు రంగరాజన్‌పై దాడి



**విశ్వంభర, హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రంగరాజన్ ఇంట్లో ఉన్న సమయంలో ఆయనపై కొందరు దాడి చేసినట్టు స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందింది. ''నాపై 20 మంది దాడి చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మిగతా వివరాలు విచారణలో తెలుస్తాయి. ఇంతకు మించి దీనిపై మాట్లాడను'' అని రంగరాజన్ తెలిపారు. దాడి ఘటనను వివరించేందుకు ఆయన నిరాకరించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు బాలాజీ ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి శుక్రవారం కొందరు వ్యక్తులు వచ్చారు. రామరాజ్యం స్థాపనకు మద్దతివ్వాలని కోరారు. అందుకు ఆయన నిరాకరించడంతో .. వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడ్డారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన అతని కుమారుడిపై కూడా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

**దాడి ఘటనలో ఒకరు అరెస్ట్**

రంగరాజన్‌పై దాడి కేసుకు సంబంధించి ఆదివారం ఒకరిని అరెస్టు చేసినట్టు మొయినాబాద్ పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడిన వారిలో వీరరాఘవరెడ్డిని అరెస్టు చేశామని, మిగతా నిందితుల కోసం గాలిస్తున్నామని చెప్పారు.

## మణిపుర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

**షిల్లాంగ్:** మణిపుర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసి తన రాజీనామా లేఖను సమర్పించారు. జాతుల మధ్య వైరంతో కొంతకాలంగా మణిపుర్ అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు ప్రభుత్వంపై అవిశ్వాసానికి సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే బీరెన్ సింగ్ పదవి నుంచి వైదొలగడం గమనార్హం.

ఆదివారం ఉదయం ఢిల్లీకి వెళ్లిన బీరెన్ సింగ్.. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలతో సమావేశమయ్యారు. అనంతరం మణిపుర్ వెళ్లిపోయిన ఆయన.. సాయంత్రం గవర్నర్‌ను కలిసి రాజీనామా లేఖను అందించారు. ఈయన వెంట పలువురు బీజేపీ నాయకులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు రాష్ట్రానికి సేవ చేయడం గౌరవంగా భావిస్తున్నానని బీరెన్ సింగ్ తన లేఖలో పేర్కొన్నారు.

**సొంత పార్టీ నుంచే విమర్శలు..**

జాతుల మధ్య వైరంతో దాదాపు రెండేళ్లుగా మణిపుర్ అట్టుడుకుతోంది. హింస కారణంగా ఇప్పటివరకు 250 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. అయితే, అల్లర్లను అరికట్టడంలో బీరెన్ సింగ్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ విపక్షాలు సహా సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు ఎదురవుతున్నాయి. ఇదే సమయంలో హింసను ప్రేరేపించడం వెనక ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ హస్తం ఉందనే ఆరోపణలు రావడం, వీటికి సంబంధించి ఆడియోలు ఇటీవల లీక్ అయ్యాయి. ఈ అంశాన్ని కుకీ సంబంధిత సంస్థ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. వీటికి సంబంధించి ఫోరెన్సిక్ నివేదిక అందించాలని ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.

## నేడు కుంభమేళాకు రాష్ట్రపతి

**ఢిల్లీ:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కుంభమేళా పర్యటన ఖరారైంది. సోమవారం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించడంతోపాటు స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం చేశారు. ''రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10 ఉదయం ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం, ప్రార్థనలు చేస్తారు. అనంతరం బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన 'డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్'ను పరిశీలిస్తారు'' అని రాష్ట్రపతి భవన్ వర్గాలు వెల్లడించాయి. ద్రౌపదీ ముర్ము పర్యటన సమయంలో ఆమె వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారని సీఎంవో వెల్లడించింది. గతంలో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కూడా కుంభమేళాకు హాజరయ్యారు.

## నుమాయిష్‌కు పోటెత్తిన సందర్శకులు



**విశ్వంభర, హైదరాబాద్:** నాంపల్లిలో నుమాయిష్ సందడి కొనసాగుతోంది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాల (నుమాయిష్) జనవరి 3న ప్రారంభమైంది. ఫిబ్రవరి 15తో నుమాయిష్ ముగియనుందని నిర్వాహకులు ప్రకటించారు. మరో రెండ్రోజులు ప్రదర్శన పొడిగించేందుకు అనుమతివ్వాలని ఎగ్జిబిషన్ సొసైటీ కోరగా.. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ నిరాకరించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్ ఏటా నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో సందర్శకులు పోటెత్తారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంచారు. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉన్నాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతోంది.

## పల్నాడు జిల్లాలో ఘోర ప్రమాదం..

**విశ్వంభర, ముప్పాళ్ల:** పల్నాడు జిల్లాలో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముప్పాళ్ల మండలంలోని బొల్లవరం పరిధిలోని మాదల మేజర్ కాలవ కట్టపై ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ముప్పాళ్ల మండలంలోని చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు మిరపకోతలకు వెళ్లి తిరిగి గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది ట్రాక్టర్ బోల్తా పడటంతో మధిర సామ్రాజ్యం (50) మధిర గంగమ్మ (55), చక్కెర మాధవి(30) తేనెపల్లి పద్మావతి (45) అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన వారిని సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ట్రాక్టర్ ప్రమాద ఘటనపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మహిళా కూలీల మృతి బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలందించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రకృతి వనంలో రుధిర ధారలు

### ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరో భీకర ఎన్‌కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

తేరుకున్న జవాన్‌లు ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఇరువర్గాల మధ్య సుమారు మూడునాలుగు సార్లు విడతల వారీగా కాల్పులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఘటన స్థలానికి జవాన్‌ల రాక పెరుగుతుండటంతో వారి ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం.



కాల్పుల అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకొని గాలించారు. ఘటన ప్రాంతంలో 31 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం నలుగురు జవాన్‌లు గాయపడగా.. వారిలో ఇద్దరు జవాన్‌లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు జవాన్లను హెలికాప్టర్ సహాయంతో బీజాపూర్ జిల్లా కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. వారికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు.

ఘటనా స్థలంలో ఇంకా కుంబింగ్ ఆపరేషన్ జరుగుతూనే ఉంది. ఈ ఘటనలో మృతి చెందిన 31 మంది నక్సలైట్ల మృతదేహాలతో పాటు ఏకే47, ఎస్‌ఎల్‌ఆర్, హింసాస్ రైఫిల్, 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్‌తోపాటు పెద్ద ఎత్తున మావోయిస్టులకు సంబంధించిన ఇతర ఆయుధ, వస్తు, సామాగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నారు. కూంబింగ్ జరుగుతుండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పోలీసులు చెప్పారు. ఈ ఘటనపై బస్తర్ ఐజీ పి.సుందర్‌రాజు స్పందించారు. ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించినట్లు ధ్రువీకరించారు. ఈ ఏడాది బీజాపూర్‌లో ఇప్పటివరకు 56 మంది నక్సలైట్లు హతమయ్యారు. మొదటి ఎన్‌కౌంటర్‌లో 5 మంది .. రెండవ ఘటనలో 12 మంది.. మూడో ఎన్‌కౌంటర్లో మరో 8 మంది మృతి మావోయిస్టులు హతమయ్యారు. తాజా ఎన్‌కౌంటర్లో మరో 31 మంది మావోయిస్ట్‌లు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీన్ని పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41 మంది మావోయిస్టులు మృతి చెందారు

**శక్తిమంతమైన మావోయిస్టు వ్యతిరేక కమిటీ ఏర్పాటు..**

కేంద్ర హోంశాఖ లెక్కలు ప్రకారం దేశంలో 200414తో పోలిస్తే 201423లో వామపక్ష తీవ్రవాద హింస 52 శాతం, మరణాల సంఖ్య 69శాతం తగ్గింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు ఆపరేషన్‌లు చేపట్టాలని గతేడాది కేంద్రమంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు నిర్దేశించడంతో శక్తిమంతమైన మావోయిస్టు వ్యతిరేక కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో డీజీపీలు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్‌ల డైరెక్టర్ జనరల్‌లు, ఇండోటిబెటియన్ బార్డర్ పోలీసులు, ఇంటెలిజన్స్ బ్యూరో అధికారులున్నారు. ముందస్తు ఆపరేషన్‌ల ఫలితం ఇప్పుడు కనిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అమిత్‌షా తన లక్ష్యాన్ని నేరవేర్చుకుంటారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతెందుకు అబూజ్‌మడ్. మావోయిస్టుల కార్యకలాపాలకు అడ్డా. ఇప్పుడలాంటి కీలకమైన ప్రాంతం కూడా కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లింది.

**భద్రతా బలగాల భారీ విజయం..**

ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందిస్తూ.. దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చే దిశగా భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయని చెప్పారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పెకిలించివేస్తామని 'ఎక్స్' వేదికగా పునరుద్ఘాటించారు. ''ఛత్తీస్‌గఢ్‌లో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. అదేవిధంగా పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. మానవత్వానికి వ్యతిరేకమైన నక్సలిజాన్ని అంతం చేసే ప్రయత్నంలో ఇద్దరు జవాన్లనూ కోల్పోయాం. ఈ అమరవీరులకు దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామనే సంకల్పాన్ని కూడా పునరుద్ఘాటిస్తున్నాను. దేశంలోని ఏ పౌరుడూ దాని కారణంగా ప్రాణాలు కోల్పోకూడదు'' అని అమిత్ షా పేర్కొన్నారు.

**భద్రతాబలగాల ధైర్యసాహసాలను ప్రశంసిస్తున్నాం..**

భద్రతాబలగాల ధైర్యసాహసాలను ప్రశంసిస్తున్నట్లు ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ తెలిపారు. తాము అధికారంలోకి వచ్చినప్పటినుంచి నక్సల్స్‌కు వ్యతిరేకంగా బలంగా పోరాడుతున్నట్లు మీడియాతో పేర్కొన్నారు.

# ప్రతీ ఏడాది 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

### మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి



**తిరువనంతపురం:** ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూసే పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ శుభవార్త చెప్పారు. ఆదివారం కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ అనేది నినాదం మాత్రమే కాదని.. అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని వెల్లడించారు. తెలంగాణను భారత దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. 60 ఏళ్ల కలను నెరవేర్చినందున తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో ప్రేమిస్తున్నారని అన్నారు.

ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే బీఆర్ఎస్ నేతలు నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ మాదిరి కాకుండా.. దానికి పూర్తి భిన్నంగా అభివృద్ధే లక్ష్యంగా తాము ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. దేశంలోని ముంబయి, ఢిల్లీ, బెంగళూర్, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని ముఖ్య నగరాలైన న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలనుకుంటున్నామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని ర్మిస్తున్నాం.. ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండనుంది. ప్రపంచంలోని మరే నగరంతో పోల్చుకున్నా ఇది సరైన ప్రణాళిక, జోన్లు ఉన్న నగరంగా ఉండనుంది. అలాగే ఇది మొట్టమొదటి నెట్ జీరో సిటీ అని చెప్పుకొచ్చారు. అంతేకాదు.. ఫ్యూచర్ సిటీలో మేం AI సిటీని నిర్మిస్తున్నాం.. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మిస్తున్నాం.. హైదరాబాద్ పర్యావరణ సుస్థిరతకుగానూ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టినట్టు తెలిపారు. గ్రామాల్లోనూ అత్యుత్తమ వసతులు కల్పిస్తాం.. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా ఇస్తున్నాం... రైతులకు ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా ఇస్తున్నాం.. భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం.. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు. రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాం.. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. ప్రతీ ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఇస్తున్నామని అన్నారు. ప్రతీ సంవత్సరం నాలుగు లక్షల ఇళ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. 20 లక్షల పేద కుటుంబాలు సొంత ఇళ్ల కల నెరవేరుతుందని నేను హామీ ఇస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో తొలి జీబీఎస్ మరణం..





**విశ్వంభర, హైదరాబాద్:** మహారాష్ట్రను వణికిస్తున్న గులియన్ బారీ సిండ్రోమ్.. తెలంగాణలోనూ కలకలం సృష్టిస్తున్నది. ఈ వ్యాధిబారిన పడిన ఓ 25 ఏండ్ల మహిళ మరణించింది. సిద్దిపేట జిల్లా సిద్దిపేట గ్రామీణ మండలం సీతారాంపల్లికి చెందిన వివాహిత జీబీఎస్ అనే నరాల వ్యాధి బారిన పడిన విషయం తెలిసిందే. గత పది రోజుల క్రితమే ఆమెకు వ్యాధి నిర్ధారణ అయింది. అప్పటినుంచి ఆమె హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నది. అయితే పరిస్థితి విషమించడంతో ఆమె మరణించినట్లు డాక్టర్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇదే తొలి మరణమని తెలిపారు. కాగా, బాధితురాలికి ఐదేళ్లలోపు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలే కుమార్తె జన్మనిచ్చారు. ఆ తర్వాత నెల రోజుల కిందట నరాల నొప్పులతో మహిళ అనారోగ్యం బారిన పడింది. దీంతో కుటుంబ సభ్యులు సిద్దిపేట, హైదరాబాద్‌లోని నిమ్స్‌తోపాటు పలు ప్రైవేటు హాస్పిటళ్లలో చికిత్స చేయించారు. ఇలా ఆమె వైద్యానికి రూ.లక్షలు వెచ్చించారు. అయినా ఫలితం లేకుండాపోయింది. చివరికి దవాఖానలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్రలోని పుణెలో జీబీఎస్ కారణంగా పలువురు మృతి చెందిన విషయం తెలిసిందే.

వ్యాధి లక్షణాలు ఇవే..

శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ శరీరంలోని నరాలపై దాడిచేసే అరుదైన పరిస్థితిని గులియన్ బారే సిండ్రోమ్ అని అంటారు. జీబీఎస్ వ్యాధి సోకిన వారిలో శరీరమంతా తిమ్మిరిగా అనిపిస్తుంది. తీవ్రమైన జ్వరం, వాంతులు వంటి లక్షణాలు ప్రాథమిక దశలో కనిపిస్తాయి. వీటితోపాటు పొత్తికడుపు నొప్పి, ఒక్కసారిగా నీరసంగా అనిపించడం, డయేరియా, కండరాలు బలహీనంగా మారడం వంటివి గులియన్ బారే సిండ్రోమ్ లక్షణాలు. ఈ వైరస్ నీటి ద్వారా, కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా బ్యాక్టీరియా రూపంలో సోకుతుంది.

# గ్రేటర్‌ఎన్నికల్లో మజ్లిస్ కోరలు పీకేయాలి

**విశ్వంభర, హైదరాబాద్:** నగర కార్పొరేటర్లు త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు చోట్ల నిలిచిన అభ్యర్థులు విజయం సాధించేలా బాధ్యతలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. తమ పరిధిలో ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టి ప్రజలకు పరిష్కారం చూపేలా పాటు పడాలని, స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఏవిధంగా వ్యవహరించాలనే అంశాలను వారికి వివరించారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీలో నెలకొన్న సమస్యలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం, స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీ ఏ కార్యక్రమం తలపెట్టిన తమ పరిధిలో విజయవంతం అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని అదే విధంగా కార్యకర్తలందరిని ఏకతాటిపై నడిపించి వచ్చే ఏడాదిలో జరిగే గ్రేటర్ఎన్నికల్లో మేయర్‌పీఠం సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. వచ్చే శాసనసభ ఎన్నికలకు ముందే సిద్ధంగా ఉండాలని, దానికంటే ముందు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలుంటాయని, ఈ ఎన్నికల్లో అహంకార పూరిత మజ్లిస్ పార్టీ కోరలు పీకి కాషాయ జెండా ఎగురవేయాలని సూచించారు. ఈసారి జీహెచ్ఎంసీలో 100కు వందసీట్లు గెలిపించుకునేలా బీజేపీ శ్రేణులు కృషిచేయాలని కోరారు.

**27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బీజేపీ విజయం**

ప్రజలను విభజించి, మోసపూరిత హామీలిచ్చి, చివరకు లిక్కర్ కుంభకోణానికి పాల్పడ్డ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను ఓడించి పాతరేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా లంకాల దీపక్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వరుసగా అనేక రాష్ట్రాల్లో బిజెపి విజయదుందుభి మోగిస్తోందని, ఉత్తరప్రదేశ్‌లో రెండోసారి, మధ్యప్రదేశ్‌లో మూడోసారి, గుజరాత్‌లో ఆరోసారి, గోవాలో మూడోసారి అధికారంలోకి వచ్చామన్నారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి, కాషాయ జెండా రెపరెపలాడించేలా మోదీ పాలన అందిస్తున్నారు. పాకిస్తాన్, బంగ్లదేశ్ తో పాటు అమెరికా, యూకే, శ్రీలంక వంటి దేశాల్లో ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని, మన దేశంలో మోదీ నాయకత్వంలో స్థిరమైన ఆర్థిక వ్యవస్థతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ ఐదో స్థానంలో ఉందని, ప్రపంచంలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం మన దేశ వైపు చూస్తున్నారు. ఇటీవల హర్యానాలో, తాజాగా ఢిల్లీలో తమ పార్టీని గెలిపించిందని, ప్రధాని మోదీపై విశ్వాసంతో బిజెపిని ఆదరిస్తున్నారు. ఇక మిగిలింది మన తెలంగాణ రాష్ట్రమేనని, ఇక్కడ కూడా డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని, గత బీఆర్ఎస్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అనేక రకాల హామిలిచ్చి, ఏ ఒక్క హామీని అమలు చేయకుండా వైఫల్యం చెందిందని విమర్శించారు. బిజెపిలో ప్రస్తుతం సంస్థాగత పర్వం కొనసాగుతోందని, దీపక్ నేతృత్వంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో బిజెపిని ముందుకు తీసుకెళ్లాలని, అందుకు అందరు సహకరించాలని పేర్కొన్నారు.

# రైతులకు బోనస్ బోగస్‌పై సీఎంకు బహిరంగ లేఖ రాస్తా

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో తిరిగితే రైతులే నిలదీస్తారు. ఈ సర్కారు కోతల సర్కార్‌గా మారిపోయింది. ఎంత పండిస్తే అంత కంది పంట కొనుగోలు చేయాలి. క్రాప్ బుక్‌లో నమోదు కాని రైతుల పంటలను కూడా కొనుగోలు చేయాలి. నవంబర్ 30న సీఎం ఇచ్చిన రుణమాఫీ చెక్కు ఇప్పటికీ క్లియర్ కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేస్తోంది'' అని హరీశ్‌రావు విమర్శించారు.

## అన్ని ఎన్నికల్లో బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించిన పార్టీ బీఆర్ఎస్సే : కేటీఆర్



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నుంచి మొదలుకుంటే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల వరకు బీసీలకు 50 శాతానికి మించి సీట్లు కేటాయించిన పార్టీ కేవలం బీఆర్ఎస్సే అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీసీ నేతలతో సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు మీ పార్టీ ఇచ్చేది ఏంది..? బీఆర్ఎస్ పార్టీ 50 శాతానికి మించి బలహీన వర్గాలకు టికెట్లు కేటాయించింది. స్థానిక సంస్థలు, అసెంబ్లీ ఎన్నికలతో పాటు మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించారు కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది.. 34 సీట్లు ఇస్తామని చెప్పి.. 19 ఇచ్చారు.. ఇందులో ఓల్డ్ సిటీలోనే ఐదు ఉన్నాయి. మేం 34 సీట్లు ఇచ్చి చిత్తశుద్ధి చాటుకున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీల ఆవేదనను అర్థం చేసుకున్న పార్టీగా మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల వారీగా.. ప్రెస్‌మీట్లు, సమావేశాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేస్తాం. ప్రభుత్వం మొండి వైఖరితో బీసీల గొంతుకోసి ఎన్నికలకు పోతే ఏం చేయాలో నిర్ణయించాం.. కేసీఆర్‌కు ఇవాల్టి నిర్ణయాలను నివేదించి తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తాం. ఇక బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టం. బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని ఎండగడుతాం అని కేటీఆర్ హెచ్చరించారు. రాజ్యాంగ సవరణ అని మాట్లాడుతున్నారు.. మోదీ రాహుల్ కూర్చుంటే చాయ్ తాగే లోపు అయిపోతది రాజ్యాంగ సవరణ. ముల్కీ రూల్స్‌ను ఆనాడు సుప్రీంకోర్టు అప్‌హెల్డ్ (కరెక్ట్) చేస్తే ఇదే కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ నాయకత్వంలో ముల్కీ రూల్స్‌ను రద్దు చేస్తూ రాజ్యాంగ సవరణ చేయలేదా..? మరి ఇవాళ బీసీలకు న్యాయం చేసే విషయంలో రాజ్యాంగ సవరణ చేయడానికి మీకు ఎందుకు ఇబ్బంది అవుతుంది అని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారు: ప్రియాంక

**ఢిల్లీ:** దేశ చరిత్రలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక ఆరోపించారు. వయనాడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ బూత్ స్థాయి నాయకులను ఉద్దేశిస్తూ మాట్లాడిన సమయంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే పనిలో మన కేంద్రం ఉంది. ఇది దేశ చరిత్రలోనే తొలిసారి. ప్రస్తుతం మనం చేస్తున్న పోరాటం మన సొంత రాజకీయాల కోసం కాదు. దేశ రక్షణ కోసమని మీరు గుర్తుంచుకోవాలి' అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మానవ జంతు సంఘర్షణలను గురించి ప్రస్తావించారు. 'ఈ సమస్య పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకుంటాను. ఈ అంశాన్ని ఇప్పటికే అనేక సార్లు లేవనెత్తా. మెరుగైన భద్రతా చర్యల కోసం నిధులు చాలా కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వాటిని రాబట్టడం చాలా కష్టంగా ఉంది' అని ప్రియాంక తెలిపారు. ఇక, నిధుల కేటాయింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను లేఖ రాస్తానని వెల్లడించారు.





# కేవీ రమణాచారికి సన్మానం..

**విశ్వంభర, హైదరాబాద్ :** వాసవి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నల్లకుంట లోని శంకరమఠం మందిరంలో, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు, వాసవి ఆర్ట్ థియేటర్ అధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్ పూర్వపు తెలంగాణ ప్రభుత్వ అడ్వైజర్ డాక్టర్. కె.వి.రమణాచారి 73వ జన్మదిన సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ, రమణాచారి చాలా గొప్ప వ్యక్తి అని, ప్రభుత్వంలో ఆయన నిర్వహించిన ప్రతి పదవి ప్రజల కోసమే, సేవ కోసమే, ఉపయోగించాడని, ఆయన సాహిత్య రంగాన్ని, సాంస్కృతిక రంగాన్ని ఎంతో ప్రోత్సహిస్తూ, కళాకారులకు అండగా నిలుస్తూ, సమాజంలో మంచి పేరు తెచ్చుకున్నటువంటి గొప్ప వ్యక్తి అని, శ్రీధర్ అన్నారు.

# కోడలిపై మామ లైంగిక వేధింపులు..

### ఆందోళనకు దిగిన బాధితురాలు

**విశ్వంభర, మంథని :** కోడలిపై మామ లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..మంథని పట్టణం పోచమ్మ వాడకు చెందిన రావుల మారుతి ప్రసాద్ అనే వ్యక్తికి ఖమ్మం జిల్లాకు చెందిన మౌనిక అనే యువతితో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండు సంవత్సరాల బాబు ఉన్నాడు. గత నెల 12వ తారీఖున మౌనికను భర్త మామ ఇద్దరు కలిసి మంథనిలో వారి ఇంటి నుంచి గెంటివేశారు. దీంతో మౌనిక పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసి అనంతరం మౌనిక తల్లిదండ్రుల వద్దకు ఖమ్మం జిల్లాకు వెళ్లిపోయింది.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా పోలీసులు కనీసం చర్యలు తీసుకోవడం లేదని, తనకు న్యాయం జరగడం లేదని, తనకు ఒక బాబు ఉన్నాడని, ప్రస్తుతం మళ్లీ ఏడు నెలల గర్భవతినని కన్నీటి పర్యంతమైంది. అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించింది. ఈ సందర్భంగా మౌనిక మీడియాతో మాట్లాడుతూ..తన భర్త ఏ పనిలేక ఖాళీగా తిరుగుతూ తాగి వచ్చి కట్నం కోసం వేధిస్తున్నాడని, మామ దగ్గర పడుకోమని చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ ఆరోపించింది. మంథని పోలీస్ స్టేషన్లో గత నెల 12న ఫిర్యాదు చేశానని, నెల రోజులు గడుస్తున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మౌనికను మంథని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# యాదాద్రి జిల్లాలో దారుణం..

### మద్యం మత్తులో కుమారుడిని కొట్టి చంపిన తండ్రి

**విశ్వంభర, చౌటుప్పల్:** యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరెగూడెంలో విషాదం చోటు చేసుకుంది. మద్యం మత్తులో సైదులు అనే వ్యక్తి తన కుమారుడిని కొట్టి చంపాడు. 9వ తరగతి చదువుతున్న భాను.. తమ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఫేర్‌వెల్ పార్టీకి వెళ్లాడు. అయితే, ఇంటికి ఆలస్యంగా వచ్చాడన్న కోపంతో సైదులు.. విద్యార్థిని చావబాదాడు. ఆ దెబ్బలకు తాళలేక భాను ప్రాణాలు కోల్పోయాడు. ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోస్టుమార్టం లేకుండా ఖననం చేసేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించగా.. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాన్ని శవపరీక్ష కోసం పంపించారు. నిందితుడు సైదులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# ఉప ఎన్నిక వస్తే పారిపోను.. పోరాడతా: కడియం శ్రీహరి



**విశ్వంభర, హైదరాబాద్:** గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. ఢిల్లీలో బీజేపీ గెలిస్తే ఇక్కడ కేటీఆర్ సంతోషపడుతున్నారన్నారు. భారాసతో స్నేహం చేయడమే ఆప్ ఓటమికి కారణమని చెప్పారు. దిల్లీలో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేస్తే అధికారంలోకి వచ్చేవని కడియం శ్రీహరి అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ కోర్టు పరిధిలో ఉందని.. దీనిపై వచ్చే తీర్పును శిరసావహిస్తానని కడియం శ్రీహరి చెప్పారు. ఉప ఎన్నిక వస్తే పారిపోనని.. నిలబడి పోరాడతానన్నారు. ఫిరాయింపులపై మాట్లాడే హక్కు భారాసకు లేదని.. ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించింది భారాసనే అని విమర్శించారు. ఎస్సీలకు జనాభా ప్రాతిపదికన 18 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కడియం శ్రీహరి అన్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో రూ.23లక్షలు మాయం

**విశ్వంభర, నార్కెట్‌పల్లి:** నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి వద్ద రూ.23లక్షల నగదుతో ఉన్న బ్యాగ్ మాయమైంది. ఆదివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ప్రయాణికులు టిఫిన్ చేసేందుకు నార్కెట్‌పల్లి సమీపంలోని ఓ హోటల్ వద్ద ఆపారు. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి నగదు బ్యాగ్‌ను బస్సులో ఉంచి టిఫిన్ చేసేందుకు దిగారు. ఆయన తిరిగి వచ్చి చూసి నగదు మాయమైనట్లు గుర్తించారు. బాధితుడు నార్కెట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చెరకు తోటలో చెలరేగిన మంటలు..

### 14 ఎకరాల్లో దగ్ధమైన పంట

**విశ్వంభర, సంగారెడ్డి:** చెరకు తోటలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో పంట పూర్తిగా కాలిపోయిన ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ముద్దాయిపేట గ్రామ శివారులో 14 ఎకరాల్లో చెరకు పంట దగ్ధమైంది. స్థానికులు అందించిన సమాచారంతో ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. సుమారు రూ.8 లక్షల విలువైన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు లింగమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# కాళేశ్వరంలో ఘనంగా మహా కుంభాభిషేకం

### పాల్గొన్న మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్



**విశ్వంభర, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన మహా కుంభాభిషేకంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి పాల్గొన్నారు. వేద పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తుల రాకతో మహాకుంభాభిషేకం జరుగుతున్నంత సేపు ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద వెలసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం ప్రాచీనమైనది, ప్రాశస్త్యమైనదని అన్నారు. ముక్తేశ్వర, కాళేశ్వరులు కొలువైన దేశంలోనే ఏకైక దేవస్థానం తెలంగాణలో వుండటం మన అదృష్టమని అన్నారు. గంగా, యమునా, సరస్వతి సంఘమైన ప్రయాగరాజ్ లో మహాకుంభమేళ జరుగుతున్న సమయంలోనే కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతం కావడం గొప్ప అనుభూతినిచ్చిందని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది పుష్కరాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులతో మంత్రి సురేఖ మాట్లాడారు. పలువురు కోరిక మేరకు వారితో సెల్ఫీలు దిగారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్జేసీ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే : హరీశ్‌రావు



**విశ్వంభర, సిద్దిపేట :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ సభ్యులకు ఎమ్మెల్యే హరీష్ రావు గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. ఈ ఫంక్షన్ హాల్‌కు వచ్చే డబ్బులను పేద విద్యార్థుల చదువులకు ఖర్చు చేయాలి. కేసీఆర్ ఉన్నప్పుడు యాదవుల గొప్పతనం అసెంబ్లీలో చెప్పారు. యాదవులకు ఎన్నో ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. గొర్రె పిల్లలు ఇవ్వకుండా డీడీలు కూడా వాపస్ ఇచ్చారని హరీశ్‌రావు మండిపడ్డారు.
కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి. దొంగ సర్వే చేసి, బీసీ జనాభాను తగ్గించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇవ్వాలి. ఏ ఒక్క కులానికి న్యాయం చేయలేదు.. 42 శాతం రిజర్వేషన్ తెచ్చిన తర్వాతనే ఎన్నికలు పెట్టాలి. ఓట్లు మాత్రం అందరివి కావాలి.. బీసీలకు మాత్రం అన్యాయం చేయాలన్నట్టు కాంగ్రెస్ నీతి ఉంది. బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి. ఢిల్లీలో కేంద్ర బడ్జెట్ లో గుండు సున్నా ఇచ్చారని హరీశ్‌రావు విమర్శించారు.రేవంత్ రెడ్డి తెలంగాణలో దోచుకొని ఢిల్లీకి పంపుతున్నడు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ రేవంత్ రెడ్డికి దొరకడం లేదు. కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవం నిలబెట్టారు.. రేవంత్ రెడ్డి తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూమాత.. భూమేత అయింది. భూముల వ్యవహారానికి సంబంధించి మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య గొడవలు జరుగుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని

# రచ్చబండపై నిరాహారదీక్షకు దిగిన యువకుడు




**విశ్వంభర, కొల్లాపూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నిరసనగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజవర్గం రామపురం గ్రామంలో రచ్చబండ పై ఆదివారం ఓ యువకుడు నిరాహారదీక్ష చేపట్టారు. ప్రజాసమస్యలు అమలుకు నోచుకోనందుకు నిరసనగా సామాజిక బాధ్యతగా ప్రజా ఆవేదన నిరాహార దీక్ష చేపట్టినట్లు యువకుడు ఆకునమోని చంద్రయ్య యాదవ్ తెలిపారు. స్థానికంగా గ్రామాల్లో తిష్టవేసిన ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు.మా గ్రామంలోని రైతు వేదికలో గ్రామ రైతులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించారు. కానీ మా గ్రామంలోని రైతులకే రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో చాలా భూములకు రైతు భరోసా రాకుండా సర్వే రికార్డ్ లో నమోదు చేశారన్నారు. రైతు భరోసా రాకపోవడంతో యాసంగి పంటలను బీడుగా పెట్టుకున్నారని, గత పది ఏండ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ పాలనలో పెట్టుబడి సహాయం అందక బీడుగా పెట్టుకున్న చరిత్ర లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే మరో ఉధృత పోరాటానికి సిద్ధమవుతానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యువకుడు చేపట్టిన ప్రజా ఆవేదన నిరాహార దీక్షకు గ్రామస్తులతో పాటు ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది.

కుల గణనలో పాల్గొనని కేటీఆర్..

# రీ-సర్వే గురించి మాట్లాడుతారా?

### - పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్




**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని.. కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా బీసీ కులగణనను తప్పుల తడక అనటం సరికాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఎంతో శాస్త్రీయంగా లక్షకుపైగా సిబ్బందిని పెట్టి ఇల్లిల్లూ పరిశీలించి దేశానికే ఆదర్శంగా కులగణన చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుంటే అది ఓర్వలేక కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీ ఆదేశానుసారం రాష్ట్రంలో కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు.2014లో సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని అప్పటి భారాస ప్రభుత్వం ఇప్పుడు మాట్లాడటం అవివేకమన్నారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రీ సర్వే గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్ల భారాస పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి భారాస పార్టీకి అభ్యర్థులు లేరని, పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా భాజపాకి భారాస మద్దతిస్తోందని ఎద్దేవా చేశారు.

## అసెంబ్లీ స్థానంలో గెలుపుతో ఆతిశీ డ్యాన్స్..

### సిగ్గుచేటన్న స్వాతి మాలీవాల్



**ఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీ పరాజయం పాలైన విషయం తెలిసిందే. అయితే కాల్‌కాజీ స్థానం నుంచి విజయం సాధించిన అనంతరం ఢిల్లీ సీఎం ఆతిశీ పార్టీ కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ దీనిపై స్పందిస్తూ ఆప్ ఘోర పరాజయం పొంది.. సీనియర్ నాయకులంతా ఓడిపోతే ఆతిశీ తనకేమీ పట్టనట్లు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. పార్టీ అధికారాన్ని కోల్పోయి, అధినేత కేజ్రీవాల్ కుమిలిపోతుంటే భవిష్యత్తు గురించి ఆమెకు ఎలాంటి బాధా లేదని విమర్శించారు. ఇది సిగ్గు పడాల్సిన విషయమని దుయ్యబట్టారు.ఆప్ నేతల పాలనా వైఫల్యాలు, కుంభకోణాల ఆరోపణలు, యమునా నది కాలుష్యం మొదలైన వాటితో అధికార ఆమ్‌ఆద్మీ దిల్లీ ఎన్నికల్లో పరాజయం పాలైంది. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సీనియర్ నేతలు ఓడిపోయారు. కాగా, దిల్లీ సీఎం ఆతిశీ మాత్రం విజయం సాధించారు. ఈమె తన సమీప బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. మొదటి నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివర్లో అనూహ్యంగా పుంజుకొని గెలుపు దక్కించుకున్నారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆతిశీ రాజీనామా



**ఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆతిశీ రాజీనామా చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) వి.కె సక్సేనాకు సంబంధిత లేఖను సమర్పించారు. శనివారం వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార ఆమ్‌ఆద్మీని బీజేపీ ఓడించింది. ఈ నేపథ్యంలో సీఎం పదవికి ఆతిశీ రాజీనామా చేశారు.ఎన్నికల్లో ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓటమి పాలయ్యారు. ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఒకదశలో వెనుకంజలో ఉన్న ఆమె.. ఆ తర్వాత పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో నెగ్గారు. ఈ సందర్భంగా ఆతిశీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఆప్‌నకు ఎదురుదెబ్బ అని అన్నారు. తనపై నమ్మకంతో కాల్‌కాజీ ఓటర్లు తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ చేస్తున్న అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఆమె చెప్పారు. అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించి గతేడాది సెప్టెంబర్‌లో బయటకు వచ్చాక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రజలు మళ్లీ తనకు విశ్వసనీయత సర్టిఫికెట్ ఇచ్చే వరకూ పదవిలో ఉండబోనని పేర్కొంటూ.. నూతన సీఎంగా ఆతిశీని ప్రతిపాదించారు. దీంతో ఆమె అనూహ్యంగా సీఎం పదవిని చేపట్టారు.

## దక్షిణాదిని వణికిస్తున్న 'ధార్ గ్యాంగ్' అరెస్ట్..

### భారీగా నగదు, బంగారం స్వాధీనం



**విశ్వంభర, అనంతపురం:** దేశంలో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న మధ్యప్రదేశ్‌కు చెందిన 'ధార్ గ్యాంగ్'ను అనంతపురం పోలీసులు పట్టుకున్నారు. 18 రోజుల క్రితం అనంతపురం శ్రీనగర్ కాలనీలోని ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. ఈ చోరీ చేసింది ధార్ గ్యాంగ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ జగదీశ్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మధ్యప్రదేశ్‌లోని మారుమూల గ్రామాల్లో ఈ ముఠా కోసం జల్లెడపట్టి టెక్నాలజీ సాయంతో నిందితులను పట్టుకున్నారు. ఈ గ్యాంగ్‌లోని ముగ్గురు మాత్రమే పోలీసులకు చిక్కారు. వీరి వద్ద నుంచి రూ.90లక్షల విలువ చేసే బంగారం, వజ్రాల ఆభరణాలతో పాటు రూ.19.35లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో గ్యాంగ్ లీడర్ నారూ పచావార్ కూడా ఉన్నారు. వీరిపై ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో కేసులు ఉన్నట్టు గుర్తించారు. దక్షిణ భారత దేశంలోనే ఈ గ్యాంగ్‌పై 32కు పైగా కేసులు ఉన్నట్టు జిల్లా ఎస్పీ జగదీశ్ తెలిపారు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని పగలు రెక్కీ చేసి రాత్రి పూట ఈ ముఠా చోరీలకు పాల్పడుతుందని జిల్లా ఎస్పీ వెల్లడించారు. చోరీ తర్వాత ఎవరికీ అనుమానం రాకుండా బైక్‌లపై వీరు సంచరిస్తుంటారని వివరించారు. నాలుగు రాష్ట్రాల్లో పోలీసులు వీరికోసం గాలిస్తున్నట్టు చెప్పారు.

# మరణంలోనూ ఐదుగురికి ప్రాణం పోసిన డాక్టరమ్మ



**విశ్వంభర, హైదరాబాద్:** రోడ్డు ప్రమాదంలో తాను మరణించినా.. ఐదుగురికి కొత్త జీవితాన్ని ప్రసాదించింది ఆ డాక్టరమ్మ. కన్న కుమార్తెను కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో కూడా అవయవాలు దానం చేసేందుకు ముందుకొచ్చి ఔదార్యం చాటుకున్నారు ఆమె కుటుంబ సభ్యులు. వివరాల్లోకి వెళితే.. ఎల్బీ నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ నంగి భూమిక నార్సింగ్ పీఎస్ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయింది.జీవన్‌దాన్ ట్రస్ట్ చొరవతో డాక్టర్ నంగి భూమిక అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. దీంతో ఆమె లివర్, కిడ్నీలు, గుండె, లంగ్స్‌ను ఐదుగురికి అమర్చేందుకు వైద్యులు నిర్ణయించారు. పుట్టెడు దుఃఖంలోనూ ఔదార్యం చూపిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చిన డాక్టరమ్మ కుటుంబ సభ్యులకు సెల్యూట్ అంటూ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# కౌన్ బనేగా ఢిల్లీ సీఎం..?

- తెరపైకి పలువురి పేర్లు
- వారిలో బలంగా వినిపిస్తున్నవి ఆరుగురివి
- నెంబర్ వన్ రేసులో పర్వేష్ సింగ్ వర్మ...
- మహిళకు ఛాన్సిస్తే బన్సూరీ స్వరాజ్, స్మృతి ఇరానీలకు అవకాశం



హోరాహోరీగా జరిగిన ఢిల్లీ పోరులో... కమలం వికసించింది. గత నాలుగు దఫాలు... ప్రత్యర్థులను ఊడ్చి పారేసిన చీపురు, ఈసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. 70 స్థానాల్లో బీజేపీ 48 సీట్లతో భారీ విజయాన్ని నమోదు చేసుకుంది..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో కొత్త సీఎం ఎవరనే దానిపై చర్చ మొదలైంది. ఆ పార్టీ ఎవరికి పగ్గాలు అప్పగిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. సీనియర్ నేతకు ఇస్తుందా..? లేక మహిళా నేతకు అప్పగిస్తుందా..? లేదంటే అనూహ్యంగా ఏదైనా కొత్త పేరును తెరపైకి తెస్తుందా..? అనే చర్చ జోరుగా సాగుతున్నది. ఈ క్రమంలో సీఎం రేసులో వీళ్లే ఉన్నారంటూ కొంత మందిపై ప్రచారం జరుగుతున్నది. ముఖ్యంగా ఆప్ చీఫ్ అర్వింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ పేరు ప్రధానంగా వినిపిస్తున్నది. ఆయనతో పాటు విజేందర్ గుప్తా, కైలాశ్ గెహ్లాట్, మనోజ్ తివారీ, వీరేంద్ర సచ్‌దేవా పోటీలో ఉన్నట్టు తెలుస్తున్నది. అంతేకాకుండా దుష్యంత్ గౌతమ్, బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ లాంటి వాళ్లకీ అవకాశం లేకపోలేదని చర్చ జరుగుతున్నది. ఏదేమైనా 26 ఏండ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీకి అధికారం దక్కింది. ఈ నేపథ్యంలో సీఎం ఎంపికపై ఆ పార్టీ హైకమాండ్ ఆచితూచి అడుగులు వేస్తుంది. బీజేపీ ఎప్పటిలాగే సంప్రదాయాన్ని పాటిస్తూ సీఎం అభ్యర్థి లేకుండానే ఢిల్లీ ఎన్నికల బరిలోకి దిగింది. ఇప్పుడు అనేక అంశాలు, సమీకరణాలు పరిగణనలోకి తీసుకుని సీఎంను ఎంపిక చేయనుంది.మరి, హస్తినకు కాబోయే కొత్త ముఖ్యమంత్రి ఎవరు? కమలదళంలో ఆ సత్తా ఉన్న నాయకులెవరు? అధిష్ఠానం ఆశీసులు దక్కేదెవరికి? దేశరాజధానిలో ఇప్పుడిదే చర్చనీయాంశం. కొత్త బాస్ ఎవరనే విషయంలో ఉత్కంఠ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. సీఎంమ్యూజికల్ చైర్ రేసులో పలువురు పేర్లు తెరపైకి రాగా.. వారిలో ఆరుగురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.

### ప్రధాని మోడీ మనసులో ఎవరున్నారు?

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అపూర్వ విజయం సాధించి సంబరాలు చేసుకుంటోంది కాషాయసేన. దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత.. హస్తిన అధికారం చేజిక్కించుకున్న ఆ పార్టీ... తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో చర్చోపచర్చలు జరుపుతోంది. దీంతో, కీలకమైన ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం ఎవరికి దక్కనుందనేది పొలిటికల్‌గా ఆసక్తి రేపుతోంది. కౌన్ బనేగా ఢిల్లీ సీఎం? అంటూ అప్పుడే రాజకీయవర్గాలు డిస్కషన్ మొదలెట్టేశాయి. ఆర్ఎస్ఎస్ భావజాలానికే ఆ కుర్చీ దక్కుతుందా? లేక సామాజిక, ప్రాంతీయ సమీకరణలు లెక్కలోకి తీసుకుంటున్నారా? అన్నదే సస్పెన్స్‌గా మారింది. అంతేకాదు, మరోసారి లేడీస్ సెంటిమెంట్‌ను కూడా తెరమీదకు తెస్తున్నట్టు కనబడుతోంది. ఇలా ఢిల్లీ బాద్‌షా ఎవరు? సీఎం కుర్చీలో కూర్చోబోయేది ఎవరు? ప్రధాని మోడీ మనసులో ఎవరున్నారు? అనేది చర్చనీయాంశంగా మారింది..

ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి పదవికి ఎవరైతే బాగుంటారు..? అనే దానిపై బీజేపీ అన్వేషణ మొదలుపెట్టింది. ఢిల్లీ కొత్త సీఎంఎంపిక కోసం బీజేపీ సీనియర్ నేతలతో ప్రధాని మోడీ శనివారం రాత్రి చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి ఎంపికతోపాటు, ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన అమిత్ షా, బీఎల్ సంతోష్‌తో మంతనాలు జరిపారు. మరోవైపు ఢిల్లీకి చెందిన ఏడుగురు బీజేపీ ఎంపీలతో అమిత్ షా, నడ్డా వేర్వేరుగా చర్చలు జరిపారు. ఢిల్లీ సీఎం రేసులో పర్వేష్ వర్మతోపాటు పలువురు నేతలు ఉన్నారు. కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మకు సీఎం పీఠం దక్కుతుందా.. లేక మరెవరికైనా అవకాశం ఇస్తారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రుల ఎంపికలో బీజేపీ మార్క్ ఈసారి ఎలా ఉంటుందో ఆసక్తికరంగా మారింది. మరోవైపు సోమవారం నుంచి ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళుతున్నారు. విదేశీ పర్యటనకు ముందే ఢిల్లీ సీఎంపై నిర్ణయం తీసుకుంటారా లేక వేచిచూస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

### నెంబర్ వన్ పర్వేష్ సింగ్ వర్మ...

ప్రస్తుతం ఢిల్లీ సీఎం రేసులో... పలువురు కీలక నేతల పేర్లు వినబడుతుండగా... బీజేపీ హైకమాండ్.. వారిలో ఎవరికి ఢిల్లీ పగ్గాలను అప్పగిస్తుందన్నదే ఆసక్తిరేపుతోంది. ప్రధానంగా ఈజాబితాలో గట్టిగా వినిపిస్తున్న పేరు పర్వేశ్ వర్మ. ఈయన పేరు ఇంత బలంగా వినిపించడానికి బలమైన కారణమే ఉంది. న్యూఢిల్లీ స్థానంలో బరిలో నిలిచిన పర్వేశ్.. ఆప్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించి సంచలనం సృష్టించారు.ఆయన వరుసగా రెండు సార్లు పశ్చిమ ఢిల్లీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆయన 5.78 లక్షల ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఇది ఢిల్లీ చరిత్రలో అతిపెద్ద విజయం. ఈసారి న్యూఢిల్లీ అసెంబ్లీ సీటులో మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను 4,099 ఓట్ల తేడాతో ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు పర్వేష్ వర్మ. ఇక పర్వేష్‌కు బాల్యం నుంచి ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఉంది. ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. యూపీ, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రభావవంతమైన 'జాట్' సామాజికవర్గానికి చెందిన పర్వేశ్.. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు. 2013లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన ఆయన అదే ఏడాది ఢిల్లీలోని మెహ్రౌలీ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఈ జాట్ వర్గం నేతను ముఖ్యమంత్రిని చేయడం వల్ల గ్రామీణ ఢిల్లీ, పశ్చిమ యూపీ, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ఆ వర్గం ఓటర్లకు సందేశం ఇచ్చినట్టవుతుందని.. పార్టీ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.ఆయా రాష్ట్రాల్లోని జాట్ సామాజిక వర్గాన్ని బీజేపీ తనవైపునకు తిప్పుకునే చాన్స్ ఉంటుంది.జాట్ సామాజిక వర్గానికి చెందిన పర్వేష్ వర్మను ముఖ్యమంత్రిని చేయడం ద్వారా రైతు ఉద్యమాన్ని నీరుగార్చేందుకు బీజేపీ ప్రయత్నించవచ్చనే వాదన వినిపిస్తోంది. గెలుపొందిన వెంటనే పర్వేశ్ వర్మ... అగ్రనేత అమిత్‌షాను కలవడం విశేషం. దీంతో, ఆయనకు సీఎం పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది.

### రేసులో సతీష్ ఉపాధ్యాయ్

ఇక ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న మరో పేరు సతీష్ ఉపాధ్యాయ్. బీజేపీ ఢిల్లీ విభాగానికి అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. 'బ్రాహ్మణ' వర్గానికి చెందిన ఈయన.. ఢిల్లీ యువ మోర్చా అధ్యక్షుడిగానూ పనిచేశారు. ప్రస్తుతం ఎన్డీఎంసీ వైస్ చైర్మన్‌గా ఉన్న సతీష్‌కు... పరిపాలనాపరమైన అనుభవం ఉండటం ప్లస్ పాయింట్. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహించడమే కాదు... ఆర్ఎస్ఎస్‌తో బలమైన అనుబంధం ఉండం ఆయనకు అదనపు బలంగా చెప్పవచ్చు.ఢిల్లీలో 12 నుంచి 14 శాతం బ్రాహ్మణులు ఉంటారు కాబట్టి...ఈయన పేరు కూడా అధిష్టానం పరిశీలనలో ఉంది.

### పంజాబీనేతకు అవకాశం ఇస్తారా?

పంజాబీనేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ఆ రాష్ట్రంలోనూ ఆప్‌కు చెక్ పెట్టాలనుకుంటున్న బీజేపీ... ఆశిష్ సూద్ వైపు మొగ్గు చూపే అవకాశం లేకపోలేదంటున్నారు పొలిటికల్ విశ్లేషకులు. సీఎం రేసులో వినిపిస్తున్న మూడో పేరు ఆశీష్ సూద్. ప్రస్తుతం ఢిల్లీలో బీజేపీకి పంజాబీ ఫేస్ ఈయన. పార్టీలో పంజాబీలకు ఈయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ కౌన్సిలర్‌గా ఉన్న ఈ పంజాబీ నాయకుడు.. పార్టీ జనరల్ సెక్రటరీగా, ప్రస్తుతం గోవా ఇన్‌చార్జ్‌గా, జమ్మూ కశ్మీర్ కోఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కూడా పనిచేసిన ఆశిష్‌సూద్‌కు.. కేంద్ర నాయకులతోనూ సన్నిహిత సంబంధాలున్నాయి.

### తెరపైకి వైశ్యనేతలు జితేంద్ర మహాజన్, విజేందర్ గుప్త..

ఈ లిస్టులో వినిపిస్తున్న మరో ప్రముఖ పేరు జితేంద్ర మహాజన్. వైశ్య సామాజికవర్గానికి చెందిన ఈ నాయకుడికి.. ఆర్ఎస్ఎస్ తో సత్సంబంధాలున్నాయి. ఈ ఒక్క బలమైనకారణం.. ఆయణ్ని సీఎం సీటువైపు నడిపించొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరో నాయకుడు విజేందర్ గుప్తా పేరు సైతం.. ఢిల్లీ సీఎం రేసులో బలంగానే వినిపిస్తోంది.ఈయన బీజేపీ వెటరన్ లీడర్. ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకున్నప్పటి నుంచి ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. పార్టీలో వివిధ హోదాల్లో పని చేసి అంచెలంచెలుగా ఎదిగారు. మొదట మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో న్యూఢిల్లీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి కేజ్రీవాల్ చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడిగా పనిచేసిన ఈయన 'వైశ్య' సామాజిక వర్గానికి చెందిన నేత. ఆప్ హవాలోనూ.. అప్పట్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి సత్తా చాటారు. ఆ తర్వాత రోహిణి నియోజకవర్గం నుంచి 2015, 2020, 2025లో వరుసగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు.

### రమేష్ బిధూరి, కైలాశ్ గహ్లోత్..

వీళ్లే కాదు.. మరికొందరు నేతల పేర్లు కూడా.. ముఖ్యమంత్రి రేసులో వినిపిస్తున్నాయ్. బీజేపీ ఫైర్‌బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న రమేశ్ బిధూరి.. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీపై పోటీ, ఓడించినంత పనిచేశారు. బీజేపీ ఆయనవైపు మొగ్గుచూపుతుందో లేదోనన్నది ఆసక్తిరేపుతోంది. జాట్ వర్గానికి మరో నేత కైలాశ్ గహ్లోత్.. పేరు కూడా బలంగా ప్రతిధ్వనిస్తోంది. ఆప్ సర్కార్‌లో మంత్రిగా పని చేసిన కైలాశ్ గెహ్లోట్.. ఎన్నికలకు ముందు 2024 నవంబర్ లో బీజేపీలో చేరారు. ఈసారి ఎన్నికల్లో బిజ్వాసన్ సెగ్మెంట్ నుంచి ఆప్ లీడర్ సురేందర్ భరద్వాజ్‌పై 8 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇంతకుముందు నజఫ్‌గఢ్ సెగ్మెంట్ నుంచి 2015, 2020లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈయన జాట్ కమ్యూనిటీలో ప్రముఖ నేత.

### మనోజ్ తివారీ..

ఈయన బీజేపీ ఎంపీ. నార్త్ ఈస్ట్ ఢిల్లీ సెగ్మెంట్ నుంచి పోయిన లోక్ సభ ఎన్నికల్లో గెలుపొందారు. తివారీ ఎమ్మెల్యేగా గెలవనప్పటికీ, ఆయనకున్న పేరుప్రఖ్యాతుల దృష్ట్యా సీఎం పదవికి హైకమాండ్ పరిశీలించే అవకాశం ఉంది. పూర్వాంచల్ రీజియన్‌లో తివారీకి మంచి పట్టుంది. ఈ ఏడాది చివర్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తివారీ పేరును పరిగణనలోకి తీసుకునే చాన్స్ ఉంది.

### ఢిల్లీ పీఠంపై మహిళ కూర్చుంటారా?

పురుషనేతల రేసును పక్కనపెడితే.. ఢిల్లీ సీఎం పీఠంపై మరోసారి మహిళానేత కూర్చుంటారా? అనే చర్చ కూడా జోరందుకుందిప్పుడు. ఢిల్లీకి గతంలో బీజేపీ తరపున సుష్మాస్వరాజ్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తే... కాంగ్రెస్ తరపున దివంగత షీలాదీక్షిత్ వరుసగా హ్యాట్రిక్ విజయాలు సాధించారు. ఆ తర్వాత ఆప్ ఆధ్వర్యంలోనూ ఢిల్లీకి మహిళా సీఎం సేవలు దక్కాయి. పలు కేసుల్లో అరెస్టయిన కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన సమయంలో... ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు అతిశీ. ఇప్పుడు ఆప్ తరపున ఆమే ప్రతిపక్ష నాయకురాలు అయ్యే అవకాశం లేకపోలేదంటున్నారు విశ్లేషకులు.

### సీఎం రేసులో బన్సూరి స్వరాజ్.. స్మృతీ ఇరానీ

ఒకవేళ మహిళానేతను సీఎం కుర్చీపై కూర్చోబెడితే.. ఆ అవకాశం ఎక్కువగా బీజేపీ ఎంపీ బన్సూరీ స్వరాజ్‌కు ఉన్నట్టు తెలుస్తోంది. దివంగత నేత సుష్మా స్వరాజ్ కుమార్తెగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన బన్సూరి.. న్యూఢిల్లీ ఎంపీగా గెలిచారు. తాజా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ యాక్టివ్‌గా పాల్గొన్నారు. దీంతో, మహిళాకోటాలో ఆమెకు ముఖ్యమంత్రి పీఠం దక్కే అవకాశాలు లేకపోలేదు. ఇక, ఇదే కోటాలో కేంద్ర మాజీ మంత్రి స్మృతిఇరానీ పేరు కూడా వినబడుతోంది. ఈ ఇద్దరిలో ఎవరో ఒకరికి అవకాశం ఇవ్వాలని బీజేపీ హైకమాండ్ భావిస్తే.. కాషాయ పార్టీ నుంచి మరోసారి ఢిల్లీకి మహిళా ముఖ్యమంత్రి సేవలు దక్కుతాయన్నమాట. అయితే ఎంతమంది పేర్లు రేసులో వినిపిస్తున్నా... బీజేపీ అధిష్ఠానం మనసులో ఏముందన్నదే ఉత్కంఠ రేపుతోంది.

### వీళ్లకూ చాన్స్..

ఒకవేళ దళితుడిని సీఎం చేయాలని హైకమాండ్ భావిస్తే.. పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ దుష్యంత్ గౌతమ్ పేరును పరిశీలించే అవకాశం ఉందని బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక పార్టీలు మారి బీజేపీలో చేరిన అర్విందర్ సింగ్ లవ్లీ, రమేశ్ బిధూరి పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

- పోతుగంటి వెంకటరమణ
బ్యూరో చీఫ్, విశ్వంభర దినపత్రిక

## నేడు పార్లమెంటులో..

# కొత్త ఆదాయపన్ను బిల్లు..?

> భారతదేశంలోని బీజేపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఏళ్లుగా ఉన్న ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించేందుకు కీలక చర్యలు తీసుకుంది. కొత్త పన్ను విధానాన్ని ప్రతిబింబించేలా కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని తీసుకువస్తుంది. నూతన ఆదాయపు పన్ను బిల్లు' పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో కొత్త ఆదాయపు పన్ను చట్టం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.




ఆరు దశాబ్దాల క్రితం అమల్లోకి వచ్చిన 'ఆదాయపు పన్ను చట్టం1961' స్థానాన్ని 'నూతన ఆదాయపు పన్ను బిల్లు' భర్తీ చేయబోతోంది. 'నూతన ఆదాయపు పన్ను బిల్లు' పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కొత్త ఐటీ బిల్లు కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సెషన్‌లో భాగంగా సోమవారం దీన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఆ తర్వాత ఈ బిల్లును ఆర్థిక వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు పంపుతారు. ఈ విషయాన్ని ఇటీవలే పార్లమెంటు వేదికగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా వెల్లడించారు. డైరెక్ట్ ట్యాక్స్ కోడ్ అని పిలిచే కొత్త చట్టాన్ని ప్రస్తుత పన్ను నిర్మాణాన్ని సరిదిద్దడం, దాన్ని మరింత క్రమబద్ధీకరించడం, పారదర్శకంగా మార్చడమే లక్ష్యంగా తెస్తున్నారు.

### కొత్త బిల్లు ఉద్దేశం ఏంటంటే?

ఈ బిల్లులో ఎలాంటి కొత్త పన్నులుప్రవేశపెట్టలేదని.. పన్ను చట్టాలను సరళీకృతం చేయడం,, అస్పష్టతలను తొలగించడం, పన్ను చెల్లింపుదారుల సమ్మతిని సులభతరం చేయడంపైనే దృష్టి సారిస్తుందని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రవేశ ఆదాయపు పన్నుకు సంబంధించిన ఒక్కో అంశానికి విభిన్న నిబంధనలు/షరతులు, వివరణలు ఉండవని ఇటీవలే కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే వెల్లడించారు. దీర్ఘ వాక్యాలు ఉండవన్నారు. ఏదో ఒక మార్గం మంచిది లేదా ఉత్తమమైందని పన్ను చెల్లింపుదారులకు సూచించేలా రాతలు ఉండవని ఆయన తేల్చి చెప్పారు. తటస్థంగా(న్యూట్రల్) రచనా శైలి ఉంటుందని తుహిన్ కాంత పాండే పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 'ఆదాయపు పన్ను చట్టం1961'లోని అంశాలనే స్పష్టంగా, సంక్షిప్తంగా, సరళమైన భాషలో, పునరావృతాలు లేకుండా రాయించారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా సరళీకరించిన ఈ అంశాలే 'నూతన ఆదాయపు పన్ను బిల్లు'లో ఉంటాయి.

### కేంద్రమంత్రి వర్గం ఆమోదించిన బిల్లులో విశేషాలివే..!

కొత్త ఆదాయపు పన్ను చట్టం బిల్లును శుక్రవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ బిల్లును దీనిని వచ్చే వారం పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లు ద్వారా ఆదాయపు పన్ను విభాగాల సంఖ్యను దాదాపు మూడో వంతు తగ్గిస్తుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆదాయపు పన్ను చట్టాన్ని సరళంగా, మరింత సంక్షిప్తంగా చేయడానికి మేము సెక్షన్లను 2530 శాతం తగ్గించడానికి ప్రయత్నించారని వివరిస్తున్నారు. అయితే కొత్త చట్టంలో అధికారులకు అధిక అధికారాలు ఇవ్వలేదని తెలుస్తుంది. ఆదాయాన్ని లెక్కించడం, రేట్లు విధించడం వంటి వాటికి సంబంధించిన గణనీయమైన అధికారం పార్లమెంటు వద్దనే ఉండేలా చట్టాన్ని రూపొందించారు. పార్లమెంటు ఆమోదం తర్వాత ఈ బిల్లు చట్ట రూపం వస్తుంది. ముఖ్యంగా ప్రజలకు అర్థమయ్యే సింపుల్ భాషలోనే ఈ చట్టాన్ని రూపొందించారు.

కొత్త ఆదాయపు పన్ను బిల్లులో పారదర్శకతను నిర్ధారించడానికి పన్ను చెల్లింపుదారులు, వ్యాపారాలు, నిపుణుల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి బిల్లును ప్రజా సంప్రదింపులకు పంపాలని ఆదాయపు పన్ను శాఖ కోరుతుంది. ముఖ్యంగా ఈ బిల్లును ముందుగానే ప్రజలకు అందుబాటులో ఉంచితే భవిష్యత్తులో అస్పష్టతలు లేదా చట్టపరమైన వివాదాల అవకాశాలు తగ్గుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ కొత్త బిల్లు ముసాయిదా రూపకల్పనలో 100 మందికి పైగా అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం చట్టం ఉన్న భాషలో ఉన్న అస్పష్టత కారణంగా ఉత్పన్నమయ్యే వివిధ కోర్టుల వివరణ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఈ కొత్త ఆదాయపు పన్ను బిల్లులో క్రాస్‌రిఫరెన్సింగ్‌ను నివారించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ప్రతి అధ్యాయానికి దాని సొంత నిర్వచనాలు ఉండవచ్చని అందువల్ల ఈ చట్టం సామాన్యులకు కూడా అర్థం అవుతుందని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఉన్న పన్ను చట్టం చాలా సంక్లిష్టంగా ఉంది. సరళీకృతంగా రూపొందించిన ఈ బిల్లు చట్ట రూపంలోకి వస్తే ఆదాయపు పన్ను చట్టం సామాన్యుడికి కూడా అర్థం అవుతుందని చెబుతున్నారు. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండాలనే ప్రభుత్వ నిర్ణయం ఈ బిల్లు ముసాయిదాను కేవలం ఆరు నెలల్లోనే పూర్తి చేయాల్సి వచ్చిందని అదికారులు చెబుతున్నారు. కేవలం ఢిల్లీ ప్రాంతంలోని అధికారులే కాకుండా ఇతర ప్రాంతాల్లోని అధికారులు రోజులు తరబడి ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి పని చేశారు.

## పిల్లల్లో ఆర్థిక

# అక్షరాస్యతా అవసరమే!

తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు ఆటలు, పాటలు.. ఇలా వారికి ఆసక్తి ఉన్నవాటిపై శిక్షణ ఇప్పిస్తుంటారు. కానీ, ఆర్థికపరమైన అంశాల గురించి ఎక్కువగా చర్చించరు. వాటిపైన పిల్లలకు అవగాహన కల్పించరు. కొందరైతే.. పిల్లలు అడిగినంత డబ్బులు ఇచ్చేస్తుంటారు. మరి కొందరు పిల్లల చేతికి చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా పెంచుతుంటారు. ఈ రెండు పద్ధతులూ సరైనవి కావు. ఇలా చేయడం వల్ల పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పోతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. పెద్దయ్యాక వారు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత అత్యవసరమని సూచిస్తున్నారు.డబ్బు సంపాదించడం (ఆదాయం), పొదుపు, ఖర్చు, పెట్టుబడి.. ఆర్థిక నిర్వహణలో ప్రాథమికాంశాలు. ముందుగా మీ పిల్లలకు ఈ విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించాలి.

ఆదాయం: పిల్లల ప్రధాన ఆదాయ మార్గాలు.. పాకెట్ మనీ, బహుమతులే! కొందరు టీనేజర్లు పార్ట్‌టైమ్ ఉద్యోగం ద్వారా ఎంతో కొంత సంపాదిస్తూ ఉంటారు. అయితే, ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చిందో పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఆ డబ్బులను సమర్థంగా నిర్వహించడంలో సాయపడాలి.

ఖర్చు: తమ చేతికి వచ్చిన డబ్బును ఏయే వస్తువులపై ఖర్చు చేయాలో పిల్లలకు అవగాహన కల్పించాలి. అవసరం లేనివి కొనుగోలు చేయడం వల్ల డబ్బు ఎలా వృథా అవుతుందో వారికి తెలిసేలా చేయాలి. ఇందుకోసం ఇంట్లో పనికిరాకుండా ఉన్న వస్తువులు, వాటి ఖరీదు, అవి కొనకుండా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను విడమర్చి చెప్పాలి.

పొదుపు: స్నేహితులకు గిఫ్ట్స్ ఇవ్వడానికి, తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసుకోవడానికి పాకెట్ మనీలో పొదుపు చేసిన డబ్బులనే వాడుకోమని చెప్పండి. దీనివల్ల వారిలో 'పొదుపు' చేయడం అలవాటుగా మారుతుంది.

మదుపు: మీ పిల్లల దగ్గర ఎక్కువ మొత్తంలో డబ్బులు పోగైతే.. వాటిని చిన్న మొత్తాలుగా మదుపు చేయించండి. లేదా మీ అవసరాల కోసం తీసుకొని.. రెండుమూడు నెలల తర్వాత ఇంకొంత డబ్బు కలిపి పిల్లలకు తిరిగివ్వండి. పెట్టుబడి పెట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను వారు ప్రత్యక్షంగా అనుభవించాలి. అప్పుడే.. వారికి మదుపు విలువ తెలిసొస్తుంది.



## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం..

### బిల్లు ఆమోదం చారిత్రకం -బాబురావు



**విశ్వంభర, ఇనుగుర్తి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రం ఇనుగుర్తి లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మహంకాల సలీం రామ్ ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నేత గుజ్జునూరి బాబురావు మాట్లాడుతూ..30 సంవత్సరాల మందకృష్ణ పోరాట ఫలితం.. ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే తొలిసారిగా అసెంబ్లీలో ఎబిసిడి ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం చారిత్రకమన్నారు.మందకృష్ణ చెప్పినట్లు మాదిగలకు 11% రిజర్వేషన్ అమలు చేస్తే అంతకన్నా సంతోషం మరోటి ఉండదన్నారు. కార్యక్రమంలో నాయకులు కూరెల్లి సతీష్, దేవులపల్లి వెంకన్న,తమ్మడపల్లి యాదగిరి, మలిశెట్టి శ్యామ్,కొంతం నర్సయ్య, దేవులపల్లి యాకయ్య,గుజ్జునూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## టైమ్ కిడ్స్ స్కూల్ వార్షికోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్ :** టైమ్ కిడ్స్ స్కూల్ నల్లకుంట బ్రాంచ్ 16 వార్షికోత్సవం ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. చిన్నారుల నృత్యాలు ర్యాంపు వాక్స్ తల్లి దండ్రులతో గ్రాండ్ పేరెంట్స్ తో కలిసి చేసిన ఫ్యాషన్ షో డ్యాన్స్‌లు కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచాయి. డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతు చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు పిల్లలను ప్రతి ఒక్కరూ పాఠశాలకు పంపించాలని కూడా పిల్లల బంగారు భవిష్యత్తు పాఠశాలలోనే ప్రారంభం అవుతు అక్కడినుండి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు పడుతాయని అన్నారు. కార్యక్రమంలో సుజాత అరుంధతి శ్రావ్యలు పాల్గొన్నారు.

# కులగణన రీసర్వేను చేపట్టాలి: ఎంపీ వద్దిరాజు



**విశ్వంభర, హైదరాబాద్:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పొన్నాల లక్ష్మయ్య, తలసాని శ్రీనివాస్ యాదవ్, వీ.శ్రీనివాస్ గౌడ్, జోగు రామన్న, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారిలతో కలిసి బీసీ నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఉదయం జరిగిన బీఆర్ఎస్ కు చెందిన బీసీ ప్రముఖులు, నాయ కుల సమావేశానికి పార్టీ కార్యనిర్వాహక అధ్య క్షులు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి భారత రాష్ట్ర సమితి వర్ధిల్లాల్లి",""జై బీసీ జైజై బీసీ","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి బీసీల ఐక్యత వర్ధిల్లాలి",""జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ నాయకత్వం జిందాబాద్","చేపట్టాలి చేపట్టాలి, కులగణన రీ సర్వేను వెంటనే చేపట్టాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ సుంకర రాజు (శంభీపూర్),మాజీ ఎంపీ బడు గుల లింగయ్య యాదవ్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, పుట్టా మధుకర్, కోరుకంటి చందర్, నన్నపనేని నరేందర్,అంజయ్య యాదవ్, నోముల భగత్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు,బీసీ ప్రముఖులు రాకేష్ కుమార్, డాక్టర్ ఆంజనేయ గౌడ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్,కోతి కిశోర్, ఉపేంద్రాచారి,శుభప్రద పటేల్,గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని జిల్లాల నుంచి విచ్చేసిన బీసీ ప్రముఖులు, నాయకులు సమావేశానికి హాజరయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిద్దాం



**విశ్వంభర, భూపాలపల్లి :** ఆరు గ్యారంటీలు 420 హామీలను ఇచ్చి..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్యలు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్యలు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టి..బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త చెమటోడ్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి, కొర్కిశాల మాజీ సర్పంచ్ బద్దం జయపాల్ రెడ్డి, ఆకినపల్లి మాజీ ఎంపీటీసీ బైరగాని లవయ్య గౌడ్, ఆకినపల్లి సొసైటీ డైరెక్టర్ మెట్టు వెంకటస్వామి, ఆకినపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలవేణి శ్రీనివాస్, నాయకులు సప్పిడి సంపత్, సరిగమల రాజు, సరిగమల సతీష్ మరియు గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సందర్భంగా బీజేపీ సంబరాలు




**విశ్వంభర, త్రిపురారం:** దేశ రాజధాని ఢిల్లీ లో బీజేపీ అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రం లో బీజేపీ శ్రేణులు ఆనందంతో స్వీట్స్ పంచుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రెమడాలా రమేష్ మాట్లాడుతూ ఆప్ అవినీతి పరిపాలనని అంతం చేసిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలుతెలిపారు.మోదీ గారి సూపరిపాలనకు దేశ ప్రజలు అందరు ఆకర్షితులు అవుతున్నారని, బీజేపీ అంత్యోదయ సిద్ధాంతం, దేశ హిత పరిపాలనను అందరుమె చ్చుకుంటున్నారని, బీజేపీ పరిపాలననే దేశాన్ని సుబిక్షంగా అగ్రరాజ్యంగానీలబెడుతుంది అని త్వరలో తెలంగాణలోకూడా బీజేపీ జెండా ఎగురుతుంది అని అన్నారు అదే విదంగా బీజేపీ నాయకులు అందరు త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకు సంసిద్ధం అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిలారి సైదులు, సిద్ధాంతి క్రిష్ణ,మేకల రామక్రిష్ణ,పొనుగోటి హరీష్, ఊర్దండు రామక్రిష్ణ, మేకల మధు, మెరుగు మహేష్, కొప్పుసోమయ్య, వల్లపూదా సుహాస్సేన్,మామిడిమహేష్,వంకుడోటు వసంత్, ఇస్లావత్ లోకేష్, బొంత శంకర్, పెద్ద పంగావెంకట్,బోస్క నాగరాజు, సమర్థపు క్రాంతి, కల్వకుంట్ల లోకేష్ పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

# విజయవంతం చేయాలి

**విశ్వంభర, కడ్తాల్:** మండలంలో గిరి జన సేవాలాల్ సేన సంఘం భవనంలో గిరిజన సేవలాల్ సేన రాష్ట్ర కార్య దర్శి జర్పుల లక్పతి నాయక్, గిరిజన సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" చిత్రప టానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గిరిజన నాయకులు మాజీ జెడ్పి టిసి దశరథ్ నాయక్, నేనావత్ బిక్య నాయక్, సభావత్ బిచ్యానాయక్, మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే సేవాలాల్ 286వ జయంతి వేడుకలను. కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పత్యానాయక్,హిరాసింగ్,జోహార్‌లాల్,శంకర్‌నాయక్,బిక్కునాయక్,శ్రీను,పాండు, హరిలాల్,వినోద్, తులసీరామ్, రాజు, కిషన్, లక్ష్మణ్, తులసి, పాండు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## బీజేపీ మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో

# తెలంగాణ చౌక్‌లో సంబరాలు



**విశ్వంభర, కరీంనగర్:** నగరంలోని తెలంగాణ చౌక్‌లో బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ పర్వేజ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో బిజెపి పార్టీ గెలిచిన సందర్భంగా సీట్లు పంచి పటాకాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యఅతిథి బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్ పాల్గొని మాట్లాడుతూ, క్రేజీ వాల్ ఢిల్లీ ప్రజల చేతిలో చావు దెబ్బ తిన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో దేశంలో కాంగ్రెస్ పార్టీకి చోటు లేదని హర్యానా మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికలు తేల్చి చెప్పాయి. ఢిల్లీ పేదల బ్రతుకులు మారాలంటే బిజెపి రావాలి, కేంద్ర ప్రభుత్వం అండతోనే ఇది సాధ్యమని భావించారు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న పట్టబద్రుల ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బషీరుద్దీన్ సభ్యులు తాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సమయుల్లా ఉపాధ్యక్షులు ఫయాజ్, సయ్యద్, కార్యదర్శి సాబీర్,ఫహద్, ఫైజాన్, నాయకులు రాంపాల్ సింగ్ ,అర్షద్ , శైజాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధృతిని సన్మానం చేసిన విహెచ్



**విశ్వంభర, హైదరాబాదు :** మహిళల క్రికెట్ అండర్-19 ప్రపంచకప్‌లో భారతదేశం తరపున పాల్గొన్న ధృతి కేసరి ని ఆదివారం మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అంబర్‌పేటలో అభినందించి సన్మానించారు. మలేషియాలో ఛాంపియన్స్‌గా నిలిచిన ఇండియా క్రికెట్ జట్టులో ధృతి కేసరి సభ్యురాలు భవిష్యత్తులో మరింత గా రాణించాలని దేశం గర్వించ విధంగా మరింత ముందుకెళ్లాలని తేవాలని విహెచ్ ఆన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ శ్రీకాంత్ కేసరి పాల్గొన్నారు.

## తైక్వాండో క్రీడాకారులకు ప్రతిభా పరీక్షలు



**విశ్వంభర, రామన్నపేట:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తైక్వాండో క్రీడాకారులకు కలర్ బెల్ట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో రామన్నపేట, చిట్యాల మండలాలకు చెందిన విద్యార్థులు మొత్తం 36 మంది పాల్గొన్నారు. 13 మంది యెల్లో బెల్ట్, 13 మంది యెల్లో-1, 7 మంది గ్రీన్, ఇద్దరు గ్రీన్-1, ఒక్కరు బ్లూ బెల్ట్ కు సంబంధించిన పోటీలలో వారి ప్రతిభను కనబరచి బెల్టులను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య పరీక్షా నిర్వాహకులుగా పట్టెడి సుధాకర్, ముఖ్య అతిథిగా విన్మార్గ్ కంపనీ నుండి ఎం.గోపీనాథ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, తైక్వాండో చిన్నతనం నుండి అభ్యసించడం వల్ల శరీర ధారుఢ్యం, ఆత్మ విశ్వాసం, ముఖ్యంగా అమ్మాయిలకు ఆత్మరక్షణ అలవడుతాయని, ఈ క్రీడలో రాణించిన వారు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు రిజర్వేషన్ కూడా కలదని, కనుక క్రమం తప్పకుండా నేర్చుకోవాలని సూచించారు. కోచ్‌లు పి.ఉపేందర్, పి.ఫణీంద్ర కుమార్ లు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధి సహకారం అందిస్తా



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించడం జరిగింది. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పర్యటించడం సంతోషంగా ఉందని, నిర్మాణం లో ఉన్న హనుమాన్ దేవాలయ అభివృద్ధి కి తన వంతు సహకారం అందిస్తానని,నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించామని, అందిస్తున్నామని, ముమ్ముందు కూడా కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేశారు. దేవాలయ కమిటీ సభ్యులు పి.లింగారెడ్డి, అల్వాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ధర్మకర్తలు గూడ యాదగిరి నరసింహయ్య శాస్త్రి, శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా వేద పండితులచే అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయి చంద్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,మాజీ ఎంపీపీ సిఎల్.శ్రీనివాస్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాజీ సర్పంచులు జయమ్మ వెంకటయ్య నాగమణి లింగం గౌడ్ ,మాజీ జడ్పి కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ వివిధ మండలాల,నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు ,గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటా: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర,ఎల్బీనగర్:** ఆర్కేపురం డివిజన్ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ నాయకులు ముచ్చింతల జగన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటానని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గుండె పోటు స్టంట్ వేయించుకొని అపోలో డిఆర్డిఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగన్‌ను ఆదివారము సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులోనే గుండె పోటు రావడం బాధాకరమని అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, సాజిద్, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్ ఉన్నారు.

## వైరా వీవ్స్ శారి హౌస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా



**విశ్వంభర, ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ లో వైరా వీవ్స్ శారి హౌస్ సెంటర్‌ను మాజీమంత్రి, శాసన సభ్యురాలు పటోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, నియోజకవర్గ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ,గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్, ,సాజీద్,మహేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శామ్ గుప్తా ,పెంబర్తి శ్రీనివాస్, సుశీలా రెడ్డి,పుష్పలత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పాము కలకలం

### పామును పట్టి స్నేక్ సొసైటీకి అప్పగించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్



**విశ్వంభర, మలక్‌పేట్:** మలక్ పేట పోలీసు స్టేషన్ ఆవరణలో పాము కలకలం రేపింది. పీఎస్ ముందు పాము ఉండడం గమ నించిన సిబ్బంది ఎస్ఐ సురేష్, ఇన్స్పెక్టర్ నరేష్‌కు సమాచారం అందించారు. ట్రాఫిక్ పీఎస్ కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్ పాము ను పట్టుకోవడంలో నిష్ణాతుడని తెలిసి వెంకటేష్‌ను పిలిపించి, పాము పట్టి స్నేక్ సొసైటీకి అప్పగించారు.

## చాదర్ ఘాట్ పరిధిలో రాత్రి రెండు రోడ్డు ప్రమాదాలు

**విశ్వంభర, మలక్ పేట్:** చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. రెండు ప్రమాదాల్లో ఓ వ్యక్తి, ఓ యువకుడు దుర్మరణం చెందారు. ఆదివారం తెల్లవారుజామున చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని బస్ డీ కొట్టడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ని ఉస్మానియా ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఘటనలో మలక్ పేట గంజ్ మార్కెట్ వద్ద ఆగి ఉన్న లారీని అక్టీవ బైక్‌తో డీ కొట్టి అక్కడి కక్కడే యువకుడు మృతి చెందాడు. రెండు ఘటనలపై చాదర్ ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన సమస్యలు పరిష్కరించాలి: సిపిఐ



**విశ్వంభర, ఎల్బీనగర్:** తెలంగాణ గిరిజన సమాఖ్య ఎల్బీనగర్ నియోజ కవర్గ సమితి సర్వసభ్య సమావేశం ఎస్ ఎ డాంగే భవన్‌లో రమావత్ సక్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్, సిపిఐ పార్టీ సరూర్ నగర్ మండల కార్యదర్శి భాతరాజు నరసింహ, సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్,సిపిఐ పార్టీ హయత్ నగర్ మండల కార్యదర్శి శ్రీదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలకవర్గాలు ఎస్టీ సబ్‌ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, గిరిజనులకు రిజర్వేషన్ సంపూర్ణంగా 10 శాతం అమలు చేయాలని, ఆడపిల్లల అమ్మకాలు అరికట్టాలని, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. జైపాల్ నాయక్, సుశీల, శంకర్ నాయక్, శీను, హరీష్, రమేష్, రేణుక, మాధవి, మౌనిక, లక్ష్మి, చందన, అనిత, శోభ, కృష్ణ, రజిత, స్వప్న,రాధిక,చంద్రకళ,ఉప్పలమ్మ,పార్వతమ్మ,లింగస్వామి,రవి,నరేష్, రామచందర్, పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు కొనసాగించాలి: హైడ్రా కమీషనర్ రంగనాథ్



**విశ్వంభర, ఎల్బీనగర్:** పేద ప్రజలకు అండగా నిలుస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలకు కొనసాగించాలని హైడ్రా కమీషనర్ ఏవి.రంగనాథ్ పేర్కొన్నారు. పటేల్ రిజియన్ మీట్ కార్యక్రమంలో ఆదివారం హైడ్రా కమిషనర్‌ను సన్మానించిన మిరియాల దంపతులు శాలువాతో సత్కరించారు. రంగనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పటేల్ రీజినల్ క్లబ్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసేందుకు ఈ క్లబ్ అగ్రభాగాన ఉండాలని ఆకాంక్షించారు. మానవసేవే మాధవసేవ అనే దానికి ఈ క్లబ్ ఆదర్శంగా నిలవాలని సూచించారు. హైడ్రా కమిషనర్ ఏవి. రంగనాథ్ ను పటేల్ రీజియన్ చైర్ పర్సన్ మిరియాల చంద్రమోహన్, ఫస్ట్ లేడీ ఆఫ్ రీజియన్ వినయలత దంపతులు మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం



**విశ్వంభర, హైదరాబాద్:** గీవ్ బ్యాక్ సొసైటీ (సమాజానికి తిరిగివ్వటం) కాన్సెప్ట్‌తో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు విశ్రాంత హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ ఆర్థిక సహాయం చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ రైతు సంక్షేమ సమితి నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలు మెదక్ జిల్లాకు చెందిన ఈర్ల మమత , తేజావత్ మంగమ్మ మహబూబ్ బాద్ లకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ చీకటి తరవాత వెలుగు వస్తుందని, కావున రైతులు అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కార్పొరేట్లకు కార్పెట్స్ పరిచి రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆరుగాలం శ్రమించిన రైతుకు గిట్టుబాటు ధర లభించక దోపిడీ గురవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తన కు వచ్చే పెన్షన్ నుండి రైతు కుటుంబాలకు జస్టిస్ చంద్ర కుమార్ ఆర్థిక సహాయం అందజేయడంపై పలు ప్రజాసంఘాల నేతలు ఆయనను అభినందించారు.

## ఢిల్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మ్రోగించిన బీజేపీ

### కమల వికాసానికి జాతీయ స్థాయి నాయకుల ఎనలేని కృషి



**విశ్వంభర, కోరుట్ల:** విశ్వ గురువు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సమగ్రవంతమైన పరిపాలన విధానానికి ఆకర్షితులైన ఢిల్లీ ప్రజలు మంచి తీర్పును అందించారు. జాతీయ నాయకుల నుండి సామాన్య కార్యకర్తలు కలిసి సాధించిన గొప్ప విజయం. సురాభి నవీన్ కుమార్ మాట్లాడుతూ రెండు దశాబ్దాల నుండి ఢిల్లీ ప్రజలను మభ్యపెడుతూ అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ , ఆప్ పార్టీలకు ఈ విజయంతో సరైన సమాధానం ఢిల్లీ ప్రజలు చెప్పారని బిజెపి సీనియర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల బిజెపి ఇంచార్జ్ సురభి నవీన్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ పథకాలను తామే అందిస్తున్న సబ్సిడీలు అని, బిజెపి పాలనేతర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతూ కులాలు మతాల పేరుతో విభజించి పాలిస్తున్నాయని సురభి నవీన్ అన్నారు. ఈ ఎన్నికల్లో ఆప్ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ లను భూస్థాపితం చేయడానికి తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీ నాయకులు కిషన్ రెడ్డి .బండి సంజయ్. ధర్మపురి అరవింద్ ఇతర ముఖ్య నాయకుల సమిష్టి కృషి వల్ల బిజెపి విజయం సాధించిందని అన్నారు.

## పరుగు పందెంలో గందె నిత్యకు రజత పతకం



**విశ్వంభర, షాద్‌నగర్ :** డెహ్రాడూన్ జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో మరో పతకం చేరింది. ఆ పథకాన్ని సాధించింది మన షాద్ నగర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్యుడు గందె రవికుమార్ కుమార్తె గందె నిత్య. ఇంతకుముందే పరుగుల పందాలలో ఎన్నో పథకాలు సాధించిన గందె నిత్య ఈసారి 38వ జాతీయ క్రీడల్లో పరుగుల పందెంలో 100 మీటర్ల పరుగు పందాన్ని 11.79 సెకండ్లలో పూర్తిచేసి రెండవ స్థానంలో నిలిచి రజత పథకం సాధించింది. కేవలం మూడు సెకండ్ల తేడాతో బంగారు పథకాన్ని కోల్పోవడం కొంచెం బాధపడే విషయమైనప్పటికీ రజత పథకాన్ని సాధించినందుకు గర్వంగా ఉందని గందె నిత్య తండ్రి గందె రవికుమార్ అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న సుదేశ్న శివాంకర్ (మహారాష్ట్ర 11.76 2.), (తమిళనాడు - 11.88సె) స్వర్ణ, కాంస్యాలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తన కూతురు జాతీయ క్రీడల్లో రాణించడం సంతోషంగా ఉందంటూ ఇంకా కష్టపడి దేశానికి బంగారు పతకం అందించాలని, అందుకొరకై గందె నిత్య ప్రాక్టీస్ కు అన్ని రకాలుగా ఆర్థికంగా సహాయపడతానని, తన కూతురు జాతీయస్థాయిలో పరుగుల రారాణి గా పేరు సంపాదించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

## గ్రామాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం



**విశ్వంభర, నెల్లికుదురు:** మండలంలోని పార్వతమ్మ గూడెం దుర్గా భవాని తండాలలో ఎస్సై చిర్రా రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు పలు ఎలక్షన్స్, ఆన్ లైన్ మోసాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎలక్షన్లు శాంతియుతంగా జరగడానికి సహకరించాలని ఎస్సై సూచించారు. ఎన్నికలలో అల్లర్లకు బెదిరింపులకు పాల్పడితే వారిని గుర్తించి రౌడీషీటర్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసగాళ్లు పెట్టే లింకులను, చేసే ఫోన్ లను లిఫ్ట్ చేయొద్దని సమాచారం ఇవ్వద్దని చెప్పారు. గిఫ్టులని ప్రైజ్ మనీ అని నమ్మించే ప్రయత్నం చేస్తారని హెచ్చరించారు. అనుమానం వస్తే తమకు గాని,1930 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పర్వాటి వెంకటరెడ్డి,కాంగ్రెస్ నేత మట్ట వెంకటరెడ్డి గ్రామస్తులు పోలీసులు పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం



**విశ్వంభర, కేసముద్రం:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కల్వల గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2025 - 2026 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 100 సీట్లు, మరియు 7వ తరగతి, 8వ తరగతి, 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 6వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేది వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలి పారు. దరఖాస్తులు చేసుకున్నవారికి ఏప్రిల్ 13 పరిక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు రుసుము ఎస్సీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125, ఇతర విద్యార్థులకు రూ.200 చెల్లించాలన్నారు. పరిక్ష హాల్‌టికెట్లను ఆన్ లైన్‌లో ఏప్రిల్ 3 నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చుని తెలిపారు. విద్యార్థులకు ఏప్రిల్ 13న ఉదయం 10 నుండి 12 గంటల వరకు అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం తెలిపారు.

## చివరి మడి వరకు నీరందించాలి

### కెనాల్ పూడిక తీయడానికి సొంత డబ్బులు: ఎమ్మెల్యే మురళీ క్ నాయక్



**విశ్వంభర, నెల్లికుదురు:** రైతు ప్రభుత్వమైన కాంగ్రెస్ సర్కార్‌లో చివరి మడి వరకు ఎస్సారెస్పీ నీరు అందాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నెల్లికుదురు,కేసముద్రం మండలాల కాంగ్రెస్ నాయకులు,రైతులు కెనాల్ పూడిక మట్టి చెత్తాచెదారంతో నిండి ఉండడంతో తమ చివరి ఆయకట్టు వరకు నీరు రావడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చార. దీంతో మురళి నాయక్ సంబంధిత నాయకులను వెంట తీసుకొని ఆదివారం వరంగల్ తీగరాజు పల్లి ఎస్సారెస్పీ డిబిఎం40 కాల్వను సందర్శించి పరిశీలించారు.నెక్కొండ సమీపంలో కాల్వలోపే పేరుకపోయిన పూడిక మట్టి, చెత్త తొలగించడానికి ఎమ్మెల్యే తన సొంత డబ్బులు వెచ్చించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, కూరపాటి వెంకటేశ్వర్లు మండలంలో నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**విశ్వంభర, ఫరూక్ నగర్:** ఒక గ్రామం బాగుండాలంటే, గ్రామ ప్రజలు సురక్షితంగా ఉండాలంటే, గ్రామంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే, గ్రామంలో రైతుల పంటలు సమృద్ధిగా పండాలంటే, గ్రామానికి ఏ రకమైన అరిష్టం దాపురించకుండా ఉండాలని గ్రామాలలో గ్రామ దేవతల విగ్రహాలు, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు జరపడం ఆనవాయితీ అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామంలో మైసమ్మ మరియు బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపనకు సంబంధించి ఆదివారం జరిగిన ఆవాహిత మంటవ హవనాలు, అంకురార్పణ, పంచామృత అభిషేకాలు, మహాస్నపనం ధాన్యాధివాసం వంటి వివిధ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివజ్యోతి, శంకరయ్య గౌడ్, జనార్దన్ గౌడ్, అమ్రు నాయక్, శివశంకర్, రమేష్ ముదిరాజ్, ఆంజనేయులు, పెంటయ్య, వెంకట్ రెడ్డి, దానని రాజు, వెంకటేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి అండగా ఉంటా

### మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** నిరుపేద కుటుంబం కావడంతో చదువుకోడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. విద్యార్థి భరత్ చంద్ర కుటుంబ సభ్యులను ఆయన ఆదివారం కలిసి వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. భరత్ చంద్ర స్కూల్‌కి వెళ్లడానికి నూతన సైకిల్ అదేవిధంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ ఎంపిటి శివరాత్రి కవిత విద్యాసాగర్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి అండగా నిలబడతానని తెలిపారు. మాజీ పిఎసిఎస్ చైర్మన్ గడ్డం మురళీ ధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కద్దాల కిషన్, మాజీ ఉప సర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్, మురుదొడ్డి శ్రీనివాస్, సిరిపంగి శంకర్ పాల్గొన్నారు.

# ఇప్పుడు కాకుంటే..ఎప్పుడూ కాదు..

- మన యుద్ధం మనమే చేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి..
- బీసీలను అణచివేసే దొంగ గణాంకాలు అంగీకరించబోము
- సమగ్ర సమీక్ష జరపాలి
- ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- బీసీ మేధావుల చర్చా వేదికలో మేధావులు,
- బీసీ సంఘాలు, అఖిలపక్ష పార్టీల నేతలు వెల్లడి



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే నివేదిక సమగ్ర సమీక్ష, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించడమే లక్ష్యంగా ఆదివారం లకిడికాపూల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన బీసీ మేధావుల చర్చా వేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ , బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవిలు, మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీసీ చైర్మన్ తాండూరు శ్రీనివాస్, అఖిలపక్ష ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదులు, డాక్టర్స్, వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ కులసంఘాల, ప్రజా సంఘాల నాయకులు, యువజన, విద్యార్థి నాయకులు హాజరయ్యారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినట్లయితే పంచాయతీ సభ్యులుగా, సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా, జడ్పీటీసీలుగా, జడ్పీ చైర్మన్లుగా వారు ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. అందుకే ఈ విషయంపై తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు సిఫారసు మేరకు డెడికేషన్ కమిషన్ రిపోర్టుతో సహా అసెంబ్లీలో చట్టం చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి న్యాయపరమైన ఇబ్బందు లు ఉండవని అన్నారు. దేశంలో జరిగే జనగణనలో బీసీ కుల గణన చేర్చాలని, బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూనే రాజకీయ అధికారమే లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కుల గణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. సమావేశానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52%గా ఉన్నట్లు పేర్కొనగా, ప్రస్తుత కుల గణనలో బీసీల జనాభా 46.25% గా చూపించడం ఏంటని? ఓసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఓసీల జనాభా 10%లోపే అని చెబుతుండగా, EWS రిజర్వేషన్స్ కాపాడుకోనెందుకు ఇప్పుడు 15.79% గా చూపించారని పది శాతం కంటే తక్కువ ఉన్న ఓసీలు 15% కు పెరిగితే, బీసీల జనాభా శాతం మాత్రం పెరగకుండా ఎలా ఉంటుందని అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలోని బీసీల సంఖ్యను తక్కువగా చూపించి, వారి రాజకీయ హక్కులను, విద్యా & ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీసేందుకు ప్రభుత్వ కుట్ర పన్నుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి, పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త బీసీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాములు ,నీల వెంకటేష్ నందగోపాల్, వేముల రామకృష్ణ,అనంతయ్య, రాజేందర్, మట్ట జయంతి గౌడ్, రమాదేవి పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వర క్షేత్రం అభివృద్ధికి చర్యలు



**విశ్వంభర, కాళేశ్వరం :** భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన మహా కుంభాభిషేకంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి పాల్గొన్నారు. వేద పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తుల రాకతో మహాకుంభాభిషేకం జరుగుతున్నంతసేపు ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. కాళేశ్వర క్షేత్ర అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మహాకుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులతో కలిసి ఆయన మాట్లాడుతూ కాశీ, కేదార్నాథ్ కంటే కాళేశ్వర ప్రాశస్త్యం గొప్పదని మే 15 నుంచి జరిగే సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే ఛత్తీస్గడ్ మహారాష్ట్ర ప్రభుత్వాల సహకారం కూడా తీసుకుంటామని ఆయన అన్నారు. క్షేత్ర అభివృద్ధికి 25 కోట్లు వివిధ శాఖల ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద వెలసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం ప్రాచీనమైనది, ప్రాశస్త్యమైనదని అన్నారు. ముక్తేశ్వర, కాళేశ్వరులు కొలువైన దేశంలోనే ఏకైక దేవస్థానం తెలంగాణలో వుండటం మన అదృష్టమని అన్నారు. దేవాదా య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్జేసీ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వేయకండి మహా ప్రభో



**విశ్వంభర, కాళేశ్వరం :** ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో మహా కుంభాభిషేక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మూడవ రోజు ఆది వారం భక్తుల తాకిడి ఉండడంతో అధికారులు పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించారు. అయితే గుడి ఆవరణలో తీసిన చెత్త అంతా ప్రసాదశాల అవతల కల స్వాగత దూరం పక్కన వేయడంతో అక్కడ నివసించే స్థానికులు నానా ఇబ్బందులు పడ్డారు. ఆంజనేయస్వామి ఆలయం ఉన్న స్థానిక చెరువు కట్ట వద్ద కూడా చెత్త వేయడంతో ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

## అభ్యర్థనలు షురూ

### ఎమ్మెల్యేను కలిసిన బి.కెపల్లి నాయకులు.



**విశ్వంభర, నెల్లికుదురు:** పరిషత్ ఎలక్షన్లలో నెల్లికుదురు జడ్పిటిసి రిజర్వేషన్‌లో బిసికి కేటాయిస్తే బ్రాహ్మణ కొత్తపల్లికి చెందిన పెరుమాండ్ల రాజు గౌడ్ కు టికెట్ ఇవ్వాలని కోరుతూ ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ను కలిసి అభ్యర్థించారు. మండల ప్రజలకు సుపరిచితుడైన రాజు గౌడ్ ప్రజా సేవకునిగా బాగా రాణించి పార్టీకి మంచి పేరు తీసుకువస్తాడన్నారు. మాజీవైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, పెరుమాండ్ల శంకర్‌గౌడ్, చిన్నబోయిన శ్రీను, మల్లేశం,తాల్ల ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆస్తులను దుర్వినియోగం చేయడానికే వక్ఫ్ చట్టానికి బీజేపీ సవరణలు

### ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. అబ్బాస్



**విశ్వంభర, హైదరాబాదు:** వక్ఫ్ చట్టం 1995ను నిర్వీర్యం చేసి, ఖబ్రస్థాన్ లను, దర్గాలను, మసీదు, అశూర్ ఖానాలను సులువుగా ఆక్రమించేందుకు అవకాశం కల్పించే విధంగా వక్ఫ్ చట్టానికి సవరణలు చేయాలని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ విమర్శించారు. వక్ఫ్ భూములను అక్రమార్కులకు కట్టబెట్టే బిజెపి సవరణను పార్లమెంటు తిరస్కరించాలని డిమాండ్ చేశారు. మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును పార్లమెంట్ తిరస్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకి సూఫీ ఉలేమా కౌన్సిల్ అధ్యక్షులు ఖైరుద్దీన్ మౌలానా అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ వక్ఫ్ చట్టం 1995 ప్రకారమే వక్ఫ్ బోర్డుకు చాలా పరిమితమైన అధికారాలు ఉన్నాయని, అరకొర అధికారుల వలన లక్షలాది ఎకరాల వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో 77 వేల ఎకరాల వక్ఫ్ భూములు ఉంటే అందులో 55వేల ఎకరాల వక్ఫ్ భూములు ఆక్రమణకు గురయ్యాయంటే వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారాలు ఎంత బలహీనంగా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు.

## దేవరుప్పుల మండల కురుమ సంఘం ఎన్నిక

**విశ్వంభర, జనగాం జిల్లా :** దేవరుప్పుల మండల కేంద్రంలోని బీరప్ప గుడి వద్ద ఏర్పాటు చేసిన కురుమ సంఘం సమావేశాము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ జిల్లా యూత్ అధ్యక్షుడు అధ్యక్షుడు చేవెల్లి మధు, జనగాం పట్టణ కురుమ సంఘం కోశాధికారి నోముల మహేష్ లింగాల గణపురం మండల అధ్యక్షులు యూత్ దయ్యాల గణేష్ పాల్గొని దేవరుప్పుల మండల కురుమ సంఘం ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ మండల కురుమ అధ్యక్షుడుగా మొటికే ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి కర్రె మల్లేష్, కోశాధికారి మరాటి కొండయ్య ఉపాధ్యక్షులుగా మంగ వీరస్వామి, వాసర్ల ఐలయ్య, జోగు మహేష్,ప్రచార కార్యదర్శి దూడల రఘు,సంయుక్త కార్యదర్శిలుగా కర్రె శ్రీనివాస్,దేవర శ్రీను,భూమండ్ల శ్రీకాంత్ మండల కార్యవర్గ సభ్యులు పాశం శ్రీశైలం, కర్రె గట్టయ్య ,మొటికే సతీష్, నాగులపల్లి వీరాంజనేయులు,మాజీ ఎంపీటీసీ దేవర అనిల్, వాసర్ల ఉమేష్, జూకంటి మార్తిక్ వాసర్ల ప్రశాంత్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.


## డ్రెస్ కోడ్ పాటించని నాయకులు, భక్తులు



**విశ్వంభర, కాళేశ్వరం:** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం ఆలయ గర్భగుడిలోకి స్వామి వారి దర్శనం, అభిషేకం చేసుకునేందుకు వెళ్లే భక్తులు తప్పనిసరిగా లుంగీ, పంచె డ్రెస్ కోడ్ పాటించాలి. అయితే రాష్ట్ర మంత్రులు వచ్చిన నేపథ్యంలో వారితో వచ్చిన కొందరు నాయకులు, భక్తులు డ్రెస్ కోడ్ పాటించకుండా ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించి స్వామివారికి అభిషేకం చేశారు. ఈ విషయంపై స్థానిక గ్రామస్తులు ,దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధికారులను అర్చకులను ప్రశ్నించడం కనిపించింది. ఇప్పటికైనా ఆలయ ఈవో గర్భగుడి లోనికి ప్రవేశించే ఏ భక్తు డైన డ్రెస్ కోడ్ పాటించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉత్సవాలు

### విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం



**విశ్వంభర, హైదరాబాద్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు ఆదివారం నిర్వహించిన ఈడీఎం, డీజే నైట్‌తో విజయవంతంగా ముగిశాయి. నిర్వహించిన విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల విద్యార్థులు తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చూరగొనడమే గాక, బోలెడంత ఆత్మవిశ్వాసాన్ని ప్రోదిచేసుకున్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్.రూపేష్, ఆత్మీయ అతిథిగా పాల్గొన్న SYNYCS గ్రూపు ముఖ్య కార్యనిర్వహ ణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ప్రమాణ- 2025ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా ప్రసంగించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పర్యవేక్షణలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి త్రినాథరావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధి రాహుల్ మండల్, పలువురు అధ్యాపకులు, ప్రమాణ కోర్ కమిటీ సభ్యులు విజయవంతంగా పూర్తయ్యేలా కృషిచేశారు.

## భక్త జన సంద్రంగా గోదావరి



**విశ్వంభర, కాళేశ్వరం :** త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరం గోదావరి తీరం భక్త జనసంద్రంగా మారింది. కుంభాభిషేకాన్ని పురస్కరించుకొని క్షేత్రానికి విచ్చేసిన భక్తులు త్రివేణి సంగమ గోదావరిలో స్నానమాచరించి పూజలు జరిపి ఆలయంలో దర్శనంచేసుకున్నారు. చాలా మంద భక్తులు కుంభమేళా అనుకొని ఇక్కడి సంగమ స్నానానికి వచ్చినట్లు తెలిపారు. గజ ఈతగాళ్లు, పోలీస్ సిబ్బందినదిలోపలికి వెళ్లకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు



**విశ్వంభర, మహబూబాబాద్:** ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్, ఎమ్మెల్సీ, నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలు గమనించి ప్రజా వాణి దరఖాస్తులతో ఈ సోమవారం కార్యాలయంకు రావద్దని సూచించారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**విశ్వంభర, కొంపల్లి:** పేద ప్రజలకు సేవచేయడమే తమ సంస్థ లక్ష్యం అని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సంస్థచైర్మన్ నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారంనాడు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉమామ మహేశ్వర కాలనిలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేదిక శిబిరాన్ని జీవనసేన వెల్నెస్ ప్రయివేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో వారి వైద్య బృందం ఏర్పాటు చేసిన శిబిరాన్ని పలువురు వినియోగించు కున్నారు. ఉచితంగా మోకాళ్ళ నొప్పులు. బి.పి.షుగర్. గుండె సంబంధిత వ్యాధులు, కంటిచూపు, కీళ్ల నొప్పులకు వారు సేవలందించారు. సుమారు 200 మంది ఈ సేవలను ఉపయోగించు కున్నారని కొంపల్లి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సంస్థ బ్రాంచ్ నిర్వాహుకులు భూక్య రాధా–చందు తెలిపారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి జాతర

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**విశ్వంభర, మేడిపల్లి:** మేడిపల్లి మండలం పోరుమళ్ళ గ్రామంలో శ్రీదేవి -భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, హాజరయ్యారు అర్చక పూజారులు పూర్ణకుంభంతో ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివార్లకు ఆది శ్రీనివాస్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రాల మధ్య భాజా భజంత్రీలతో స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా అర్చక స్వాములు, గిరిధర్, కృష్ణ ,వెంకటరమణల, ఆధ్వర్యంలో నిర్వహించారు. పోరుమళ్ళ చుట్టుపక్క గ్రామాల నుండి అత్యధిక ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కల్యాణ వైభవాన్ని తిలకించారు. అనంతరం గ్రామ ప్రజల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మార్కపడే మాజీ చైర్మన్‌లోక బాపురెడ్డి, ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీఎంపీపీ ఉమాదేవి రాజారత్నాకర్, రావు భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, మాధం వినోద్‌యాదవ్. తాజా మాజీ ఎంపీటీసీలు సర్పంచులు. వార్డ్ మెంబర్లు. ప్రజలు పాల్గొన్నారు.

## ఆకలితో అల్లాడిన పేదల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న

### ఆయన పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలి: నీలం మధు ముదిరాజ్



**విశ్వంభర,షాద్‌నగర్:** దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి ఆకలితో అల్లాడుతున్న పేద ప్రజల కడుపు నింపిన పోరాట యోధుడు పండగ సాయన్న అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం మహల్ ఎలికట్ట గ్రామంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ తో కలిసి పాల్గొన్నారు. నీలం మధు మాట్లా డుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడు పండగ సాయన్న అని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్నకు పండగసాయన్న అని పేరు వచ్చిందన్నారు. ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులంలో పుట్టిన బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనులకు అండగా నిలి చాడని గుర్తుచేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**విశ్వంభర, భూపాలపల్లి :** ఆదివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ఉప్పగల్ గ్రామం నందు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి బీసీసంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పంజాల మధు గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, సమ్మయ్య, కొడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు



**విశ్వంభర, కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన మహా కుంభాభిషేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ మహోత్సవాల్లో భాగస్వాములైన అన్ని శాఖల జిల్లా అధికారులను, సిబ్బందిని, ఎంతో విశిష్టత ప్రాధాన్యత ఉన్న మహోత్సవానికి విస్తృత ప్రచారం కల్పించిన పాత్రికేయులకు, జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించిన భక్తులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్ కుటుంబానికి పరామర్శ



**విశ్వంభర, మహబూబాబాద్:** కురవి మండలం నేరడ గ్రామం కాకులబోడు కిమా తండాకి చెందిన మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి ఇటీవల మరణించగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, కేసముద్రం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, వీరి వెంట రమణ, ఇస్లావత్, ఎర్రం శెట్టి అశోక్, నవీన్, రాజు ఉన్నారు.

## కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ



**విశ్వంభర, వరంగల్ జిల్లా:** నర్సంపేట మండలం మదనపేట గ్రామంలో ఆదివాసి హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు అమరుడు శ్రీ కొమరం భీమ్ విగ్రహన్ని ఎమ్మెల్యే దొంతి మాధవి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆదివాసి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసిన అమరుడు శ్రీ కొమరం భీమ్ విగ్రహాన్న అవిష్కరించడం సంతోషంగా ఉందని ఆదివాసి తోటి తెగ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిర్వాహకులకు మరియు దాసరిపల్లి గ్రామానికి చెందిన డి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విగ్రహ దాత దాసరి రాజిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కొమరం భీమ్ ఆశయ సాధన కోసం మరియు పేద ఆదివాసి బిడ్డల కోసం ఎనలేని పోరాటం చేసరని వారి ఆశయాలకు అనుగుణంగా నిరుపేద ఆదివాసీలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించి వారి అశయాలను నెరవేర్చే విధంగా కృషి చేస్తామని హామి ఇచ్చారు.

## ప్రాబ్లమ్స్ పరిష్కారంలో పీఆర్టీయూ ఫస్ట్: అధ్యక్షులు నర్సింహారెడ్డి



విశ్వంభర, నెల్లికుదురు: టీచర్స్ ప్రాబ్లమ్స్ పరిష్కారంలో పిఆర్టియు టీఎస్ ఫస్ట్ ఉంటుందని ఆ యూనియన్ మండల అధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి ఉద్ఘాటించారు. పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం విద్యాసంస్థల సముదాయంలో ఆదివారం నర్సింహారెడ్డి జెండా ఆవిష్కరించారు.యూనియన్ బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు పి ఆర్టియు సీనియర్ లీడర్ గొట్టి ముక్కులయాకిరెడ్డిని సన్మానించారు.కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు జి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, గాయపులింగారెడ్డి, ఫణీంద్ర,వెంకటరెడ్డి పాల్గొన్నారు.


### ముస్లింలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే

## చరిత్ర కేంద్రమంత్రి బండి సంజయ్‌ది



**విశ్వంభర, కరీంనగర్:** హిందూ ముస్లింలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే చరిత్ర కేంద్రమంత్రి , స్థానిక పార్లమెంట్ సభ్యులు, బండి సంజయ్ ది, ముస్లింల కు రిజర్వేషన్లు వద్దు అని చెప్పడానికి నువ్వు ఎవరు? – ఏం డి తాజ్, అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ బీసీలలో ముస్లింలను చేర్చవద్దంటూ అనడం సరి అయినది కాదనీ , ఎప్పుడైనా బీసీలకు ప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచితే ఇంతెందుకు పెంచినారు అని ప్రశ్నించినామా అడ్డుకున్నామా? అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షహేన్షా కలియుముద్దీన్ షహేన్షా, అబ్దుల్ బారి, సిరాజ్, బషీర్, షబానా మహమ్మద్ ,అనీఫ్, ఇమ్రాన్, నుస్రత్, ఫిరోజ్ ,షాకీర్, సయ్యద్ ఆన్సర్, సయ్యద్ ఖలీల్, మహమ్మద్ కాజా ,అక్రమ్ ,జమీల్, జమాల్ ఖాన్, ముజాహిద్, ఖాజా ఖాన్ ,ఆరిఫ్ ఖాన్ ,లాయిక్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మి దేవి ప్రథమ వార్షికోత్సవం



**విశ్వంభర, రామన్నపేట:** మండలంలోని కక్కిరేణి, నార్కట్పల్లి మండలంలోని చిన్న తుమ్మలగూడెం, మాంద్ర గ్రామాల పరిధిలో ఉన్న అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మి ప్రథమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి శ్రీమన్నారాయణ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం వేద పండితుల మధ్య సన్నాయి, హనుమాన్ భజనభక్త బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆదివారం రోజు ఉదయం నుండి సుదర్శన హెూమం, పూర్ణాహుతి, బలిహరణ, మంగళ శాసనములతో పాటు విష్ణు సహస్ర నామాలు, స్తోత్ర పారాయణం, ఉత్సవ ప్రధాన హెూమం, పూర్ణాహుతి విన్నపాలు, మంగళ శాసనములు లాంటివి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తుల మధ్యన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, బండ సాగర్ రెడ్డి, జేర్రిపోతుల వెంకన్న, దాసరి రాజు, కమ్మల మల్లేష్, యాట వెంకన్న, వర్రే నరసింహ, వేముల సైదులు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బండారి గోపికృష్ణ



**విశ్వంభర,మెట్‌పల్లి:** పట్టణంలోని చైతన్య నగర్ వాడకట్టు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బండారి గోపికృష్ణ, ఎన్నిక స్థానిక వాసవి దేవాలయంలో బండారు గోపి కృష్ణచే జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, ప్రమాణస్వీకారం చేయించారు వాడకట్టు కమిటీ కార్యదర్శిగా కంటాల సత్యనారాయణ, కోశాధికారిగా కొండ్లె రాజేష్ ఉపాధ్యక్షులుగా కొత్త సంతోష్, సహాయ కార్యదర్శిగా ఎల్బీ నాగభూషణం,లను ప్రమాణస్వీకారం చేయించిన మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ప్రమాణస్వీకారం చేయించారు. ఎల్ మీ రవి, దొంతుల లక్ష్మీనారాయణ ,చా డాచందు, కటుకం శంకర్,చా డా సురేష్, కోట కిరణ్ కుమార్, దొంతుల సంతోష్,చకినం కేదార్నాథ్, చిట్టిమిళ్ల శ్రీనివాస్, పుల్లూరి నవీన్, బండారిశివ, బాసెట్టి హరీష్, పాల్గొని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42%చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలి



**విశ్వంభర, నమిలిమేట్,నారాయణ ఖేడ్:** జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో గళం ఎత్తుతుంటే సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో జరిగే కులగణన దేశంలో నే ఆదర్శంగా ఉంటుంది అని రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధిష్టానం నమ్మకం పెట్టుకుంటే వారి నమ్మకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ కాంగ్రెస్ ఆశలపై నీళ్లు చల్లారు. తెలంగాణ రాష్ట్రం లో జరిగిన కులగణన లో ఉద్దేశపూర్వకంగానే, 7% ఉన్న అగ్ర కులాల జనాభా 17% అని ఎక్కువగా చూపించారు, చట్టవ్యతిరేకమైన EWS రిజర్వేషన్లను క్రమబద్ధీకరణ కోసమే మోస పూరిత లెక్కలు చూపించారు,2014లో జరిపిన సమగ్ర కుటుంబ సర్వే, ప్రకారం 57%బీసీలు ఉన్నారు అని తేలింది, శ్రీకృష్ణ కమిటీ నివేదికల ఆధారంగా బీసీలు 56%గా తెలంగాణ రాష్ట్రం లో ఉన్నారు అని చెప్పింది, బీహార్, కర్ణాటక అనేక సర్వేలు బీసీలను 60%పైగా తేల్చాయి కానీ తెలంగాణా రాష్ట్రంలో రేవంత్ సర్కార్ మాత్రం బీసీలను 46%గా చూపించే ప్రయత్నం చేసింది కుట్ర జరుగుతోందని బీసీ ప్రజలు ఏకదాటి పైకివచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై పోరాడారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిస్తే బాగుంటుంది,అని హెచ్చరించారు.

## ప్రమాదవశాత్తు చిన్నారి మృతి



**విశ్వంభర, బషీరాబాద్:** రెండవ అంతస్థు బాల్కనీ గ్రిల్స్ నుండి ప్రమాదవశాత్తు చిన్నారి జారిపడి మృతి చెందిన ఘటన పేట్–బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. స్థానిక ఎస్.ఐ.లావణ్యాగౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్ స్టేషన్ పరిధిలోని శుభాష్ నగర్ లో ఇంటి నెంబర్ 7-604/3లో అద్దెకు నివాసం ఉంటున్న ఏం.డీ.నజీమ్–పర్వీన్ దంపతులకు నలుగురు పిల్లలు జీవనోపాధి కోసం కుటుంబ తో కలిసి వచ్చి భార్యాభర్తలు కూలిపని చేసుకుంటూ జీవితం గడుపుతున్నారు. వీరికి నలుగురు పిల్లలు సంతానం పెద్ద కుమారుడు అద్వాన్ వయస్సు(6) రోజు మాదిరిగానే ఇంటినుండి ట్యూషన్ నిమిత్తం వెళ్తున్న సమయంలో కిందికి వచ్చిన తన అన్నకి బాయ్ చెప్పడానికి వచ్చి చిన్న కూతురు సిద్రా ఆనం (1) సంవత్సరం. ప్రమాదవశాత్తు రెండవ అంతస్థులో ఇంటిముందు ఉన్న గ్రిల్స్ నుండి తేదీ 08.02.2025. నాడు సాయంత్రం సమయంలో పడిపోగా హుటాహుటిన పాపని హాస్పిటల్ కి తరలించగా ఐ.సి.యూలో చికిత్స పొందుతూ 09.02.2025 నాడు ఉదయం పాపా మరణించిందని వైద్యులు నిర్ధారించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్నట్టుగా పోలీస్ వారు తెలిపారు. పాపా మృతితో కుటుంబంలో విషాధచాయలు అలుముకున్నాయి.

## విశ్రాంత ఎస్పి పోలవిజయ్ కుమార్‌కు ఘన సన్మానం



**విశ్వంభర, ఎల్బీనగర్:** విశ్రాంత ఎస్పి పూల విజయ్ కుమార్ (సీఐడీ) ను ఆదివారము వనస్థలిపురంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పద్మా రాము, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జగిని రమేష్ గుప్తా, మురిశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం నూతన కమిటీ

### ఏకగ్రీవంగా ఎన్నికైన పోల్కం బాలయ్య కురుమ



**విశ్వంభర, మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని బీరప్ప గుడి దగ్గర మండల్ కురుమ సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కురుమ సంఘం నాయకులు హాజరై ఈ సమావేశం పెంటల రాయప్ప కురుమ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి గ్రామం నుండి కురుమ సంఘం నాయకులు హాజరై నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలు మండల అధ్యక్షులు పోల్కం బాలయ్య కురుమ, ఉపాధ్యక్షులు గుత్తి పాండు, కుండే యాదయ్య, చిట్టి రఘుపతి, బండ చంద్రశేఖర్, కడాల పర్వతాలు, పెండల వెంకటేష్, కార్యదర్శి కడం భాస్కర్, కోశాధికారి గుత్తి సురేష్, సహాయ కార్యదర్శిలు కృష్ణ, రాజు, వెంకటేష్, రాయప్ప, కుమార్, ముత్యం, బాలరాజ్, శ్రీను, కృష్ణయ్య, బాలయ్య, బాలరాజ్, మల్లేష్, చంద్రయ్య, రమేష్, శేఖర్, సురేష్, పాండు, శేఖర్, గణేష్, సాయిలు, కుమార్, శేఖర్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వి శిఖర ప్రైవేట్ ఇన్ఫ్రా డెవలపర్స్ వెంచర్ గ్రాండ్ ఓపెనింగ్




**విశ్వంభర, ఉమ్మడి వరంగల్ :** డైరెక్టర్ ఆఫ్ నిర్వీ శిఖారా ప్రైవేట్ లిమిటెడ్ అమ్మిరెడ్డి సుగుణాకర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తరాలు అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ ట్రైసిటీలో మడికొండలో హైలక్సజ్ ప్రాజెక్టు బ్రోచర్ను లాంచ్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులో సువిశాలమైన 8 ఎకరాలల్లో ఆరు రెసిడెన్షియల్ టవర్స్ ఒక కమర్షియల్ టవర్స్. రెసిడెన్షియల్ టవర్స్ జి ప్లస్ 14 ఫ్లోర్స్ రెండు సెల్లార్ పార్కింగ్ ఆరు రెసిడెన్షియల్ టవర్స్ లో అత్యాధునిక వసతులతో 672 ప్లాట్లు నిర్మించడం జరుగుతుందని మా ప్రాజెక్టులో ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్‌కు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా రూపొందించామని అన్నారు. ఎక్కడ లేని విధంగా నూతన విధానంతో క్లౌడ్ కిచెన్ రూపొందిస్తున్నామని సీనియర్ సిటిజన్ కొరకు పీజీ డాక్టర్లు వెసులుబాటు ఉండే విధంగా రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు సేల్స్ ఏజెంట్లు విజిటర్స్, క్రెడాయి రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రముఖ ఆర్క్ టెక్ జగన్, వ్యాపార వేత్తలు, మార్కెటింగ్, ఆఫీసు సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ సెవన్ ఏరోసిటీ వెంచర్ గ్రాండ్ ఓపెనింగ్



**విశ్వంభర, హనుమకొండ:** కడిపికొండలో శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ సెవన్ ఏరోసిటీ వెంచర్ గ్రాండ్ ఓపెనింగ్ చైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బాబు అగస్టస్ వెల్లదించారు. టీవి హీరోయిన్ ప్రియ హెగ్డే మాట్లాడుతూ శ్రేయ అంటే ఒక పేరు కాదు ఒక సంస్థ కాదు ఒక నమ్మకం ఆ నమ్మకాన్ని ప్రజల ముందు ఉండాలని వరంగల్లో నూతనంగా శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇందులో నేను ఒక భాగస్వామిగా ఉండడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శ్రియ డెవలపర్స్ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలకు అందుబాటు ధరలలో లభ్యమవుతుందని అన్నారు. శ్రియ డెవలపర్స్ పనిచేస్తున్న ఉద్యోగులకు రియల్ ఎస్టేట్ లకు ఎంతో పని కలుగుతుందని అన్నారు. నేను కూడా ఒకప్పుడు మార్కెటింగ్‌లో పనిచేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ సినీ గాయకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత సుభాష్ చంద్రబోస్, హీరోయిన్ ప్రియ హెగ్డే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ మేనేజర్ అశోక్ బెల్లంకొండ, మార్కెటింగ్ ఏజెంట్లు, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను సీజ్ చేసిన ఫారెస్ట్ అధికారులు



**విశ్వంభర, జూలూరుపాడు:** ఏనుకూరు మండలంలోని గంగుల నాచారం గ్రామం సమీపంలోని జమాల్ ప్లాంటేషన్లో జూలూరుపాడు మండలంసూరారం గ్రామానికి చెందిన వ్యక్తి జమెయిల్‌ను నరికి ట్రాక్టర్లులో వేసుకొని వస్తున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు జూలూరుపాడు ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకుని అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. అనంతరం ట్రాక్టర్ను.జూలూరుపాడు ఫారెస్ట్ ఆఫీసుకు తీసుకొని రావడం జరిగిందని అన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్. పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ముప్పయేళ్ల మాదిగల ఉద్యమ విజయమే !

- మాదిగలకు 11 శాతంతో పాటు మొత్తం రిజర్వేషన్లను 17 శాతానికి పెంచాలి !!
- సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**విశ్వంభర, హైదరాబాద్:** ఎస్ సి వర్గీకరణ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏక సభ్య కమిషన్ రిపోర్ట్ పై,అంతకు ముందు భారత సుప్రీమ్ కోర్టు వెలువరించిన తీర్పు ఆధారంగా రేవంత్ రెడ్డి ప్రభత్వం ఎస్ సి లను ఏబీసీ లుగా విభజిస్తూ నిర్ణయం తీసున్నదని గత ముప్పయేళ్ళుగా ఎస్ సి వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సాగించిన ఉద్యమ విజయంగా సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ భావిస్తున్న దని సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి.సూర్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో, ప్రత్యేకించి ఎస్ సి లను ఏబీసీలుగా వర్గీకరించే విషయంలో మాదిగ-మాల ఉపకులాలకు సంబంధించిన గ్రూపుల ఏర్పాటులో కొన్ని అవకతవకలు, అపసవ్యతలు చోటుచేసుకున్నాయి. మాదిగలకు దక్కవలసిన 11 శాతం శాతం రిజర్వేషన్లను 9 శాతానికి పరిమితం చేయడం సరైనది కాదు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. మాల-మాదిగ ఉపకులాలకు సంబంధించి, మూడవ అతిపెద్ద సెక్షన్ గా ఉన్న "నేతకాని " సమూహంకి సంబంధించిన రిజర్వేషన్లపై ఆయా వర్గాల నుండి వ్యక్తమవుతున్న అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి వర్గీకరణపై జిఓలు రూపొందించే లోపే సవరించి, తగిన విధంగా పొందుపరచాలని డిమాండ్ చేస్తున్నాము. ఎస్సి ల జనాభా పెరినందు వలన పాత కాలంలో వలె రిజర్వేషన్లు 15 శాతం లోపే వుండాలనే విధానాన్ని యిప్పటికీ అలాగే కొనసాగించడం అర్ధరహితం. పెరుగుతున్న మాదిగల జనాభాకి అనుగుణంగా 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి. అంతేకాకుండా,మొత్తం ఎస్ సి రిజర్వేషన్లను 17 శాతానికి పెంచాలని మా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. "మేమెంతో మాకంత " నినాదాన్ని ఎస్ సి వర్గీకరణలోనూ కల్పించి, అందుకు అనుగుణంగా తగిన జి ఓలు రూపొందించి, వెంటనే అమలుకు పూనుకోవాలని కోరుతున్నదన్నారు.

**ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఎస్సిలు అంతా కలిసి ఐక్యంగా ఉద్యమించాలి!**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తూన్న సరళీకరణ, ప్రైవేటీకరణ, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగం నానాటికీ కుంచించుకుపోతూన్నది. నామమాత్రమైపోతూన్నది. విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పనా రంగాలలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలదే అత్యధిక శాతంగా కొనసాగుతూన్నది. ఈ కారణం రీత్యానే ప్రైవేట్ రంగంలో కూడా ఎస్ సి వర్గీకరణ ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాలలో ఎస్ సి రిజర్వేషన్లను తప్పనిసరిగా, తక్షణమే అమలు చేయాలని మా పార్టీ - సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. రిజర్వేషన్‌ల కోసం ఎస్‌సి వర్గాలన్నీ, ప్రధానంగా మాల -మాదిగలు తమ మధ్య దశాబ్దాల తరబడి కొనసాగుతోన్న వైషమ్యాలను, విభేదాలనూ పక్కనబెట్టే అన్నదమ్ముల వలె కలిసి ఐక్యంగా ఉద్యమించాలని ఆయా వర్గాలకు మా పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. తరతరాలుగా అంటరానితనం, అస్పృశ్యత, అవమానాలను అనుభవిస్తూన్న ఎస్ సి వర్గాలన్నీ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం తగిన పోరాట కార్యక్రమానికి నడుం బిగించాలనీ,అంతిమంగా అందరికీ భూమి, ఇల్లు,ఉపాధి, ఆత్మగౌరవం దొరికే సమసమాజం ధ్యేయంగా ముందుకు రావాలని మా పార్టీ కోరుతూన్నది. ఆహ్వానిస్తూన్నది. ఎస్ సి వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా పోరాడుతూ వస్తూన్న అసంఖ్యాక మాదిగ,, మాదిగ ఉపాకులాల ప్రజానీకాన్ని మా పార్టీ అభినందిస్తూన్నది. ఉద్యమం సందర్భంగా ప్రాణాలర్పించిన అనేక మంది మృతవీరులకు జోహార్లర్పిస్తున్నది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం కావాలి: మంత్రి సీతక్క



**విశ్వంభర, ములుగు:** స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం కావాలని పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న ఆమె.. గోవిందరావు పేటలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఇప్పటినుంచే కార్యక్రమాలు మొదలు పెట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, రైతు రుణమాఫీ , ఉచిత విద్యుత్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీ కమిషన్ , కులగణన , ఉద్యోగ నియామకాలు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ క్రమశిక్షణ పాటించాలని, ఎన్నికల్లో గెలుపు కోసం సమీష్టి కృషి చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మర్చిపోదని, ప్రతీ ఒక్కరికి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ చేసే అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని చెప్పారు. కాగా ఆదివారం ములుగు పర్యటనలో ఉన్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత గోవిందరావు పేటలో పర్యటిస్తూ.. స్థానిక ప్రజలతో మమేకమై ముచ్చటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని, కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. తర్వాత కాంగ్రెస్ కార్యకర్త ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. చివరగా.. ములుగులో జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ఆటల్లో విజయం సాధించిన క్రీడాకారులకు పురస్కారాలు అందజేశారు.

### చర్చలు విఫలమైతే సమ్మె తేదీలు

# ఖరారు చేస్తాం: ఆర్టీసీ జేఏసీ




**విశ్వంభర, హైదరాబాద్:** ఆర్టీసీ యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపేందుకు దిగి వచ్చింది. కార్మిక శాఖ మధ్యవర్తిత్వంతో సోమవారం టంగుటూరి అంజయ్య భవన్‌లో చర్చలకు అహ్వానించింది. ఆదివారం ఆర్టీసీ జేఏసీ నాయకులు సమావేశమైన అనంతర మాట్లాడుతూ తాము పెట్టిన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాల్సిందేనని సమ్మె చేయాలనేది తమ ఉద్దేశం కాదని ముందే ప్రకటించామన్నారు. మాపై యాజమాన్యం, ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు మారాలని కోరుతున్నామని, మా న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మాత్రమే అడుగుతున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి ఒప్పందాలు లేకుండా ఎలక్ట్రికల్ బస్సులను తీసుకొచ్చి ఆర్టీసీ ఆస్తులను ధారాదత్తం చేస్తోందన్నారు. ఇవన్నీ ఆర్టీసీని ప్రైవేటీకరించేందుకు జరుగుతున్న కుట్రలుగా తామేం భావించాల్సి వస్తోందని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీయే సమకూర్చాలని డిమాండ్?చేశారు. ఇందులో ప్రైవేట్ పెత్తనం ఏమిటని, వీటితో కార్మికుల భద్రతకు, ఆర్టీసీకి ముప్పువాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మేం స్పష్టమైన ఎజెండాతో వెళ్తామని, ప్రభుత్వం తీసుకోవాల్సిన విధాన పరమైన నిర్ణయాల విషయంలోనూ యాజమాన్యమే చొరవ తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలనేది కూడా మా డిమాండ్లలో ప్రధానమైన అంశమన్నారు. ఆర్టీసీ యాజమాన్యంతో జరిగే చర్చల ఫలితాల ఆధారంగా సమ్మె నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. జేఏసీలో మరో సంఘం చేరడంతో ఏడుకు చేరినట్లు చెప్పారు. నేడు జరిగే చర్చలు విఫలమైతే సమ్మె ఎప్పటి నుంచి అనేది ప్రకటిస్తామన్నారు.

## తునికాకు సేకరణకు టెండర్లు పూర్తి చేయాలి: జాన్ వెస్లీ



**విశ్వంభర, హైదరాబాద్:** తునికాకు సేకరణకు టెండర్లను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజనులు, గిరిజనేతర పేదలకు ఉపాధిని కల్పిస్తున్న తునికాకు సేకరణ పనులకు సంబంధించి జనవరి నాటికే టెండర్ల ప్రక్రియను అటవీశాఖ పూర్తి చేస్తుందన్నారు. కానీ ఈసారి ఆలస్యం చేసిందని, దీంతో ఆదివాసీలు ఆందోళనలో ఉన్నారని వెల్లడించారు. వెంటనే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 14 జిల్లాల్లో తునికాకు సేకరణను అటవీశాఖ చేపడుతుంది. దాదాపు 10లక్షల మంది దీనిపై ఆధారపడి లబ్ది పొందుతున్నారు. లోడిరగ్, అన్‌లోడిరగ్ తదితర పనులతో పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ తర్వాత ఫిబ్రవరిలో పూనింగ్ చేస్తాంని, కానీ ఈసారి అటవీ శాఖ తీవ్ర నిర్లక్ష్యంతో ఏజెన్సీ ప్రాంతాల్లో కార్మికులు, గిరిజనులు ఉపాధి కోల్పోయే అవకాశాలు ఉన్నందున వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. టెండర్లు నిర్వహించకపోతే అటవీశాఖ ద్వారానైనా సేకరించడానికి ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### కాళేశ్వరంలో మహాకుంభాభిషేక మహోత్సవం..

# చూసి తరించిన భక్త జనం



**విశ్వంభర, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరాలయంలో గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి త్రివేణి సంగమం.. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 42 ఏండ్ల తర్వాత మహా కుంభాభిషేక మహాక్రతువుకు వేదికయింది. గంగా యమునా సరస్వతి సంఘమైన ప్రయాగరాజ్‌లో మహాకుంభమేళ జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరలో త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతమైంది.ఆదివారం ఉదయం సరిగ్గా 10.42 గంటల సుముహూర్తాన మహా కుంభాభిషేక ఘట్టానికి రుత్వికులు శ్రీకారం చుట్టారు. 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగిన క్రతువులో 3వ రోజు కుంభాభిషేక మహోత్సవ ఘట్టంలో భాగంగా విశేష పూజలు చేశారు. శత చండీ పారాయణం, సహస్రఘటాభిషేకం తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి సహస్ర ఘటాలతో విశేష అభిషేకాన్ని ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతిచే కుంబాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.కాలేశ్వరంలో మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కాలేశ్వరం ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో విశేష పూజలు చేశారు.

### సారీ ప్రమోషన్స్‌తో బిజీ..

## విచారణకు రాలేనన్న రాంగోపాల్ వర్మ..!

విశ్వంభర, అమరావతి : టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సోమవారం గుంటూరులో సీఐడీ విచారణకు హాజరు కాలేనని సీఐడీకి సమాచారమందించాడు. సారీ మూవీ ప్రమోషన్స్‌లో ఉండటం వల్ల కారణంగా విచారణకు హాజరుకాలేనని తెలిపాడు వర్మ. ఈ నెల 28న సారీ విడుదల ఉండటంతో బిజీగా ఉన్న కారణంగా విచారణకు రాలేనని.. 8 వారాల సమయం ఇవ్వాలని కోరాడు.8 వారాల తర్వాత డేట్ ఇస్తే విచారణకు హాజరవుతానని సీఐడీ ఇన్‌స్పెక్టర్ తిరుమల రావు, సీఐడీ చీఫ్ రవి శంకర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారమందించినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఘటనలో వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. మరోవైపు సినిమా పోస్టర్లపై అనకాపల్లి, తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లలో వర్మ మీద కేసులు కూడా నమోదయ్యాయి. ఇప్పటికే ఈ వ్యవహారంలో రాంగోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది.వర్మపై నమోదైన మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. ఇటీవలే ఆర్జీవీకి ప్రకాశం జిల్లా పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 7న విచారణకు రావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. దీనికి ఆర్జీవీ స్పందిస్తూ విచారణకు హాజరవుతానని కూడా చెప్పాడు.

## దేవులపల్లి రమేశ్‌కు ప్రశంసలు



**విశ్వంభర, సిద్దిపేట:** తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా చైతన్య సమితి, ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి (1925-2025) నిర్వహించిన "దాశరథి సాహిత్య సమాలోచన"13, లో భాగంగా దాశరథి జీవితం-సాహిత్యం, మనోవిజ్ఞానిక, విశ్లేషణ అనే అంశంపై డాక్టర్ సి. వీరేందర్ చేసిన ఉపన్యాసంలో పాల్గొన్న, ఎంజేపీ గురుకుల పాఠశాల, తెలుగు అతిధి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్,ను తెలంగాణ సాహిత్య అకాడమీ, కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి, తెలుగు భాషా చైతన్య సమితి, అధ్యక్షులు, పి.బడేసాబ్,డా, ఎడ్ల కల్లేష్, అభినందిస్తూ అంతర్జాలం ద్వారా పంపిన ప్రశంస పత్రాన్నికవి,రచయిత,దేవులపల్లి రమేశ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు, సాహిత్య మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభను చాటాలి



**విశ్వంభర, ఇనుగుర్తి:** క్రీడా పోటీలలో ప్రతిభను చాటి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తేవాలని సూరబోయిన బ్రదర్స్ యాకన్న, కిరణ్ కుమార్ లు ఆకాంక్షించారు. మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన సూరబోయిన బ్రదర్స్ తండ్రి స్వర్గీయ వెంకన్న జ్ఞాపకార్థం క్రికెట్ క్రీడాకారులకు ఏకరూప దుస్తులు ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు యువతలో సమైక్యతకు దారితీస్తాయన్నారు. కార్యక్రమంలో ప్లేయర్స్ నరేష్, అనిల్, రఘు, రాజు, ఉమేష్, విజయ్, సంతోష్, ప్రవీణ్, హరీష్, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గరిగుట్ట పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో లక్ష్మారెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం :** హిందూ మతం, దేవుళ్లు ఏ ఒక్కరి సొత్తు కాదు అందరం మత సామరస్యం పాటించినప్పుడే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ గరిగుట్ట పెద్దమ్మతల్లి జాతర, బోనాల ఉత్సవాల్లో కేఎల్ఆర్ దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కిచ్చెన్నగారు మాట్లాడుతూ కులం, మతాల మధ్య కొన్ని పార్టీలు చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు.సమైఖ్య భావన అందరిలో రావాలని మహేశ్వరం నియోజకవర్గంతోపాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీని గత పాలకుల మాదిరిగా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాకుండా. రోడ్డు, డ్రైనేజీ, విద్య, వైద్య వ్యవస్థలు అభివృద్ధి చేసి ప్రజలకు మేలు చేస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.

## ఆప్ పతనానికి ఇది ఆరంభం.. ప్రశాంత్ భూషణ్



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ పరాజయం పాలైన సంగతి తెలిసిందే. దీనిపై ఆప్ మాజీ నేత, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ స్పందిస్తూ.. పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఓటమికి కేజ్రీవాలే కారణమని ఆరోపించారు. "పారదర్శకం, ప్రజాస్వామ్యం, జవాబుదారితనం కోసం రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా ఉండాల్సిన పార్టీని.. కేజ్రీవాల్ చాలా తొందరగా అవినీతిమయం చేశారు. తన కోసం రూ.45 కోట్లతో 'శీష్ మహల్' నిర్మించుకున్నారు. లగ్జరీ కార్లలో తిరిగారు. ఆయన నిజమైన పాలనా విధానాన్ని మరిచారు. అవినీతి మార్గంలో ప్రభుత్వాన్ని నడిపారు. కానీ, దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వారంతా ఓటమి పాలయ్యారు. ఆప్ పతనానికి ఇది ఆరంభం అవుతుంది" అని వ్యాఖ్యానించారు. "రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో ఒక చిన్న గదిలోనైనా తాను జీవించగలనని కేజ్రీవాల్ చెప్పారు. కానీ, తర్వాత తన కోసం అద్దాల మేడను నిర్మించుకున్నారు. ఆనందం అనేది విలాసవంతమైన భవనంలో జీవించడం వల్ల దొరకదు. అది ప్రజలకు సేవ చేస్తేనే అసలైన సంతోషం కలుగుతుంది" అని పేర్కొన్నారు. కాగా.. ప్రశాంత్ భూషణ్ 2015లో ఆప్ నుంచి బహిష్కరణకు గురైన సంగతి తెలిసిందే.

# ప్రజల కోసం పనిచేయండి

### ఎమ్మెల్యేలతో భేటీలో కేజ్రీవాల్ సూచన



**ఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలతో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమావేశమయ్యారు. దిల్లీలోని ఫిరోజ్‌షా రోడ్‌లోని తన నివాసంలో జరిగిన భేటీలో ప్రజల కోసం పనిచేయాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో ఆతిశీతో పాటు 22మంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భేటీ అనంతరం ఆతిశీ మీడియాతో మాట్లాడారు. బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఆప్ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషిస్తుందన్నారు. ప్రజల కోసం పనిచేస్తూ.. వారి సమస్యల్ని పరిష్కరిస్తామని తెలిపారు. 'ఢిల్లీ మోడల్'కు చుక్కెదురు.. పంజాబ్‌లో వ్యూహం మార్చాల్సిందేనా? ఎన్నికల్లో భాజపా ఇచ్చిన హామీలను అమలు జరిగేలా పనిచేస్తామని ఆతిశీ అన్నారు. మార్చి 8 నాటికి మహిళలకు నెలకు రూ.2500 చెల్లించేలా, 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించేలా, ప్రజలకు ఇతర సౌకర్యాలు సైతం అందేలా చూస్తామన్నారు. గత పదేళ్లలో ఆప్ సర్కార్ అందించిన ఉచిత సేవల్ని నిలిపివేయకుండా ప్రజలకు అండగా నిలబడతామని తెలిపారు. అయితే, ఆప్ శాసనసభాపక్ష నేత ఎవరనేది తదుపరి సమావేశంలో ఎన్నుకుంటామని పేర్కొన్నారు.

# హైదరాబాద్ - మన్నెగూడ రోడ్డు పనులకు మోక్షం!

- ఎట్టకేలకు మొదలైన రహదారి నిర్మాణ పనులు
- ఇంకా పెండింగ్‌లో శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదన



**విశ్వంభర, హైదరాబాద్:** ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్-మన్నెగూడ రహదారి నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. సుమారు 46 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి పనులను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రారంభించింది. ఎన్.హెచ్-163 హైదరాబాద్-మన్నెగూడ సెక్షన్ పనుల అగ్రిమెంట్ జరిగి మూడేండ్లు అవుతున్నా ఎన్జీటీ కేసు కారణంగా ఇంతకాలం పనులు ముందుకుసాగలేదు. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తడంతో ఇటీవలే ఎన్‌హెచ్ఏఐ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించింది. టీఎస్‌పీఏ నుంచి మన్నెగూడ వరకు సుమారు 46 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయనున్న ఈ రహదారికి సంబంధించి 92 శాతం భూసేకరణ పూర్తికాగా, 4-5 కిలోమీటర్ల మేర ఇంకా భూసేకరణ చేయాల్సి ఉంది.ఇదిలా ఉండగా, హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ (ఎన్.హెచ్-765) నిర్మిస్తే హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి సుమారు 45కిలో మీటర్ల మేర ప్రయాణ దూరం తగ్గుతుంది. సుమారు 187 కిలో మీటర్ల పొడవైన ఈ మార్గంలో ఇదివరకే 125కిలో మీటర్ల మేర నాలుగు లేన్ల హైవే నిర్మాణం పూర్తయింది. మిగిలిన 62 కిలోమీటర్లు అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉండడం వల్ల పనులు చేపట్టలేదు. టైగర్ రిజర్వు ఫారెస్ట్ కావడంతో పర్యావరణానికి ఎటువంటి విఘాతం కలుగకుండా ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదించింది. దీని కోసం సుమారు రూ. 7000 కోట్లు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించగా, కేంద్రం నుంచి ఇంత వరకు ఎటువంటి సానుకూల స్పందన రాలేదు.

## తిరుమల లడ్డూ కల్తీ కేసులో నలుగురి అరెస్టు



**విశ్వంభర, హైదరాబాద్ :** తిరుమల లడ్డూ కల్తీ కేసులో సీబీఐ దర్యాప్తు వేగవంతమైంది. ఆదివారం ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం నలుగురిని అరెస్టు చే సింది. వారిలో టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ, పరాగ్ ఫుడ్స్ ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, ఆల్ఫా మిల్క్ ఫుడ్స్ ప్రతినిధులు ఉన్నారు. నిందితులను సోమవారం కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

## సెలవుల్లో కూల్చుడేందీ?

### హైడ్రాను నిలదీసిన హైకోర్టు



**విశ్వంభర, హైదరాబాద్:** ఆదివారం లేదా ఇతర సెలవు దినాల్లో కూల్చివేత చర్యలు చేపట్టిన హైడ్రాపై మరోసారి హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సెలవు దినాల్లో ఎందుకు కూల్చాల్సి వస్తున్నదని నిలదీసింది. కూల్చివేతల్లో ఎందుకంత హడావుడి చేస్తున్నారని మండిపడింది. నోటీసులిచ్చి తగిన వివరణ ఇచ్చేదాకా ఆగకుండా కూల్చాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. నోటీసులు జారీచేసిన వెంటనే సమాధానం ఇవ్వడానికి తగిన గడువు ఇవ్వకుండా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడాలోని నిర్మాణాలను ఆదివారం కూల్చివేతలు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ ఎస్ బాల్‌రెడ్డి అత్యవసరంగా హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, పిటిషన్‌ను జస్టిస్ కే లక్ష్మణ్ ఆదివారం విచారణ చేపట్టారు.పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ శుక్రవారం నోటీసులు జారీచేసి, శనివారమే వివరణ ఇవ్వాలని ఆదేశించారని, ఆదివారమే కూల్చివేత చర్యలు చేపడుతున్నారని వివరించారు. నోటీసులు జారీచేశాక ఆధారాలు సమర్పించి, వివరణ ఇవ్వడానికి గడువు ఇవ్వకుం డా కూల్చివేతలు చేపట్టడంపై మండిపడింది. ఎన్నిసార్లు చెప్పినా హైడ్రా తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. కూల్చివేతలను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి, నోటీసులపై వారంలోగా సమాధానమివ్వాలని పిటిషనర్‌ను ఆదేశించింది.

## ఢిల్లీలో బీజేపీకి సహకారంపై నిజాన్ని రేవంత్ అంగీకరించారు : కేఏ పాల్



**విశ్వంభర, హైదరాబాద్:** ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు ఇండియా కూటమి పార్టీలు ఆప్, కాంగ్రెస్ లు వేర్వేరుగా పోటీ చేయడం కూడా ఓ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించడంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే.ఏ.పాల్ విమర్శలు గుప్పించారు. కేరళలో మలయాళీ దినపత్రిక మాతృభూమి తిరువనంతపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నే షనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల పట్ల ఆయన స్పందించారు. ఇండియా కూటమి పార్టీలు వేర్వేరుగా పోటీ చేయడం పరోక్షంగా బీజేపీ గెలుపుకు దోహదపడిందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలపై స్పందించిన కే.ఏ.పాల్ ఎక్స్ వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. ఢిల్లీలో బీజేపీ గెలుపుకు కాంగ్రెస్ సహకరించిందన్న సత్యాన్ని రేవంత్ రెడ్డి అంగీకరించినట్లయ్యిందని పాల్ విమర్శించారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి, గాంధీ కుటుంబం చేసిన అవినీతికి వారు జైలుకు వెళ్లకుండా ఉండేందుకు బీజేపీ చెప్పినట్లు ఢిల్లీలో ఆ పార్టీ గెలుపుకు సహకరించారని పాల్ ఆరోపించారు.ఓ జాతీయ పార్టీగా, 55ఏండ్లు దేశాన్ని ఏలి ఇప్పుడు మోడీకి, బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు తొత్తులైన కాంగ్రెస్ పార్టీని దేశంలోని అన్ని ఎన్నికల్లో, స్థానిక ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు కాంగ్రెస్ మోసాలను గ్రహించాలని, దేశంలో ప్రజాశాంతి పార్టీ మాత్రమే మోడీని, అన్ని పార్టీలను ఢీ కొనగల సత్తా ఉన్నదని..అందుకే ప్రజ లంతా ప్రజాశాంతి పార్టీలో చేరాలని పాల్ పిలుపునిచ్చారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను, బీజేపీని, బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించి ప్రజాశాంతి పార్టీని గెలిపించాలన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా భారీగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు..!



**విశ్వంభర, హైదరాబాద్:** వేసవి రాకముందే ఎండలు భగభగ మండిపోతున్నాయి. సాధారణంగా వేసవి కాలం ఏప్రిల్ నుంచి మే వరకు ఉంటుది. ఆ సమయంలో ఎండలు దంచికొడతాయి. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండ ప్రభావం పెరగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ ఎండల కారణంగా ఉక్కపోత మరో రెండు రోజులు ఉండనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో రానున్న రెండు రోజులు కూడా రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం వేడి పెరగనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. పగటి ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో అధిక వేడి నెలకొంటుందన్నారు. శనివారం పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-5 డిగ్రీలు ఎక్కువగా రికార్డయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 35 నుంచి 37 డిగ్రీల మధ్య నమోదైనట్లు వాతవారణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 37.7, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 37.6 డిగ్రీల చొప్పున నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## భార్యతో గొడవ పడ్డ భర్త..

### పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నం.. !



**విశ్వంభర, బేగంపేట్:** సికింద్రాబాద్ మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి దారుణం చోటు చేసుకుంది. భార్యతో గొడవ పడి కోపంతో భర్త ఆత్మహత్యాయత్నం చేశాడు. మార్కెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ ప్యాట్నీలోని కామాక్షి సిల్క్స్ షాప్ లోనే భర్త శ్రవణ్ నిప్పు పెట్టుకున్నాడు. భార్య మౌనిక షాప్‌లో పని చేస్తుండగా భార్యతో గొడవ పడి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో శ్రవణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సమాచారం అందుకున్న మార్కెట్ పోలీసులు షాప్ దగ్గరికి చేరుకుని, తీవ్రంగా కాలిన గాయాలతో శ్రవణ్‌ను హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తరలించారు. దుకాణంలో వినియోగదారులు ఉండగానే ఘటన జరగడంతో అందరూ ఒక్కసారిగా పరుగులు తీశారు.ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనాస్థలికి చేరుకున్న మహంకాళి ఏసీపీ సర్దార్ సింగ్, ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో ఒక్కసారిగా దట్టమైన పొగలు కమ్ముకోవడంతో వినియోగదారులు ఉక్కిరి బిక్కిరయ్యారు. అప్పటికే సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది దుకాణంలో చెలరేగిన మంటలను పొగలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. భార్యాభర్తల మధ్య ఎందుకు ఘర్షణ జరిగిందన్న విషయమై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## కాంగ్రెస్ సర్కారువి ఉత్తుత్తి హామీలు

### బీఆర్ఎస్ నేత కార్తిక్‌రెడ్డి



**విశ్వంభర, మైలార్‌దేవ్‌పల్లి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి అన్నారు. ఉత్తుత్తి హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు.దీనిని ప్రజలు తొందరగా అర్థం చేసుకోని కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతున్నారన్నారు. త్వరలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి పని చేయాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా..బీఆర్ఎస్ సిద్ధంగా ఉండి అన్ని సీట్లను కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్‌లో అందరికీ సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈశ్వర్, వై.వెంకటేశ్, రాముయాదవ్, రఘుయాదవ్, వెంకటేశ్, సోమ శ్రీనివాస్, అరుణ్‌ముదిరాజ్, డి.రమేశ్, జి.రాజు, మంచర్ల చిరంజీవి, సురేశ్ ముదిరాజ్, గంజి రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో.. భవనం పైనుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

**విశ్వంభర, చిక్కడపల్లి :** ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ ట్రావెల్ నిర్వహాకుడు ఐదంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం సాయంత్రం చిక్కడపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. చిక్కడపల్లి ఏసీపి రమేష్ కుమార్, సిఐ రాజు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం చిక్కడపల్లిలో నివాసముండే ఎం శ్రీనివాస్ (50) అనే వ్యక్తి కార్లు కిరాయికి ఇస్తూ జీవనం సాగిస్తున్నాడు.అతనికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇటీవలే కుమార్తె పెళ్లి చేశాడు. ఓ కుమారుడు కెనడాలో ఉన్నత చదువు అభ్యసించడానికి వెళ్లాడు. అయితే కూతురు అత్తారింటి నుంచి తిరిగి తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. ఈ విషయంలో గత కొద్ది రోజుల నుంచి కుటుంబంలో గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. కుటుంబ సమస్యలు,ఆర్థిక సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెంది తన ఇంటికి దగ్గరలో ఉన్న పాపయ్య ఎస్టేట్లోనే భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## అలా వీసీల నియామకం రాజ్యాంగ విరుద్ధం

### ప్రొఫెసర్ హరగోపాల్ కీలక వ్యాఖ్యలు



**విశ్వంభర, హైదరాబాద్:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థని, కేంద్రం తన సొంత ఎజెండా అమలుపరచేందుకు కీలుబొమ్మలా ఆడిస్తూ వర్సిటీల ప్రమాణాలను దిగజార్చే నిర్ణయాలు చేస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదమని, యూని వర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 'యూజీసీ 2025 నిబంధనలు - విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిపై దాడి' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కాశీం అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు విరాజ్ దేవాంగ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలో అభివృద్ధి నినాదం పేరుతో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టిందని, ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేలా పాలన సాగిస్తోందని మండిపడ్డారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తూ విద్యా కాషాయికరణకు పూనుకున్నారని ఆరోపించారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ఆచార్యుల నియామకాలు, పదోన్నతి కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణ పేరిట యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) జనవరి 6న ముసాయిదా డ్రాఫ్ట్‌ను విడుదల చేసిందని, విద్యలో కేంద్ర, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ దాని స్ఫూర్తికి విరుద్ధంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు ఉంటూ రాష్ట్రాల హక్కులను, నిర్ణయాధికారాన్ని బలహీన పరుస్తూ మొత్తంగా ఫెడరల్ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు. పూర్తిగా గవర్నర్ చేతిలో వీసీల నియామకాలు రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు.

## కరాటేలో శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లు



**విశ్వంభర, అమీర్ పేట్:** భారత డు-కన్నిన్జుకు సంస్థ ఆధ్వర్యంలో జపాన్ షోటోకాన్ కరాటేలో శిక్షణ పూర్తి చేసుకున్న 16 మంది చిన్నారులు ఆదివారం అమీర్‌పేట్‌లోని గురు గోవింద్ సింగ్ స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందుకున్నారు. వివిధ స్థాయిల్లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న చిన్నారులు కరాటే కోచ్ మురళీధర్ ముదిరాజ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లతో పాటు బెల్టులను అందుకున్నారు.ఈ సందర్భంగా కరాటే కోచ్ మురళీధర్ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్నారుల్లో శారీరిక మానసిక సమతుల్యతకు, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ దోహదం చేస్తాయన్నారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ప్రత్యేక ఆసక్తితో శిక్షణ పొందుతున్న మాస్టర్ గౌరీ శంకర్ ముదిరాజ్, లాస్య లకు (పర్పుల్), స్నేహ అర్జున్ లకు (గ్రీన్), శశాంక్, కరిష్మాలకు బ్రౌన్ బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారుల తల్లిదండ్రులతో పాటు క్రీడ ఔత్సాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి

### కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి తుమ్మల పిలుపు



**విశ్వంభర, ఖమ్మం:** స్థానిక సంస్థల ఎన్నికల వేళ కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కీలక పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా ఎన్నికల్లో ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజామోదం ఉన్న నేతలనే ఈ ఎన్నికల్లో ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీలో క్రమశిక్షణ తప్పినవారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు. తప్పకుండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరి తీరాలని అన్నారు. అన్ని స్థానాల్లో మన అభ్యర్థులు గెలవాలని తెలిపారు.మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల సూచించారు. ముఖ్యంగా ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవాలు సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

### బెంగాల్‌లో అనుమానాస్పద రేడియో సంకేతాలు..

# ఉగ్ర కుట్రకు సంకేతమా?

**కోల్‌కతా:** దేశంలో ఉగ్రదాడులకు కుట్ర జరుగుతున్నట్లు పశ్చిమ బెంగాల్‌లోని అమెచ్యూర్ హామ్ రేడియో సంస్థ అనుమానం వ్యక్తం చేసింది. గత రెండు నెలలుగా (బంగ్లాదేశ్ యాసతో)ఉర్దూ, బెంగాలీ, అరబిక్ కోడ్ భాషల్లో అనుమానాస్పద రేడియో సిగ్నల్లను తమ ఆపరేటర్లు గుర్తించినట్లు పేర్కొంది. కాగా బెంగాల్‌తో సరిహద్దులున్న బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు నెలకొనడం, పాక్‌తో ఆ దేశ అధికారులు సన్నిహితంగా ఉండడం వంటి పరిస్థితుల నేపథ్యంలో ఇది ఆందోళనకర అంశమని అధికారులు పేర్కొన్నారు. మళ్లీ ఇటువంటి వస్తే తమకు తెలియజేయాల్సిందిగా రేడియో ఆపరేటర్లకు సూచించారు. గతేడాది డిసెంబర్‌లో హామ్ రేడియో ఆపరేటర్లు ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసిర్‌హట్, బొంగావ్, దక్షిణ 24 పరగణాస్‌లోని సుందర్‌బన్స్ ప్రాంతాల నుంచి.. ఉర్దూ, అరబిక్‌కు వాడి వివిధ కోడ్‌లలో మాట్లాడుకుంటున్నట్లు హామ్ రేడియో గుర్తించిందని సంస్థ అధికారులు పేర్కొన్నారు. మరికొన్నిసార్లు ఇతర భాషల్లోనూ సిగ్నల్స్ అందుతున్నాయన్నారు. అయితే, తాము తొలుత వీటిని పట్టించుకోలేదని అన్నారు. జనవరిలో జరిగిన గంగాసాగర్ మేళా సమయంలో వినియోగదారులు తమకు అనుమానాస్పద సంకేతాలు వినిపిస్తున్నాయని ఫిర్యాదు చేయడంతో వెంటనే అప్రమత్తమై కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ కోడ్ భాషను డీకోడ్ చేయడానికి కోల్‌కతాలోని ఇంటర్నేషనల్ మానిటరింగ్ స్టేషన్ (రేడియో)కి సమాచారం పంపినట్లు బీఎస్ఎఫ్ అధికారి పేర్కొన్నారు. స్మగ్లర్లు, తీవ్రవాద గ్రూపులు చర్చల కోసం ఇటువంటి సంకేతాలను వినియోగించుకుంటారన్నారు. వీటిని ట్రాక్ చేయడం కష్టమయినప్పటికీ డీకోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 200203లో కూడా ఇదే విధంగా వచ్చిన అనుమానాస్పద సంకేతాలను ట్రాక్ చేసి.. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని గంగాసాగర్ ప్రాంతం నుంచి అక్రమ రేడియో స్టేషన్లను నిర్వహిస్తున్న ఆరుగురు తీవ్రవాదులను అదుపులోకి తీసుకున్నామన్నారు. 2017లో బసిర్‌హట్‌లో మత ఘర్షణలు జరగడానికి ముందు హామ్ రేడియో వినియోగదారులు తమకు అనుమానాస్పద సంకేతాలను వినిపిస్తున్నాయని తెలిపినట్లు పేర్కొన్నారు. హామ్ రేడియో దేశ భద్రత విషయంలో అనేకసార్లు కీలక పాత్ర పోషించిందని అన్నారు.





## 'ఆయన వద్ద చేతల్లేవ్'

### కేజ్రీవాల్‌పై హర్యానా సీఎం విమర్శలు

**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైన ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ తన వైఫల్యాలకు ఇతరులను బాధ్యులను చేస్తుంటారని ఆరోపించారు. తాజాగా విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

''ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు కోరుకున్నారు. తమ అభివృద్ధి కోసం 27 ఏళ్ల తర్వాత కాషాయా పార్టీకి పట్టం కట్టారు. ఢిల్లీ చరిత్రలోనే ఇదో చారిత్రాత్మక తీర్పు. కేజ్రీవాల్ పార్టీ తప్పుడు వాగ్దానాలతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నడిపించింది. యమునా నదిని శుభ్రం చేస్తామన్న మాట నిలబెట్టుకోలేదు. స్వచ్ఛమైన నీటిని అందించలేకపోయారు. ప్రజల అభివృద్ధి కోసం మోడీ సర్కార్ తీసుకొచ్చిన పథకాలను అమలు చేయకుండా అడ్డుకున్నారు'' అంటూ కేజ్రీవాల్‌ను దుయ్యబట్టారు. ''మాటలే కానీ కేజ్రీవాల్ దగ్గర చేతలు లేవు. తన వైఫల్యాలకు ఇతరులను బాధ్యుల్ని చేస్తుంటారు. 2025 నాటికి యమునా నదిని శుభ్రం చేయలేకపోతే.. ఓట్లు అడగనంటూ ఆయన గతంలో చెప్పారు. ఇప్పుడు చేసేది లేక హరియాణా ప్రభుత్వంపై నిందలు మోపారు. విషం కలిపారంటూ ఆరోపణలు చేశారు. ఆయన మోసాన్ని ప్రజలు అర్థం చేసుకుని భాజపాకు అవకాశం కల్పించారు'' అని సైనీ వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా.. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పోటీ చేసిన కేజ్రీవాల్.. బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సింగ్ చేతిలో పరాజయం పాలయ్యారు. ఆప్‌లోని కీలక నేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి ఆతిశీ మాత్రం గెలుపొందారు. ఈ క్రమంలోనే ఢిల్లీ ప్రజల తీర్పుపై స్పందించిన నయాబ్ సింగ్ సైనీ ఆప్ అధినేతపై విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు.

## బంగ్లాదేశ్‌లో ఆపరేషన్ డెవిల్స్ హంట్..!



**ఢాకా:** బంగ్లాదేశ్‌లో యూనస్ సర్కారు తాజాగా ప్రత్యర్థులను వేధించేందుకు సరికొత్త చర్యలు మొదలుపెట్టింది. మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారులపై ఆపరేషన్ డెవిల్స్ హంట్ పేరిట దాడులు మొదలుపెట్టింది. కొన్ని ఆందోళనలపై ఇటీవల స్థానిక గ్యాంగులు దాడులు చేశాయి. ఈ నేపథ్యంలో చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. గత నిరంకుశ పాలకులకు చెందిన గ్యాంగ్‌లు కొన్ని విద్యార్థి బృందాలపై దాడులు చేసినట్లు ఆరోపించింది. ఇంటీరియర్ మినిస్ట్రీ అధిపతి జహంగీర్ ఆలమ్ చౌద్రీ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో విద్యార్థి ఉద్యమం తర్వాత చేపట్టిన ఈ దాడులను అపరేషన్ డెవిల్స్ హంట్‌గా వ్యవహరిస్తున్నారు. దుష్టశక్తులను అంతం చేసేవరకు ఇది కొనసాగుతుందన్నారు. బుధవారం హేక్ హసీనా కుటుంబ భవనాలపై కొందరు దాడులు చేసిన ధ్వంసం చేశారు. ఈ క్రమంలో బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడి చేశారు. ఈ దాడిలో భవనం పూర్తిగా దెబ్బతిని.. మ్యూజియం కూడా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ మంత్రిపై దాడికి ఈ గ్యాంగ్‌లే కారణమని సమాచారం.ఆపరేషన్ డెవిల్స్ హంట్‌ను గాజీపుర్‌లో మొదలు పెట్టి దేశం మొత్తం అమలు చేస్తామని హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజ భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన అదనపు వివరాలను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఆదివారం వెల్లడిస్తాయని తెలిపింది.

## అణుశక్తిని బలోపేతం చేయండి: కిమ్ ఆదేశాలు



**ఉత్తర కొరియా:** అణ్వాయుధాల తయారీని బలోపేతం చేయాలని ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తన అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. కిమ్ ఇలాంటి ఆర్డర్లను గతంలో అనేకసార్లు చేశారు. అయితే, జపాన్ ప్రధాని ఇషిబా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ల మధ్య తాజాగా ద్వైపాక్షిక భేటీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. శనివారం కొరియన్ పీపుల్స్ ఆర్మీ 77వ వ్యవస్థాపక దినోత్సవంలో కిమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ''న్యూక్లియర్ ఫోర్స్ సహా ప్రత్యర్థులను భయపెట్టే అన్ని రకాల ప్లాన్లను బలోపేతం చేయాలి. అత్యాధునిక అణ్వాయుధాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాం'' అని కిమ్ తెలిపారు. ఈ సందర్భంగా రష్యాకు తన మద్దతును పునరుద్ఘాటించారు. మాస్కో ప్రజలు, దళాలు వారి దేశ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశికతను కాపాడుకునేందుకు కృషి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా.. మరికొన్నిసార్లు చూసీచూడనట్లు వ్యవహరించారు. 2019లో వియత్నాంలో జరిగిన భేటీలో అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉ.కొరియా వెనక్కి తగ్గలేదు. దీంతో నాటి చర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది. మరోవైపు.. ఇటీవల దక్షిణ కొరియా, జపాన్‌లతో ప్యాంగ్‌యాంగ్ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గతేడాది వరుసగా క్షిపణి పరీక్షలు చేస్తూ కిమ్ కవ్వింపు చర్యలకు దిగారు.ద.కొరియా, అమెరికా నుంచి తమకు ముప్పు పొంచి ఉందని ప్యాంగ్‌యాంగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది.

## కుమారుడితో కలిసి హోంగార్డు ఆత్మహత్య



**విశ్వంభర, అనకాపల్లి:** ఆరేళ్ల కుమారుడితో కలిసి హోంగార్డు కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన అనకాపల్లి జిల్లా తుమ్మపాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అనకాపల్లి డీఎస్పీ కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న అట్టా ఝాన్సీ.. తన ఆరేళ్ల కుమారుడు దినేశ్ కార్తీక్‌తో కలిసి ఏలేరు కాలువలో దూకారు. భర్త అచ్యుతరావు అలియాస్ విజయ్ వేధిస్తుండటంతో శుక్రవారం కశింకోటలోని ఇంటి నుంచి కుమారుడితో సహా బయటకు వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆదివారం ఏలేరు కాలువలో మృతదేహాలు లభ్యం కావడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. నిందితుడు అచ్యుతరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఎక్కడ ఎన్నికలు జరిగినా.. కాషాయజెండా రెపరెపలు: పురందేశ్వరి



**విశ్వంభర, విశాఖ:** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంపై ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి స్పందించారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా కాషాయజెండా రెపరెపలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడారు. ''27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారంలోకి వచ్చాం. కార్యకర్తల కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. ఏపీలో గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని నిర్లక్ష్యం చేసింది. అప్పుడు అభివృద్ధి అనే పదానికి తావులేకుండా పోయింది. దోచుకోవడంపైనే వైకాపా నేతలు దృష్టి సారించారు'' అని పురందరేశ్వరి విమర్శించారు.

## ఇంకా 10% ఓట్లు సాధిస్తే.. 2026లో బీజేపీదే పశ్చిమ బెంగాల్

### - ధర్మేంద్ర ప్రధాన్

**కోల్‌కతా:** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయోత్సాహంలో ఉన్న బీజేపీ.. వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామంటోంది. 2026 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని భాజపా సీనియర్ నేత, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలుకు సీఎం మమతా బెనర్జీ మోకాలడ్డుతున్నారని.. పైగా రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం ఆయన కోల్‌కతాలో విలేకర్లతో మాట్లాడారు.

''2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ దాదాపు 30 40 శాతం ఓట్లు వచ్చాయి. మరో 10శాతం సాధిస్తే.. మమతా బెనర్జీ సర్కారును సాగనంపవచ్చు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి భాజపాపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. కేజ్రీవాల్ అవినీతి సర్కార్‌ను ప్రజలు తిరస్కరించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో భాజపా 42 స్థానాలకు గాను 18 సీట్లు గెలుచుకొని తన ముద్ర వేసింది. అలాగే, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77 స్థానాలు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో విజయం సాధించింది. 2019 నుంచి భాజపా ఓటింగ్ శాతం 3040శాతంగా ఉంటోంది. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ఇంకా 10శాతం ఓట్లు అవసరం. 2026లో బెంగాల్‌లోనూ గెలుస్తాం'' అని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.



## 'ఓపెన్ బ్లాక్‌మెయిల్'..! కేంద్రంపై స్టాలిన్ తీవ్ర విమర్శలు

**చెన్నై:** బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారుపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఓపెన్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోందని మండిపడ్డారు. జాతీయ విద్యావిధానాన్నితిరస్కరించినందుకు ప్రతీకారంగా రాష్ట్రానికి రావాల్సిన రూ.వేల కోట్ల నిధులను వేరేవాటికి మళ్లించారంటూ 'ఎక్స్' వేదికగా ఆరోపణలు చేశారు.

''తమిళనాడు విషయంలో కేంద్ర ప్రభుత్వ అన్యాయాలకు హద్దుల్లేకుండా పోతోంది. జాతీయ విద్యావిధానాన్ని, త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకించినందుకు బహిరంగ బెదిరింపులకు పాల్పడుతోంది. తమిళనాడు విద్యార్థులకు ఉద్దేశించిన రూ.2152 కోట్లను ఇతర రాష్ట్రాలకు మళ్లించింది. మాపై జులుం ప్రదర్శిస్తోంది. హక్కుల కోసం నిలబడినందుకు విద్యార్థుల



ను శిక్షిస్తోంది. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఒక రాష్ట్రంపై రాజకీయ ప్రతీకారం కోసం విద్యను అడ్డుకునేంత క్రూరంగా వ్యవహరించలేదు. తమిళనాడు, ఇక్కడి ప్రజల విషయంలో ద్వేషం, అన్యాయాలకు ప్రతిరూపంగా బీజేపీ మరోసారి తనను తాను నిరూపించుకుంది'' అని స్టాలిన్ విమర్శలు గుప్పించారు.

**'వారి కష్టాలు కన్నీళ్లు తెప్పించాయి'..**

మహాకుంభమేళాలో సరైన ఏర్పాట్లు చేయకపోవడంతోనే తొక్కిసలాట జరిగిందని సీఎం స్టాలిన్ ఆరోపించారు. 30 మందే మృతి చెందినట్లు ప్రభుత్వం వెల్లడించినా.. ఈ సంఖ్య మరింత ఎక్కువ ఉంటుందని స్థానిక నేతలే చెబుతున్నారన్నారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపుతున్న అమెరికా ఆ క్రమంలో వారికి సంకెళ్లు వేయడాన్ని క్రూరమైన చర్యగా పేర్కొంటూ.. వారి కష్టాలు కన్నీళ్లు తెప్పించాయన్నారు. దీనిపై అమెరికాతో చర్చించాల్సిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం ఆ దేశ చర్యలను సమర్థించే విధంగా వివరణ ఇచ్చారని విమర్శించారు.

## 13న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**విశ్వంభర, తిరుపతి :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 13న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వివరించారు. ఫిబ్రవరి 18 నుంచి 26వ తేదీ వరకు ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 6.30 నుంచి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందని తెలిపారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి



అనుమతిస్తారు.

**ఫిబ్రవరి 12న పౌర్ణమి గరుడ సేవ..**


తిరుమల శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి 12న పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుంచి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల కోసం వాహన సేవను ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేస్తుందని టీటీడీ అధికారులు వివరించారు.

### ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. కలిసి రీల్స్ చేద్దామని

## బాలికను గుడికి తీసుకెళ్లి తాళి కట్టిన యువకుడు

**విశ్వంభర, విశాఖ:** ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేయడం ఆ బాలికకు పిచ్చి.. అదే ఆమెను ఇరకాటంలో పడేసింది. తాను చేసే రీల్స్‌కు ఎప్పటికప్పుడు లైక్ కొడుతున్నాడని మాట్లాడితే మాటలతో మభ్యపెట్టాడు. కలిసి రీల్స్ చేద్దామని గుడికి తీసుకెళ్లి ఏకంగా తాళి కట్టేశాడు. అలా ఒక్కసారి కాదు.. రెండు సార్లు ఆ బాలికను పెళ్లి చేసుకున్నాడు. ఏపీలోని విశాఖలో ఈ ఘటన జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. విశాఖపట్నం శివారు ప్రాంతమైన తాటిచెట్లపాలెం రెడ్డివీధికి చెందిన ఓ 15 ఏళ్ల బాలికకు రీల్స్ అంటే పిచ్చి. రోజూ ఏదో ఓ రీల్స్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేస్తూ ఉంటుంది. ఆ బాలిక ఇంటికి సమీపంలోనే ఉండే భార్గవ్ అనే యువకుడు ఆమె రీల్స్ చూసి ఇష్టం పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే ఆ బాలిక రీల్స్ చూసి లైక్ కొట్టేవాడు. అలా బాలికతో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకున్నాడు.ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. కాస్త మాటల వరకు వెళ్లేసరికి బాలిక ఫోన్ నంబర్‌ను భార్గవ్ అడిగి తీసుకున్నాడు. ఆ తర్వాత తనకు కూడా రీల్స్ చేయాలని ఉందని.. దానికి సహకరించాలని బాలికను అడిగాడు. అందుకు ఆమె నో చెప్పడంతో చనిపోతానని కూడా





బెదిరించాడు. దీంతో సదరు బాలిక అతనితో రీల్స్ చేయడానికి ఒప్పుకుంది. ఈ క్రమంలోనే ఇటీవల కైలాసపురం కొండ మీద ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కలుసుకున్నారు. ఆ తర్వాత జనవరి 9వ తేదీన కూడా మళ్లీ అదే ప్రాంతంలో కలుసుకున్నారు. ఆ సమయంలో బలవంతంగా బాలికకు భార్గవ్ తాళి కట్టాడు.కొద్దిరోజులు గడిచిన తర్వాత మళ్లీ సదరు బాలికను భార్గవ్ సింహాచలం తీసుకెళ్లాడు. అక్కడ మరోసారి తాళి కట్టి వివాహం చేసుకున్నాడు. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న విశాఖ ఫోర్త్ టౌన్ పోలీసులు బాల్య వివాహ నిరోధక చట్టం, ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. శనివారం నాడు భార్గవ్‌ను అరెస్టు చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

## అమాయక ప్రజలు చనిపోవడం పుతిన్ ఆపాలనుకుంటున్నారు: ట్రంప్

**వాషింగ్టన్:** యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఆయన ఇటీవల రష్యా అధ్యక్షుడితో ఫోన్‌కాల్‌లో మాట్లాడారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో న్యూయార్క్ పోస్టు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ వివరాలు వెల్లడించారు. ''ప్రజలు చనిపోవడం ఆపాలని ఆయన అనుకొంటున్నారు. మరణించిన వారంతా యువత, మంచివాళ్లు. వారు మీ పిల్లల్లాంటి వారే. అకారణంగా లక్షల మంది చనిపోయారు'' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఒక వేళ తాను 2022 నాటికి శ్వేత సౌధంలో ఉండి ఉంటే.. ఈ యుద్ధం ఎప్పటికీ జరిగేది కాదన్నారు. అంతేకాదు గతంలో తనకు రష్యా అధినేతతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తు చేశారు. ''నాకు పుతిన్‌తో సత్సంబంధాలున్నాయి. దేశానికే బైడెన్ ఓ అవమానం'' అని వ్యాఖ్యానించారు.

ఇక ఇరాన్ విషయాన్ని ట్రంప్ ప్రస్తావిస్తూ.. తాను



సైనిక చర్యల కంటే చర్చలకే అధిక ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. ఇరాన్‌తో నాన్ న్యూక్లియర్ ఒప్పందం చేసుకోవాలని అనుకొంటున్నట్లు వెల్లడించారు. బాంబు దాడుల కంటే దీనిని తాను ఇష్టపడతానని చెప్పారు.ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ట్రంప్ ప్రతిపాదించారు. కీవ్ ఆధీనంలో అరుదైన ఖనిజాలను దీని కింద అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. వచ్చేవారం మ్యూనిచ్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీతో భేటీ కానున్నారు.



# శతక్కొట్టిన రోహిత్..

## ఇంగ్లాండ్‌తో రెండో వన్డేలో భారత్ ఘన విజయం

కటక్ వన్డేలో భారత్ ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్‌ను చిత్తుగా ఓడించింది టీమిండియా. వన్డేల్లో భారత్‌కు వరుసగా ఇది ఏడో విజయం. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 2-0తో భారత్ కైవసం చేసుకుంది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 305 పరుగుల లక్ష్యాన్ని భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది.



**కటక్:** ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ ఒక మ్యాచ్ మిగిలుండగానే 2-0తో కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లిష్ జట్టు 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌటైంది. ఈ భారీ లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 44.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (119బీ 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సులు) చాలాకాలం తర్వాత సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చాడు. అతనికి వన్డేల్లో ఇది 32వ శతకం. భారీ అంచనాలతో బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ (5) నిరాశపర్చాడు. శుభ్‌మన్ గిల్ (60బీ 52 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) వరుసగా రెండో హాఫ్ సెంచరీ చేశాడు. శ్రేయస్ అయ్యర్ (44బీ 47 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), అక్షర్ పటేల్ (41లిబీ 43 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. కేఎల్ రాహుల్ (10), హార్దిక్ పాండ్య (10), రవీంద్ర జడేజా (11లి) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమీ ఒవర్టన్ 2, ఆదిల్ రషీద్, లివింగ్‌స్టన్, అట్కిన్సన్ తలో వికెట్ పడగొట్టారు. సిరీస్‌లో నామమాత్రపు మూడో వన్డే బుధవారం (ఫిబ్రవరి 12) అహ్మదాబాద్‌లో జరగనుంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో ఓపెనర్ బెన్ డకెట్ (65బీ 56 బంతుల్లో 10 ఫోర్లు), జో రూట్ (69బీ 72 బంతుల్లో 4 ఫోర్లు) అర్ధ శతకాలతో మెరిశారు. హ్యారీ బ్రూక్ (31బీ 52 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), జోస్ బట్లర్ (34బీ 35 బంతుల్లో 2 ఫోర్లు), ఫిల్ సాల్ట్ (26: 29 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్) ఫర్వాలేదనిపించారు. చివర్లో లివింగ్‌స్టన్ (41బీ 32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడటంతో ఇంగ్లాండ్ స్కోరు 300 దాటింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా (3/35) అద్భుతమైన స్పెల్ వేశాడు. షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్య, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీశారు.

## డబ్ల్యూపీఎల్ 2025.. యూపీ వారియర్స్ కెప్టెన్‌గా దీప్తి శర్మ




**ముంబయి:** ఫిబ్రవరి 14 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. యూపీ వారియర్స్ జట్టు సారథిగా భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మను నియమిస్తూ ఫ్రాంచైజీ నిర్ణయం తీసుకుంది. అలీసా హీలీ గాయపడటంతో ఆమె స్థానంలో నాయకత్వ బాధ్యతలను దీప్తి శర్మకు దక్కాయి. గతేడాది జట్టుకు వైస్ కెప్టె న్‌గా ఉన్న దీప్తికి ఇప్పుడు పూర్తిస్థాయి బాధ్యతలు దక్కాయి. అలీసా కుడి పాదానికి గాయం కావడంతో లీగ్ నుంచి వైదొలుగుతున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. దీంతో బ్యాటింగ్ లైనప్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. నాయకత్వపరంగా దీప్తి శర్మ మంచి ప్రత్యామ్నాయంగా మేనేజ్‌మెంట్ భావించింది. మూడో భారత ప్లేయర్..యూపీ వారియర్స్ జట్టుకు కెప్టెన్‌గా వచ్చిన దీప్తి శర్మ ఓ జాబితాలో చోటు దక్కించుకుంది. డబ్ల్యూపీఎల్‌లో ఓ జట్టుకు సారథిగా బాధ్యతలు చేపట్టబోయే మూడో భారత క్రికెటర్‌గా నిలిచింది. స్మృతి మంధాన (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), హర్మన్ ప్రీత్ కౌర్ (ముంబయి ఇండియన్స్) ఇప్పటికే కెప్టెన్లుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది డబ్ల్యూపీఎల్‌లో యూపీ వారియర్స్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ దీప్తి శర్మ కావడం గమనార్హం. ఓవరాల్‌గా ఐదో బ్యాటర్. మొత్తం 295 పరుగులు చేసింది. బౌలింగ్‌లోనూ 10 వికెట్లు తీసింది.

## శుభ్‌మన్ గిల్‌పై రవిశాస్త్రికి అదే ఫస్ట్ ఇంప్రెషన్: సంజయ్ బంగర్



"గిల్‌కు సంబంధించి ఫస్ట్ గ్లింప్స్ ఇప్పటికీ నాకు గుర్తుంది. జట్టు కోసం నెట్ సెషన్‌లో అతడు పాల్గొన్నాడు. జాతీయ జట్టులో ఆడాలంటే తప్పనిసరిగా దానిలో సాధన చేసి అక్కడి నుంచి ఆమోదం లభిస్తేనే అవకాశం దొరుకుతుంది. ఆ సమయంలో త్రోడౌన్ స్పెషలిస్ట్‌లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వారు చాలా వేగంగా బంతులేస్తారు. అయితే, గిల్ మాత్రం తనకు జరిగిన స్క్రీనింగ్ టెస్టులో ప్రధాన కోచ్ రవిశాస్త్రిని ఆకట్టుకున్నాడు. 'అంతర్జాతీయ క్రికెట్‌కు ఓ ప్లేయర్ సిద్ధంగా ఉన్నాడు. అతడి అరంగేట్రం ఖాయం' అని నాతో అన్నాడు. గిల్ సాధించిన తొలి ఇంపాక్ట్ అదే"

**ముంబయి:** భారత యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ఇప్పుడు జట్టుకు వైస్ కెప్టెన్. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో అర్ధ శతకంతో రాణించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ కీలకంగా మారతాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఐదేళ్ల కిందట (2019లో) అరంగేట్రం చేసిన శుభ్‌మన్ గిల్ తొలి రెండు వన్డేల్లో పెద్దగా ప్రభావం చూపించలేదు. సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. అయితే, ఆ తర్వాత అతడు పుంజుకొన్న తీరు అద్భుతం. ఈ క్రమంలో అతడు తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికైనప్పుడు ప్రధాన కోచ్‌గా రవిశాస్త్రి ఉన్నాడు. నాడు సంజయ్ బంగర్ బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో గిల్ ఎంట్రీపై బంగర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అని సంజయ్ బంగర్ వెల్లడించాడు. సిరీస్‌పై గురి.. వన్డేల్లో మరో 85 పరుగులు చేస్తే అరుదైన ఘనతను గిల్ తన ఖాతాలో వేసుకోనున్నాడు. ప్రస్తుతం 48 మ్యాచుల్లో 2,415 పరుగులతో ఉన్న గిల్.. అత్యంత వేగంగా 2,500 మార్క్‌ను అందుకొన్న క్రికెటర్‌గా మారే అవకాశం ఉంది. అలా చేయాలంటే ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో 85 పరుగులు రాబట్టాలి. అప్పుడు 50 మ్యాచుల్లోపే 2500 పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ హషీమ్ ఆమ్లా 53 మ్యాచుల్లో ఈ మార్క్‌ను అందుకొన్నాడు.

## భారత్‌కు షాక్.. ఆ టోర్నీ నుంచి తప్పుకున్న సింధు



**ముంబయి:** బ్యాడ్మింటన్ ఆసియా మిక్స్‌డ్ చాంపియన్‌షిప్‌కు ముందు భారత్‌కు గట్టి షాక్ తగిలింది. స్టార్ షట్లర్ పీవీ సింధు గాయం కార ణంగా ఈ టోర్నీ నుంచి తప్పు కుంది. ఇటీవల ఈ టోర్నీకి 14 మందితో కూడిన భారత బృందాన్ని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఎంపికైన ప్లేయర్లు గువహతిలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీలో శిక్షణ పొందుతున్నారు. ట్రైనింగ్‌లో సింధు తొడకండరాల గాయానికి గురైంది. స్కానింగ్‌లో కోలుకోవ డానికి ఊహించి నదాని కంటే ఎక్కువ సమయం పడుతుందని తేలింది. దీంతో టోర్నీ నుంచి తప్పు కోవాల్సి వచ్చిందని సింధు ఆది వారం ట్విట్టర్ వేదికగా వెల్లడిం చింది. ఆమె స్థానాన్ని భర్తీ చేయాల్సి ఉంది. చైనాలో మంగ ళవారం నుంచి టోర్నీ ప్రారంభం కానుంది. ఈ నెల 12న తొలి మ్యాచ్ లో మకావుతో భారత్ తలపడనుంది. 2023లో జరిగిన చివరి ఎడిషన్‌లో భారత్ కాంస్యం నెగ్గింది. ఈసారి స్వర్ణమే లక్ష్యంగా పెట్టుకున్న జట్టుకు సింధు దూరమవడం భారీ ఎదురుదెబ్బే.

## రచిన్‌కు గాయం.. గడాఫీ స్టేడియం ఆధునికీకరణపై కొత్త చర్చ!



**గడాఫీ:** న్యూజిలాండ్ యువ బ్యాటర్ రచిన్ రవీంద్రకు గాయమైన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ లో బంతి నేరుగా రచిన్ నుదుటికి తాకింది. బౌండరీ లైన్ వద్ద క్యాచ్ కోసం ప్రయత్నించిన అతడు బంతి గమనాన్ని సరిగ్గా అంచనా వేయలేకపో యాడు. ఫ్లడ్‌లైట్ల వెలుతురే దానికి కార ణంగా తెలుస్తోంది. ఈ మ్యాచ్ లాహో ర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆధునికీకరించి రెండు రోజుల కిందటే ఈ మైదానాన్ని పునఃప్రారంభించారు. ఇంతలోనే ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఐసీసీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులపై సోషల్ మీడి యా వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. నాసిరకమైన ఫ్లడ్‌లైట్లను వాడటంతోనే ఇలా జరిగిందని ఆరోపణలు రావడం గమ నార్హం. దీంతో ఓ యువ క్రికెటర్ ఐసీసీ ట్రోఫీలో ఆడే అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇప్పుడు ఐసీసీ కూడా దీనిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. మిగతా స్టేడియాల్లో ఏర్పాటపైనా జాగ్రత్తలు తీసుకోవాలనే సూచనలు వస్తున్నాయి. "అసలు ఎలా ఐసీసీ ఆమోదం తెలిపిందో అర్థం కావడం లేదు. పాకిస్థాన్ మైదానాల్లో అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఎందుకు అనుమతిస్తున్నారు ఆటగాళ్ల భద్రతకు ఐసీసీ కట్టుబడి ఉండాలి. పాకిస్థాన్ సరైన సదుపాయాలను కల్పించలేకపోతే ఛాంపియన్స్ ట్రోఫీని దుబాయ్‌కు మార్చేయండి. రచిన్ త్వరగా కోలుకోవాలని ఆశిద్దాం" అని ఓ అభిమాని పోస్టు పెట్టాడు. "పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికైనా మైదానంలోని లైట్ల పరిస్థితిని మెరుగుపర్చాలి. చెత్త లైటింగ్ కారణం గానే రచిన్ సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. దీంతో కంటికి దగ్గరగా నుదుటిపై బంతి బలంగా తాకింది. ఐసీసీ నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలనే తొందరలో నాసిరకంగా చేసినట్లు అనిపిస్తోంది" అని మరొకరు కామెంట్ చేశారు. "పాకిస్థాన్ జట్టులోని ప్లేయర్ల కంటే రచిన్ చాలా మంచి ఫీల్డర్. అలాంటి క్రికెటర్ కూడా బంతిని అంచనా వేయలేకపోయాడు. దానికి కారణం ముమ్మాటికీ లైటింగ్ వ్యవస్థే. గడాఫీ స్టేడియంలో నాసిరకమైన ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేసినట్లుంది" అని ఓ అభిమాని తీవ్ర స్థాయిలో విమర్శించాడు.

## క్రిస్ గేల్ రికార్డు బద్దలు కొట్టిన హిట్‌మ్యాన్






**కటక్:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీ చేశారు. 76 బంతుల్లో 7 సిక్స్‌లు, 9 ఫోర్లతో సెంచరీ చేశారు. రోహిత్‌కు వన్డేల్లో ఇది 32వ సెంచరీ కాగా, దాదాపు 16 నెలల తర్వాత చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. వన్డేల్లో రోహిత్ శర్మకి రెండో ఫాస్టెస్ట్ సెంచరీ కావడం గమనార్హం. 2023 లో ఆఫ్ఘనిస్తాన్‌పై 63 బంతుల్లో సెంచరీ చేసిన రోహిత్ శర్మ.. ప్రస్తుతం ఇంగ్లండ్‌పై 76 బంతుల్లో బాదారు. అంతేకాదు.. వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాధిన రెండో ఆటగాడిగా రోహిత్ నిలిచారు. వన్డేల్లో 336 సిక్స్‌లు కొట్టిన రోహిత్ శర్మ.. క్రిస్ గేల్(331)ను దాటి రెండో స్థానానికి చేరుకున్నారు. 351 సిక్స్‌లతో పాకిస్తాన్ ఆటగాడు షాహిద్ అఫ్రిది మొదటి స్థానంలో ఉన్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో మొదటినుంచి రోహిత్ శర్మ నిలకడగా ఆడా డు. టీమిండియా వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024 -2025 టోర్నమెంట్ నుంచి ఇప్పటివరకు రోహిత్ శర్మ గొప్పగా ఆడటమే కాదు.. పర్వాలేదు అనిపించిన మ్యాచ్ కూడా లేదు. దీంతో అన్ని వర్గాల నుంచి విమర్శలు వచ్చాయి. ఒకానొక దశలో రిటైర్మెంట్ తీసుకుంటే బెటర్ అని కూడా కొన్ని కథనాలు వచ్చాయి. వాట న్నింటికీ ఆదివారం చేసిన సెంచరీతో రోహిత్ సమాధానం చెప్పారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# కుంభమేళా కిటకిట..

## 200-300కి.మీ మేర ట్రాఫిక్ జామ్‌లు..!

### ఒక్కరోజే కోటిన్నర భక్తులు..

కర్ణాటక, ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, రాజస్థాన్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు కుంభమేళాకు తరలి వెళ్తున్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల వరకే సుమారు కోటి 41లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు అంచనా. దీంతో ఇప్పటివరకు మొత్తంగా 42కోట్ల మందికి పైగా ప్రయాగ్‌రాజ్‌ను దర్శించినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.



**ప్రయాగ్‌రాజ్:** మహా కుంభమేళాలో పాల్గొనేందుకు కోట్లాది మంది భక్తులు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. ఈ ఆధ్యాత్మిక సంబరం ప్రారంభమై 28రోజులు గడుస్తున్నా.. రద్దీ మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో కిక్కిరిపోతున్నాయి. మొత్తంగా దాదాపు 200-300 కి.మీ మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లే కనిపిస్తున్నాయి. గంటలపాటు యాత్రికులు వాహనాల్లోనే ఉండిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రద్దీని నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు మధ్యప్రదేశ్‌లోనే వేలాది వాహనాలను నిలిపివేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ అధికారుల నుంచి అనుమతి వస్తేనే వాటిని ముందుకు అనుమతిస్తున్నట్లు సమాచారం.

### గంటల పాటు ట్రాఫిక్‌లోనే..

కుంభమేళాకు వెళ్లే వాహనాలతో ప్రయాగ్‌రాజ్ దారులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ప్రయాగ్‌రాజ్-కాన్పుర్, ప్రయాగ్‌రాజ్-లఖ్‌నవూ-ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్-వారణాసి-మిర్జాపుర్, ప్రయాగ్‌రాజ్-రేవా వెళ్లే జాతీయ రహదారుల్లో మూడు రోజులుగా విపరీతమైన రద్దీ కొనసాగుతోంది. 48 గంటలుగా ట్రాఫిక్‌లోనే చిక్కుకున్నట్లు అనేక మంది ప్రయాణికులు పేర్కొంటున్నారు. 50 కి.మీ మేర దూరానికే 10 నుంచి 12గంటల సమయం పడుతుందని వాపోతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న వాహనాల రద్దీ దృష్ట్యా.. ఆదివారం నాడు మధ్యప్రదేశ్ పరిధిలోని అనేక జిల్లాల్లో ట్రాఫిక్‌ను ఎక్కడికక్కడే నిలిపివేశారు. రాష్ట్రంలోని కటనీ, మైహర్, రివా జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం వరకు ట్రాఫిక్‌ను ఎక్కడికక్కడే నిలిపివేస్తున్నామని, సురక్షిత ప్రాంతాలు చూసుకోవాలని కటనీ జిల్లా పోలీసులు ప్రకటించారు. రేవా-ప్రయాగ్‌రాజ్ రహదారిలో వాహనాలు ముందుకు వెళ్లే ప్రసక్తి లేదని పోలీసులు పేర్కొన్నారు. చాక్‌ఘాట్ తర్వాత విపరీతంగా రద్దీ ఉందని, దాంతో వాహనాలు నిలిపివేశామని జిల్లా కలెక్టర్ ప్రతిభాపాల్ వెల్లడించారు. వారికోసం తాత్కాలిక వసతి,నీరు, ఆహారంఅందించే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఏడు నగరాల్లో డే కేర్ కీమోథెరపీ సెంటర్లు

# ఏక్‌నాథ్ శిండే వెల్లడి



**థానే:** క్యాన్సర్ రోగులకు చికిత్స కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఏడు నగరాల్లో డే కేర్ కీమోథెరఫీ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిండే వెల్లడించారు. క్యాన్స్ రోగులకు వైద్య సదు పాయాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వీటిని థానే, షోలాపుర్, అహల్యనగర్, ఛత్రపతి శంభాజీనగర్, నాందేడ్, వార్ధాలలో ఇవి అందుబాటులోకి వస్తాయన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు సేవలందించేందుకు ఎనిమిది మొబైల్ వ్యాన్‌లు, 102 అంబులెన్సులు, ఏడు అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు అంబులెన్సులు, రెండు సిటీ (కంప్యూటెడ్ టోమోగ్రఫీ) యంత్రాలు, 80 డిజిటల్ ఎక్స్‌రే యంత్రాలను సమకూరుస్తామని తెలిపారు. బీపీ, మధుమేహం, హిమోగ్లోబిన్ మొదలైన పరీక్షలను కవర్ చేసే ఈ కొత్త ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది మహిళలు సమగ్ర ఆరోగ్య తనిఖీలు పొందుతారన్నారు. మరోవైపు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సరైన వైద్యసాయం అందేలా మొబైల్ హెల్త్ చెకప్ యూనిట్లు పనిచేస్తాయన్నారు. ముఖ్యమంత్రి వైద్య సహాయ సెల్ ద్వారా 51వేల మంది రోగులకు రూ.460 కోట్ల ఆర్థిక సాయం అందించామని.. అదే తరహాలో ఉప ముఖ్యమంత్రి వైద్య సహాయ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదనంగా, గడ్చిరోలి, చంద్రాపుర్, సింధూ దుర్గ్, పుణె, రత్నగిరి, రాయగఢ్ జిల్లాలకు ఏడు అధునాతన లైఫ్ సపోర్టు (ALS) అంబులెన్సుల్ని మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

## ‘తండేల్’పై ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు రివ్యూ






**హైదరాబాద్:** నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన ‘తండేల్’ చిత్రాన్ని వీక్షించారు ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు. సినిమాపై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ తాజాగా ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అది తనకెంతో నచ్చిందని అన్నారు. ఎంతోకాలం తర్వాత మనసుని హత్తుకునే మంచి ప్రేమకథా చిత్రాన్ని తాను వీక్షించానన్నారు. ‘‘చాలా రోజులకు తండేల్ వంటి అద్భుతమైన ప్రేమకథ చూశాను. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీ పడి నటించారు. చందూ మొండేటి తీసుకున్న కథ.. దాని నేపథ్యం సాహసోపేతమే. షాట్ మేకింగ్‌పై దర్శకుడి శ్రద్ధ బాగుంది. ఈ చిత్రంతో విజయాన్ని అందుకున్న గీతా ఆర్ట్స్‌కు అభినందనలు. ఒక్క మాటలో ఇది ఒక దర్శకుడి సినిమా..!’’ అని రాసుకొచ్చారు.
సీనియర్ దర్శకుడి నుంచి ప్రశంసలు రావడంపై నాగచైతన్య ఆనందం వ్యక్తం చేశారు. ‘‘థాంక్యూ సో మచ్ సర్. మీ మాటలు నాకెంతో విలువైనవి. మీకు మా సినిమా నచ్చినందుకు సంతోషం’’ అని రిప్లై ఇచ్చారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ‘తండేల్’ రూపొందింది. శ్రీకాకుళం జిల్లా డి. మత్స్యలేశం గ్రామానికి చెందిన పలువురు వేటకు వెళ్లగా.. పాకిస్థాన్ కోస్ట్ గార్డుకు చిక్కి రెండేళ్లు జైలు శిక్ష అనుభవించిన ఘటన ఆధారంగా దీనిని సిద్ధం చేశారు. ఎన్నో అంచనాల మధ్య శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తండేల్ రాజుగా నాగచైతన్య, సత్యగా సాయిపల్లవి నటనతో ప్రేక్షకుల మది దోచారు. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాల్లో చైతన్య తన యాక్టింగ్‌తో ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేశారు. ఆయా సన్నివేశాలు చూసి ప్రేక్షకులు కన్నీరు పెట్టుకుంటున్న పలు వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం తొలి రోజు రూ.21 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు నిర్మాణసంస్థ తెలిపింది. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి స్వరాలు అందించారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ దీనిని నిర్మించిన విషయం తెలిసిందే.

## ఈ అనుభూతి మాటల్లో చెప్పలేనంటున్న రజినీకాంత్..



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ఈ స్టార్ యాక్టర్ ఇంతకీ ఎక్కడికి వెళ్లారో తెలుసా..? జార్ఖండ్ రాజధాని రాంఛీలోని ప్రముఖ యోగా సెంటర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఓ వీడియో విడుదల చేశారు తలైవా. నమస్కారం.. నేను రాంఛీ నుంచి వైఎస్ఎస్ యోగా సెంటర్ నుంచి మాట్లాడుతున్నా. నేను ఇక్కడికి వచ్చాను. రాంఛీకి రావడం ఇది మూడోసారి. ఈ సారి మరింత ఎక్కువ సమయం కేటాయించే అవకాశం వచ్చింది. రెండు రోజులు గడిచిపోయాయి. ఈ సారి నాకు ప్రత్యేకించి గురూజీ రూంలో మెడిటేషన్ చేసే అవకాశం లభించింది. ఇక్కడికి వచ్చిన అనుభూతి ఎలా ఉందో మాటల్లో చెప్పలేను. అలాంటి వైబ్రేషన్, అనుభూతి పొందాను. గత 21 ఏండ్ల నుంచి క్రియను చేస్తున్నాను. ఈ క్రియ ఎలాంటి ప్రభావం చూపిస్తుందో మీకు వివరిస్తా. నేను చెప్పేదేంటంటే మీరిది తరచూ తప్పక చేయాల్సి ఉంటుంది. తరచూ మీరు ఇది పాటిస్తే ఆ తర్వాత పొందే శక్తి ఏంటో మీరు చూస్తారంటూ సుదీర్ఘ సందేశాన్ని అభిమానులు, ఫాలోవర్లు, శ్రేయోభిలాషులతో షేర్ చేసుకున్నాడు. ఏడు పదుల వయస్సులోనూ ఓ వైపు అభిమానుల కోసం సినిమాల్లో నటిస్తూనే.. మరోవైపు వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళ్తున్నారని తెలిసిందే. తన దైనందిన జీవితంలో యోగాకు ఎంత ప్రాముఖ్యతనిస్తారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సినిమాల షూటింగ్స్ నుంచి బ్రేక్ తీసుకుని యోగా బాట పట్టారు తలైవా.

## ‘ఛావా’.. వీఎఫ్ఎక్స్ వాడనని దర్శకుడు ముందే చెప్పారు: విక్కీ కౌశల్



**ముంబయి:** విక్కీ కౌశల్ , రష్మిక ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం ‘ఛావా’. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకుడు. ఫిబ్రవరి 14న ఇది విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విక్కీ కౌశల్.. సినిమాలో తన పాత్ర గురించి మాట్లాడారు. ఇప్పటివరకూ వర్క్ చేసిన చిత్రాలతో పోలిస్తే ఇందులో నటించడం ఎంతో కష్టంగా అనిపించిందని అన్నారు.
‘‘నేను ఇప్పటివరకూ నటించిన చిత్రాల్లో ‘ఛావా’ ఎంతో క్లిష్టంగా అనిపించింది. కండలు తిరిగిన దేహం కోసం కఠోర వర్కౌట్లు చేశా. సుమారు 7 నెలలు కష్టపడ్డాక అనుకున్న లుక్ సాధించా. గుర్రపు స్వారీ, కత్తి సాము, యాక్టింగ్, ఫైటింగ్.. ఇలా అన్ని విషయాల్లో తాను సంతృప్తి చెందేవరకూ ఈ సినిమా షూట్ మొదలు పెట్టనని దర్శకుడు లక్ష్మణ్ ముందే స్పష్టంగా చెప్పేశారు. ‘‘నాకు ప్రేక్షకులను మోసం చేయడం ఇష్టం లేదు. వీఎఫ్ఎక్స్ వాడటం నచ్చదు’’ అని నాతో అన్నారు. పాత్రకు అనుగుణంగా జుత్తు, గడ్డం పెంచుకున్నా. కొన్ని కీలక సన్నివేశాల్లో సుమారు 2000 మంది జూనియర్ ఆర్టిస్టులు నటించారు. దేశంలోనే పేరు పొందిన 500 మంది స్టంట్‌మాస్టర్స్ దీని కోసం వర్క్ చేశారు. ఔరంగజేబు పాత్రలో అక్షయ్ ఖన్నా యాక్ట్ చేశారు. యాక్టింగ్‌తో ఆయన పాత్రకు ప్రాణం పోశారు’’ అని విక్కీ కౌశల్ చెప్పారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే ‘ఛావా’. శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ మహారాజ్ పాలన, ఆయన ఏవిధంగా మరణించారు అనే అంశాలతో ఈ సినిమా చిత్రీకరించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఉత్తరాదిలో విశేష ఆదరణ సొంతం చేసుకున్నాయి.

## జిమ్‌లో మెగా బ్రదర్స్..

### ఒకేచోట రామ్ చరణ్, వరుణ్, సాయి తేజ్

సినిమాల విషయానికి వస్తే.. గేమ్ ఛేంజర్‌తో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన రామ్ చరణ్ ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. ఆర్‌సీ16 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా రాబోతుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.



ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.వరుణ్ తేజ్ విషయానికి వస్తే.. ఇటీవల మట్కా అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి మరో డిజాస్టార్‌ను అందుకున్నాడు. ఈ మధ్య వరుణ్ తేజ్ సినిమాలు చూస్తుంటే ఫ్లాఫ్‌లే లక్ష్యంగా సినిమాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక యాక్షన్, లవ్, పీరియాడిక్ జానర్‌లతో డిజాస్టార్‌లను అందుకున్న వరుణ్ తనకు అచ్చోచ్చిన కామెడీ జానర్‌ను మళ్లీ నమ్ముకున్నాడు. వెంకట్రాది ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా సినిమాలతో హిట్లు అందుకున్న దర్శకుడు మేర్లపాక గాంధీతో వరుణ్ ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించి వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.సాయి ధరమ్ విషయానికి వస్తే.. ప్రస్తుతం సంబరాల ఏటి గట్టు అనే యాక్షన్ ఎంటర్‌టైన్‌లో నటించబోతున్నాడు. రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి హనుమాన్ సినిమా నిర్మాత నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నాడు.

## మీకెప్పటికీ నా హృదయంలో ప్రత్యేకస్థానం: రష్మిక



‘పుష్ప 2 ది రూల్’ చిత్రబృందాన్ని ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టారు నటి రష్మిక . చిత్ర బృందానికి ధన్యవాదాలు చెప్పారు. శనివారం సాయంత్రం జరిగిన ‘థాంక్యూ మీట్’లో పాల్గొనకపోవడంతోనే తాను ఈ విధంగా సోషల్‌మీడియా వేదికగా చిత్రబృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.
“నిన్న జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లిగా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విభాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ” అని ఆమె పేర్కొన్నారు.
అల్లు అర్జున్ - సుకుమార్ కలయికలో ‘పుష్ప: ది రైజ్’కు కొనసాగింపుగా రూపొందిన పాన్ ఇండియా చిత్రమే ‘పుష్ప: 2 ది రూల్’. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. “ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం” అని చెప్పారు. మైత్రీ సీఈవో చెర్రీ సలహాతోనే ‘పుష్ప’ను రెండు భాగాలుగా చేశాం అని సుకుమార్ అన్నారు.

## సునీల్‌కు వంట చేసిన పాకిస్థానీయులు



**హైదరాబాద్:** ‘పుష్ప’ చిత్రం తర్వాత తనకెంతో గుర్తింపు వచ్చిందన్నారు నటుడు సునీల్ . పాకిస్థానీయులు కూడా తనని అభిమానిస్తున్నారని ‘పుష్ప 2 థాంక్స్ మీట్’ లో ఆయన తెలిపారు. ఈ మేరకు ఇటీవల స్పెయిన్‌లో తనకు ఎదురైన ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు.
‘‘పుష్ప వైబ్రేషన్స్ కొనసాగుతూనే ఉంటాయని పార్ట్ 1 సమయంలోనే చెప్పా. అదే నిజమైంది. షూట్ కోసం ఇటీవల స్పెయిన్ వెళ్లా. రాత్రి 10 గంటలకు అక్కడ రెస్టరంట్లు మూసి వేస్తారు. 9.45 గంటల సమయంలో ఒక పెట్రోల్ బంక్‌కు వెళ్లి.. స్నాక్స్ కోసం అక్కడే ఉన్న స్టోర్‌లో అడిగా. ఫుడ్ లేకపోయినా ఆరోజు ఏదో ఒక రకంగా సర్దుకుపోదామనుకున్నా. అది క్లోజ్ అయిందని అక్కడే ఉన్న లేడీ చెప్పింది. ఆ తర్వాత దగ్గర్లో రెస్టరంట్లు ఏమైనా ఉన్నాయా అని సెర్చ్ చేశాం.
‘కబాబ్ పాయింట్’ అనే ఒక చిన్న హోటల్ కనిపించింది. ఇండియన్ ఫుడ్ ఉండొచ్చని అక్కడి వెళ్లాం. అప్పటికే అర్ధరాత్రి రెండున్నర అయింది. మేము కారు దిగగానే ఒక వ్యక్తి నన్నే తదేకంగా చూస్తూ ఉన్నాడు. వెంటనే తన ఫోన్‌లో ‘పుష్ప’ ఇంటర్వెల్ సీన్ చూపించి.. ఇది నువ్వే కదా అన్నా అని అడిగాడు. ఆ తర్వాత తెలిసింది అది పాకిస్థానీయుల రెస్టరంట్ అని. నాతోపాటు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న సభ్యులందరికీ వారు వంట చేసి పెట్టారు. ఆ వ్యక్తి కుటుంబ సభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడా.
మా సినిమా ఎంతోమందికి చేరిందనడానికి ఇదొక ఉదాహరణ. ఎక్కడికి వెళ్లినా నన్ను చూస్తే అందరికీ పుష్ప గుర్తుకు వస్తుంది. హైదరాబాద్‌కు వచ్చిన కొత్తలో సినిమాల్లో విలన్‌గా చేయాలని దిల్‌సుఖ్ నగర్‌లో ఫొటోలు దిగి ఎంతోమందిని కలిశా. కమెడియన్‌గా గుర్తింపు వచ్చిన నన్ను విలన్‌గా తీసుకోవడానికి ఎంతో ధైర్యం కావాలి. ఒక వ్యక్తి బతికి ఉండగానే పునర్జన్మ ఇవ్వడం కష్టం. అది ఎవరి వల్లా కాదు. ఇప్పుడు తమిళం, కన్నడ, మలయాళంలో మంచి పాత్రలు ఇస్తున్నారు. నువ్వు ఇచ్చిన పునర్జన్మ వాళ్లు కూడా కంటిన్యూ చేస్తున్నారు. థాంక్స్. షూట్ ఫస్ట్‌డే నాకెంతో కంగారుగా అనిపించింది. భాష విషయంలో అల్లు అర్జున్ నాకెంతో సాయం చేశారు. (అల్లు అర్జున్ వర్క్‌ను ఉద్దేశించి) ఆ భగవంతుడే వచ్చి ఇక కష్టపడొద్దు అని చెప్పేంత కష్టపడతారు. మనం శ్రమిస్తే విజయం దానంతట అదే వరిస్తుంది. మీరు ఆ కష్టాన్ని నమ్ముకున్నారు. మీ కష్టానికి ఆ దేవుడు ఎప్పుడూ న్యాయం చేయాలని కోరుకుంటున్నా. నేనేక లోకల్ ప్రొడక్ట్.. దానికి ఒక ముద్ర వేసి ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ ప్రొడక్ట్ చేశారు’’ అని చెప్పారు.

## మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే నట్స్..! వాల్‌నట్స్, బాదంలో ఏది మెరుగైనది..?

వాల్‌నట్స్, బాదం రెండూ ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటాయి. అయినప్పటికీ వాటి నిర్మాణం కొద్దిగా భిన్నంగా ఉంటుంది. బాదం, వాల్‌నట్స్ పోషక సాంద్రతలో ఒకేలా ఉన్నప్పటికీ.. వాటి నిర్మాణంలో తేడాలు ఉన్నాయి. వాల్‌నట్స్‌లో ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ 3 (2.5 g/oz) ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడుకు చాలా మంచివి. వాల్‌నట్స్‌లో విటమిన్ ఇ తక్కువగా (0.7mg పోలిస్తే 7.3 mg) ఉంటుంది. బాదంలో ఎక్కువ ప్రోటీన్ (6 g vs. 4 g per ounce), ఎక్కువ మెగ్నీషియం (76 mg vs. 45mg) ఉంటాయి. వాల్‌నట్స్ ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్‌ను అందిస్తాయి.
ఇవి గుండె, మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో కేలరీలు, కొవ్వులు తక్కువగా (వాల్‌నట్స్‌లో 18 g పోలిస్తే 14 g) ఉన్నప్పటికీ.. వాల్‌నట్స్‌లో ఆరోగ్యకరమైన పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి రెండూ మొత్తం ఆరోగ్యానికి అద్భుతమైనవిగా పని చేస్తాయి. వాల్‌నట్స్‌లో ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వాల్‌నట్స్‌లో ఒమేగా3లు ఎక్కువగా ఉంటాయి. బాదంలో విటమిన్ ఇ, మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి.



**వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎందుకు మంచివి..?**
ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌తో నిండి ఉంటుంది.. వాల్‌నట్స్‌లో ALA పుష్కలంగా ఉంటుంది. ఇది మొక్కల ఆధారిత ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్. ఇది మెదడు పనితీరుకు దోహదం చేస్తుంది. మెమరీ లాస్‌ను నివారిస్తుంది. కొన్ని అధ్యయనాలు ఒమేగా 3లు జ్ఞాపకశక్తి, అభ్యాసం, మానవ మెదడు పనితీరును మెరుగుపరుస్తాయని చూపించాయి.
యాంటీఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉంటుంది.. వాల్‌నట్స్ అన్ని నట్స్‌లోకెల్లా యాంటీఆక్సిడెంట్లకు అత్యంత ధనిక మూలం. ఇది ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడటానికి ఉపయోగించబడుతుంది.
గుండె ఆరోగ్యాన్ని బలపరుస్తుంది.. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.
మెదడు నిర్మాణం సులభతరం చేస్తుంది.. వాల్‌నట్స్‌లోని పాలీఫెనాల్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు న్యూరాన్ల పనితీరు, కమ్యూనికేషన్‌కు మద్దతు ఇస్తాయి. అందువల్ల జ్ఞాపకశక్తి, మెదడు సామర్థ్యాలను కాపాడటంలో ఉపయోగపడతాయి.

**బాదం మెదడు ఆరోగ్యానికి ఎందుకు మంచిది..?**
విటమిన్ ఇ వీటిలో సమృద్ధిగా ఉంటుంది.. బాదంలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది మెదడు కణాలను ఆక్సీకరణ నష్టం నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మెమరీ లాస్‌ను తగ్గిస్తుంది.
న్యూరోట్రాన్స్మిటర్ పనితీరు.. బాదంలోని మెగ్నీషియం న్యూరోట్రాన్స్మిటర్ కార్యాచరణకు గొప్పగా ఉపయోగపడుతుంది. ఇది మెదడులో సమాచారం సరైన ప్రవాహాన్ని, జ్ఞాపకశక్తి నిలుపుదల, గుర్తుకు తెచ్చుకోవడాన్ని నిర్ధారిస్తుంది.
ఏకాగ్రతను, ఆలోచన స్పష్టతను పెంచుతుంది.. బాదంలో ఉండే ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ ఎక్కువ కాలం పాటు శక్తిని అందిస్తాయి. ఇది మెదడును చురుగ్గా, దృష్టిని నిలుపుతుంది.
మెదడును పెంచే పోషకాలను కలిగి ఉంటుంది.. బాదంలో రిబోఫ్లావిన్ (విటమిన్ బి2), ఎల్‌కార్నిటైన్ ఉంటాయి. ఇవి రెండూ మెదడు కార్యాచరణను మెరుగుపరుస్తాయని, మెమరీ లాస్ నివారించడంలో సహాయపడతాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి.
వాల్‌నట్స్, బాదం రెండూ మెదడు ఆరోగ్యానికి సహాయపడతాయని రుజువు చేసినప్పటికీ.. ఒమేగా3, యాంటీఆక్సిడెంట్ స్థాయిలు, మెదడును పెంచే పాలీఫెనాల్స్ ఎక్కువగా ఉండటం వల్ల జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి వాల్‌నట్స్ అత్యుత్తమ మద్దతును అందిస్తాయి. అయినప్పటికీ.. రెండింటినీ మీ ఆహారంలో చేర్చినప్పుడు ఇది సరైన మెదడు పనితీరుకు అవసరమైన మిశ్రమ పోషక మోతాదులను బాగా మిళితం చేస్తుంది. మీ మెదడును పదునుగా ఉంచడానికి, ఆరోగ్యంగా ఉంచడానికి మొత్తం ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా ప్రతిరోజూ వాల్‌నట్స్, బాదంని తినండి.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS “విశ్వంభర” తెలుగు దిన పత్రిక VISHVAMBHARA TV
ప్రముఖ టీవీ ఛానల్స్, తెలుగు దినపత్రికల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా
రిపోర్టర్లు, కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, కెమెరామెన్స్,
PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్,
మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com